ప్రభాత
# నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | TGTEL/25/A0100 | వాస్తవాలే వార్తలుగా..
24.6.2025 మంగళవారం Monday | సంపుటి (volume): 1 సంచిక (Issue): 25 | పేజీలు : 16 Pages : 16 | వెల రూ. 2.00 | Published from : Hyderabad Circulated to : Telangana

రిపోర్టర్లు కావలెను
జర్నలిజంలో ఆసక్తి ఉన్నవారికి నేటి సాక్షి ఆహ్వానం పలుకుతుంది.
తెలుగు రాష్ట్రాలలో జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయిల్లో రిపోర్టర్లుగా పని చేయుటకు ఆసక్తి, అనుభవం ఉన్నవారు ఈ క్రింది నంబర్లకు కాల్ చేసి సంప్రదించగలరు.
9119949944
7897222788 - 7897222789



## స్థానిక ఎన్నికలు, బనకచర్లపై
# కీలక చర్చ

### కాళేశ్వరంపై కీలక నిర్ణయం

- రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు
- కలెక్టరేట్లలో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు
- స్పోర్ట్స్ పాలసీకి కేబినెట్ ఆమోద ముద్ర
- పలు విషయాలపై సీఎం రేవంత్‌రెడ్డి సూచనలు
- ముగిసిన తెలంగాణ కేబినెట్ భేటీ

**హైదరాబాద్, జూన్ 23:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సోమవారం కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రి మండలితో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికలు, బనకచర్లపై చర్చ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై పీసీ ఘోష్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి రాసిన లేఖపై కేబినెట్‌లో సుదీర్ఘంగా చర్చించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌కు కేసీఆర్ ప్రభుత్వంలో మంత్రివర్గ ఆమోదం ఉందా? లేదా? అనే అంశంతో పాటు పూర్తి వివరాలను ఈ నెల 30వ తేదీలోగా

మిగతా 2 లో

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ ■ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



02

## స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఈసీ

02





03

## మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ

మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు

## జిల్లాల పర్యటనకు నిర్ణయం

గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై మీనాక్షి నటరాజన్ సమీక్ష



.. వివరాలు 3లో



# నేటి నుంచి వర్షాలు

నేడు పలు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం

వాతావరణ విభాగం హెచ్చరిక

## రైతుభరోసా నిధుల విడుదలతో
# రైతుల్లో ఆనందం

### హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల



నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి

రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు.



02

## బీజేపీ ఎంపీకి బెదిరింపులు

చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్

## పేదల ఇళ్లపై, పోడు భూములపై దాడులు

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు



.. వివరాలు 3లో

## ఉప ఎన్నికల్లో
# ఆప్ సత్తా

గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ

కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్.. కాంగ్రెస్ వశమైన నిలంబర్

రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

.. వివరాలు 4లో



## ఫోన్ ట్యాపింగ్‌లో మరో పరిణామం


మాజీ సీఎస్ తదితరుల విచారణ

### వరుసగా ఆరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

సమాధానం ఇవ్వకుండా దాటవేత



02



## కంచగచ్చిబౌలి భూములపై విచారణ వాయిదా

02

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల వార్తలు...



# స్థానిక ఎన్నికలపై హైకోర్టులో విచారణ

**ఎన్నికల నిర్వహణకు 60రోజుల సమయం కావాలన్న ఈసీ**




**హైదరాబాద్, జూన్ 23:** ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ హైకోర్టును కోరింది. స్థానిక సంస్థల ఎన్నికల పిటీషన్‌పై తెలంగాణ హైకోర్టు సోమవారం విచారణ చేసింది. ఆరు నెలల తర్వాత స్థానిక సంస్థల ఎన్నికల కేసు విచారణకు వచ్చింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున న్యాయవాదులు తమ వాదనలను కోర్టుకు వివరించారు. ఎన్ని రోజుల్లో ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహిస్తుందో చెప్పాలని హైకోర్టు పిటీషనర్లను ప్రశ్నించింది. గత ఫిబ్రవరిలోనే ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. ఎందుకు ఎన్నికలు నిర్వహించలేదని న్యాయస్థానం నిలదీసింది. తెలంగాణ రాష్ట్రంలో కులగణన సర్వే పూర్తి అవ్వలేదని కొంత సమయం కావాలని కోర్టుని ప్రభుత్వం కోరింది. ఎన్నికలు నిర్వహించడానికి మరో 60 రోజులు సమయం కావాలని ఎలక్షన్ కమిషన్ అడిగింది. ఎన్నికలైనా పెట్టాలని లేదా పాత సర్పంచ్‌లనే కొనసాగించాలని పిటీషనర్లు వాదనలు వినిపించారు. ఆరు నెలల్లో ఎన్నికలు పూర్తి చేయాలని నిబంధన ఉందని.. కానీ ప్రభుత్వం ఈ ఎన్నికలు నిర్వహించలేదని పిటీషనర్లు వాదనలు వినిపించారు. కాగా 2024 ఫిబ్రవరి 1వ తేదీన తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం ముగిసింది. స్థానిక సంస్థల ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. పిటిషనర్లు, ప్రభుత్వం, రాష్ట్ర ఎలక్షన్ కమిషన్ వాదనలు విన్న తర్వాత న్యాయస్థానం ఈ తీర్పు ఇచ్చింది. ఎన్నికలు నిర్వహణకు సమయం కావాలని ప్రభుత్వం కోరడంతో హైకోర్టు తీర్పు రిజర్వ్ చేసింది.

# బీజేపీ ఎంపీ రఘునందన్ రావుకు బెదిరింపులు

**చంపేస్తామంటూ మావోల పేరుతో కాల్**

**ఎంపీ ఫిర్యాదుతో దర్యాప్తు చేపట్టిన పోలీసులు**



**హైదరాబాద్, జూన్ 23:** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుకు పీపుల్స్‌వార్ మావోయిస్టు పేరుతో బెదిరింపు కాల్ వచ్చింది. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఆగంతకుడు ఫోన్ చేశాడు. తాను మధ్యప్రదేశ్‌కు చెందిన మావోయిస్టునంటూ బెదిరించాడు. మేడ్చల్ జిల్లా దమ్మాయిగూడలో ఓ ప్రైవేటు పాఠశాల కార్యక్రమానికి ఎంపీ హాజరైన సమయంలో ఈ ఘటన జరిగింది. ఈ ఫోన్‌కాల్‌ను రఘునందన్ పీఏ లిఫ్ట్ చేశారు. బెదిరింపు కాల్‌పై డీజీపీ, మెదక్ ఎస్పీ, ఇతర ఉన్నతాధికారులకు రఘునందన్ ఫిర్యాదు చేశారు. బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్‌రావుని చంపేస్తామని పీపుల్స్ వార్ మావోయిస్టుల పేరుతో ఫోన్ చేసి బెదిరించారు. సోమవారం సాయంత్రంలోగా చంపుతామంటూ ఎంపీని హెచ్చరించారు. తాను మధ్యప్రదేశ్‌కి చెందిన మావోయిస్టునని ఓ ఆగంతకుడు ఫోన్‌లో బెదిరింపులకు పాల్పడ్డాడు. అయితే ఆ ఫోన్ కాల్‌ని రఘునందన్‌రావు పీఏ ఎత్తాడు. 9121433522974 నంబర్ నుంచి ఫోన్ కాల్ వచ్చింది. దమ్మంటే కాపాడుకోండి అంటూ రఘునందన్‌ని ఆగంతకుడు బెదిరించాడు. ఈ సంఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. సోమవారం మేడ్చల్ జిల్లాలోని దమ్మాయిగూడలో రఘునందన్ రావు పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఎంపీ పాల్గొన్నారు. ఈ సమయంలోనే రఘునందన్‌రావుకి ఆగంతకుడి నుంచి ఫోన్ వచ్చింది. వెంటనే రఘునందన్ రావు అప్రమత్తమై తెలంగాణ డీజీపీ జితేందర్‌కి, సంగారెడ్డి ఎస్పీకి, ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. రఘునందన్ రావు ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాల్ నెంబర్ ఆధారంగా విచారణ చేస్తున్నారు. ఎక్కడ నుంచి ఈ కాల్ వచ్చిందనే దానిపై పోలీసులు ఆరా తీస్తున్నారు. ఈ విషయంపై బీజేపీ అగ్రనేతలు ఎంపీ రఘునందన్‌రావుకి ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.

# నేడు పలు జిల్లాల్లో వర్షాలు

**హైదరాబాద్, జూన్ 23:** హైదరాబాద్ మహానగరంలో పలు ప్రాంతాల్లో సోమవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. పలు ప్రాంతాల్లో వర్షం దంచి కొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాలన్నీ జలమయం అయ్యాయి. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గత కొద్దిరోజుల నుంచి వాతావరణం చల్ల బడింది. కొంత సేపు ఎండలు పెట్టినా.. మిగితా సమయం మబ్బులు కమ్ముకుంటున్నాయి. ఈ నేపథ్యంలోనే సోమవారం పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది నేడు మంచిర్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, మహబూబాబాద్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మేడ్చల్, రంగారెడ్డి, హైదరాబాద్, నాగర్‌కర్నూల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఉరుములు మెరుపులతో పాటు ఈదురుగాలుల ప్రభావం ఉంటుందని పేర్కొంది. నిజామాబాద్ జిల్లాలో కూడా గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులతో వర్షాలు పడే అవకాశముందని వెల్లడించింది. ఈ మేరకు ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. ప్రస్తుతం నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతున్నాయి. ఇవి కశ్మీర్, సిమ్లా మీదుగా హిమాలయాల వరకు విస్తరిస్తుండగా, మరో రెండు మూడు రోజుల్లో దేశమంతటా వ్యాపించనున్నాయని భారత వాతావరణశాఖ, విశాఖపట్నం తెలిపింది. ఈ సారి రుతుపవనాల వ్యాప్తి మాములు కంటే సుమారు 15 రోజులు ముందుగానే వచ్చాయని తెలిపింది. ఈ నేపథ్యంలో నైరుతి బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడడంతో, 5.8 నుండి 7.6 కిలోమీటర్ల పైన ఆవరించడంతో.. దీనివల్ల రాబోయే రెండు రోజులు వర్షాల సూచన ఉండనుంది. ఉత్తర కోస్తాంధ్రలో ఒకటి రెండు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని మిగిలిన ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశముందని వాతావరణ శాఖ తెలిపింది. గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచనలున్న నేపథ్యంలో, మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని అధికార అధికారులు హెచ్చరించారు. రుతుపవనాల ఈ చురుకైన ప్రవాహంతో వ్యవసాయానికి అనుకూల వాతావరణం ఏర్పడనుంది.

# నేడు రైతు భరోసా విజయోత్సవ సభ

**సచివాలయం రాజీవ్ విగ్రహం వద్ద నిర్వహణ**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల**

**హైదరాబాద్, జూన్ 23:** రైతు భరోసా విజయోత్సవ సభను మంగళవారం నాడు సచివాలయం ఎదురుగా గల రాజీవ్ గాంధీ విగ్రహ ఆవరణలో నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర వ్యవసాయ, సహకార,మార్కెటింగ్ జోళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రైతు భరోసా విజయోత్సవం సభ నేపథ్యంలో చేపట్టబోయే ఏర్పాట్లపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, వివిధ శాఖల అధికారులతో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రితో పాటు సహచర మంత్రులు పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో రైతాంగానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని, తెలంగాణ రైతులను రాజులుగా చూడాలన్నదే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని అన్నారు. రైతుల వ్యవసాయ పనులకు తొలకరికి ముందుగానే రైతు భరోసాను తొమ్మిది రోజులలో రూ.9 వేల కోట్ల రైతు ఖాతాలో జమ చేయడం జరిగిందని స్పష్టం చేశారు. రైతుల సంతోషాలు పంచుకోవడం కోసం రైతు నేస్తం వేదిక ద్వారా మంగళవారం సెక్రటేరియట్ ముందుగల రాజీవ్ విగ్రహం ప్రాంగణంలో విజయోత్సవ సభ నిర్వహించనున్నట్లు, దేశంలో అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా రైతులకు రూ.70వేల కోట్లు రుణ మాఫీ జరిగితే తెలంగాణలో ఇప్పుడు 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ కింద రూ. 21 వేల కోట్లు చెల్లించటం జరిగిందని అన్నారు. ఇట్టి కార్యక్రమానికి అన్ని జిల్లాల నుండి రైతు భరోసా పొందిన లబ్దిదారులు పాల్గొనను న్నారని , కార్యక్రమం ఏర్పాట్లు ఎక్కడ కూడా లోపాలు లేకుండా, రైతులు ఇబ్బంది పడకుండా ఏర్పాట్లు పక్కాగా ఉండాలని మంత్రి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. విద్యుత్, త్రాగునీరు, షామియానాలు, సీటింగ్ కెపాసిటీ, ట్రాఫిక్ నియంత్రణ, వాహనాల పార్కింగ్ తదితరు అంశాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తో అధికారులకు కలిసి దిశా నిర్దేశర చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రఘునందన్ రావు, ప్రిన్సిపల్ సెక్రెటరీ అహమ్మద్ నదీమ్, హైదరాబాద్ కమిషనర్ పోలీస్ సివి ఆనంద్, అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్స్ ఎంఎం భగవత్, ట్రాన్స్పోర్ట్ శాఖ కమిషనర్ సురేందర్ మోహన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్ వి కర్ణన్, ఐ అండ్ పి ఆర్ కమిషనర్ సిహెచ్ ప్రియాంక, ఉద్యాన శాఖ కమిషనర్ యాస్మిన్ భాష, ముష్రాఫ్ అలీ, వ్యవసాయ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



రైతుభరోసా నిధుల విడుదలతో

# రైతుల్లో ఆనందం

**ఇచ్చిన హామీ మేరకు ఎకరాకు 12వేల నిధుల విడుదల**

**నేడు మండలాల్లో రైతుభరోసా సంబరాలు**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడి**

**హైదరాబాద్, జూన్ 23:** రాష్ట్రవ్యాప్తంగా 9 రోజుల్లో రూ. కోట్లలో రైతు భరోసా నిధులు విడుదల చేసినట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటి వరకు కోటి 49లక్షల 39వేల 111 ఎకరాలకు రైతు భరోసా అందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఎకరాకు రూ.12వేల చొప్పున అన్ని వ్యవసాయ భూములకు అందించినట్లు తెలిపారు. గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో భట్టి విక్రమార్క పాల్గొని మాట్లాడారు. రైతు భరోసా కింద నిధులను రైతుల ఖాతాల్లో ఈ నెల 16 నుంచి జమ చేస్తున్నామని.. ఇది జూన్ 24తో పూర్తవుతుందని భట్టి వివరించారు. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం 4 గంటలకు అన్ని మండల కేంద్రాల్లో రైతు భరోసా సంబరాలు పెద్ద ఎత్తున చేపట్టాలని సూచించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, సీడబ్ల్యూసీ సభ్యులు వంశీచంద్‌రెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథం, రాష్ట్ర గ్రంథాలయ ఛైర్మన్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన జై బాపు, జైభీమ్, జై సంవిధాన్ కో ఆర్డినేటర్ల సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. 'రాజ్యాంగ పరిరక్షణకు జై సంవిధాన్ కార్యక్రమంపై అవగాహన పెంచాలి. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉంది. సీనియర్లు, జూనియర్లు సమన్వయంతో కలిసి పనిచేయాలని సూచించారు.

# వరుసగా ఆరోసారి సిట్ విచారణకు ప్రభాకర్ రావు

**స్పష్టమైన సమాధానం ఇవ్వకుండా దాటవేత**



**హైదరాబాద్, జూన్ 23:** తెలంగాణను కుదిపేసిన ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తులో కీలక మలుపు తిరిగింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న రాష్ట్ర స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు సోమవారం ఆరోసారి సిట్ విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఐదుసార్లు విచారణకు లోనైన ఆయన, ఈసారి కూడా జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్లో విచారణకు హాజరయ్యారు. గత ప్రభుత్వ హయాంలో పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టుల ఫోన్‌లను ట్యాప్ చేసినట్లు ప్రస్తుత ప్రభుత్వం స్పష్టమైన ఆధారాలతో నిర్ధారించింది. ఈ వ్యవహారంపై అధికారులు ప్రశ్నిస్తే ప్రభాకర్ రావు పూర్తిగా సహకరించట్లేదని సమాచారం. ఆయన నుంచి వచ్చే సమాచారంపై రాజకీయ పార్టీల నేతల ప్రమేయంపై స్పష్టత రావచ్చుని అధికారులు భావిస్తున్నారు. ఇప్పటి వరకు జరిగిన ఐదు విచారణల్లో ప్రభాకర్ రావు సూటిగా సమాధానాలు ఇవ్వకుండానే తప్పించుకుంటున్నారని తెలుస్తోంది. మావోయిస్టులతో సంబంధాల పేరుతో వందల మంది రాజకీయ నాయకులు, పాత్రికేయుల ఫోన్‌లు ఒకేసారి ట్యాప్ చేయడం వెనుక ఉన్న కారణాలను ప్రశ్నించినప్పటికీ, ఆయన క్లారిటీ ఇవ్వలేదని సమాచారం. అందుకే ఈ వ్యవహారాన్ని సిట్ బృందం సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశముంది. ఈ కేసులో ప్రస్తుతం మరికొంతమంది రాజకీయ నాయకుల స్టేట్‌మెంట్లను సిట్ అధికారులు ఇవాళ రికార్డ్ చేయనున్నారు. మొత్తంగా చూస్తే, తెలంగాణ ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అనేక మలుపులతో ముందుకు సాగుతోంది.



# ఒలింపిక్స్‌లో మన సత్తా చాటాలి

**ఒలింపిక్స్ డే వేడుకల్లో జయేశ్ రంజన్**

**హైదరాబాద్, జూన్ 23 :** ఒలింపిక్స్‌లో మన ప్రతిభను కనబరచడానికి కృషి చేయాలని తెలంగాణ ఐటీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేశ్ రంజన్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఒలింపిక్ డే వేడుకలు నిర్వహించారు. 14 ప్రాంతాల నుంచి ఒలింపిక్ రన్ ద్వారా విద్యార్థులు ఇక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జయేశ్ రంజన్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా చాలా దేశాలు ఒలింపిక్స్‌లో తమ సత్తా చాటుతున్నాయన్నారు. ఒలింపిక్ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం శుభవార్త చెబుతుందని చెప్పారు. ప్రభుత్వం త్వరలో ప్రతిష్ఠాత్మకంగా తీసుకువస్తున్న కొత్త క్రీడా పాలసీకి ఆమోదం తెలపనుందని పేర్కొన్నారు. తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా క్రీడా పాలసీని తీసుకు వస్తోందన్నారు. దీని తర్వాత క్రీడాకారులకు మంచి ప్రోత్సాహకాలు ఉంటాయని చెప్పారు. గత ప్రభుత్వంలో చాలామందికి న్యాయం జరగలేదన్నారు. వారికి త్వరలో మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. పతకాలు సాధించిన క్రీడాకారులకు ఉద్యోగాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి వాకిటి శ్రీహరి, పారా ఒలింపిక్ పతక విజేత దీప్తి జివాంజీ పాల్గొన్నారు.

# కంచగచ్చబౌలి భూములపై విచారణ వాయిదా

**హైదరాబాద్,జూన్23:** కంచ గచ్చిబౌలి భూములపై తెలంగాణ హైకోర్టులో సోమవారం విచారణ జరిగింది. తదుపరి విచారణను సీజే ధర్మాసనం 3 వారాలకు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూములను గతంలో టీజీఐఐసీకి రాష్ట్ర ప్రభుత్వం కేటాయించింది. భూమిని అభివృద్ధి చేసి ఐటీ కంపెనీలకు కేటాయించేలా టీజీఐఐసీ ప్రణాళికను సిద్ధం చేసింది. ఈక్రమంలో భూములను జేసీబీలతో చదును చేసింది. దీన్ని అడ్డుకోవాలంటూ హైకోర్టులో వేర్వేరుగా 4 ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వాదనల సందర్భంగా.. టీజీఐఐసీకి భూమిని అప్పగిస్తూ జారీ చేసిన జీవోను రద్దు చేయాలని పిటిషనర్లు కోరారు. సుప్రీంకోర్టులో దీనిపై విచారణ ఉండటంతో.. హైకోర్టు 3 వారాలకు వాయిదా వేసింది.

# ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం



**మాజీ సీఎస్ శాంతి కుమారి తదితరుల విచారణ**

**హైదరాబాద్, జూన్ 23:** ఫోన్ ట్యాపింగ్ వివాదంలో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. తాజాగా ఈ కేసులో స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీం మాజీ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, జీఏడీ ప్రిన్సిపల్ సెక్రటరీ (పొలిటికల్) రఘునందన్ రావును విచారణకు పిలిచి వారి స్టేట్‌మెంట్లను నమోదు చేసింది. ఇండియన్ టెలిగ్రాఫ్ యాక్ట్ 1885, సెక్షన్ 5(2) ప్రకారం, ఫోన్ ట్యాపింగ్ చేయాలంటే రాష్ట్ర హోంశాఖ కార్యదర్శి లేదా డీజీపీ అనుమతితో పాటు, డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ అనుమతీ తప్పనిసరి. ట్యాపింగ్ చేయాల్సిన నెంబర్ల జాబితాను రివ్యూ కమిటీ పరిశీలించి, అనుమతిని కేంద్రానికి పంపిస్తుంది. అసెంబ్లీ ఎన్నికల సమయంలో, ప్రభాకర్ రావు నేతృత్వంలోని బృందం సుమారు 618 ఫోన్ నెంబర్లను ట్యాపింగ్ కోసం రివ్యూ కమిటీకి సమర్పించింది. అప్పట్లో సీఎస్‌గా ఉన్న శాంతి కుమారి ఆ లిస్ట్ పంపి టెలికం అనుమతులు తీసుకున్నట్లు సిట్ దర్యాప్తులో తేలింది. ఇప్పటికే అదే కేసులో అప్పటి హోంశాఖ కార్యదర్శి, ప్రస్తుత డీజీపీ జితేందర్,ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్ కుమార్‌లకు ప్రశ్నలతో కూడిన నోటీసులు జారీ చేయగా, తాజాగా శాంతి కుమారి, రఘునందన్ రావులను స్వయంగా విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కేసు మరింత లోతుగా సాగుతున్న దశలో, ఈ రెండు స్టేట్‌మెంట్లు కీలకంగా మారనున్నాయని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డిలో రేవంత్ రెడ్డి పోటీలో ఉన్న సమయంలో ట్యాపింగ్ జరిగినట్లు సిట్ బృందం గుర్తించింది. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఆయన తమ్ముడు కొండల్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు సింగి రెడ్డి హరివర్ధన్ రెడ్డి ఫోన్స్ ట్యాప్ అయినట్లు దర్యాప్తు బృందం గుర్తించింది. వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేత బిళ్ళ సుధీర్ రెడ్డి, మేడ్చల్ డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి వాంగ్మూలం నమోదు చేసింది. గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష పార్టీలు, ప్రజా సంఘాల నేతలు సహా జడ్జీల ఫోన్లను కూడా ట్యాప్ చేశారు. ప్రధానంగా ప్రతిపక్ష నేతలు, సొంత పార్టీలోని అనుమానిత ఎమ్మెల్యేలు, వ్యాపార ప్రముఖులపై నిఘా పెట్టారు. స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మంత్రులు అందించే ఫోన్ నెంబర్స్‌ను మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు ఆధ్వర్యంలోని ఎస్ఐబీ టీమ్ ట్యాపింగ్ చేసేది. సంబంధింత వ్యక్తుల వ్యక్తిగత, కుటుంబ, అనుచరుల వివరాలు, వ్యాపార లావాదేవీలను సేకరించేది. ఇలా ప్రభుత్వ పెద్దలు సూచించిన పొలిటికల్ లీడర్ల ఫోన్ నెంబర్స్‌తో పాటు వందల సంఖ్యలో ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేశారు. ఇందులో ప్రణీత్‌రావుతో కలిసి పని చేసిన కానిస్టేబుల్ నుంచి అడిషనల్ ఎస్పీ స్థాయి అధికారి వరకు అక్రమాలకు పాల్పడినట్టు సిట్ దర్యాప్తులో వెల్లడైంది. ట్యాపింగ్ ద్వారా రికార్డ్ చేసిన ఆడియోలతో పలువురిని బ్లాక్‌మెయిల్ చేసినట్టు సిట్ ఆధారాలు సేకరించింది.

# స్థానిక ఎన్నికలు, బనకచర్లపై కేబినెట్ కీలక చర్చ

మొదటి పేజీ తరువాయి

కమిషన్‌కు అందివ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకున్నది. పీసీ ఘోష్ కమిషన్‌కు మినిట్స్‌తో కూడిన పూర్తి నివేదిక ఇవ్వాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే స్పోర్ట్స్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల్లో తెలంగాణ తల్లి విగ్రహాల ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. నేడు (మంగళవారం) తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా రైతు భరోసా విజయోత్సవ సభలు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన 9 లక్షల ఫిర్యాదులను స్పెషల్ డ్రైవ్ ద్వారా క్లియర్ చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. కాగా, మంత్రివర్గ సమావేశానికి కొత్తగా బాధ్యతలు చేపట్టిన మంత్రులు వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్, వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అంతకుముందు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వాన పత్రికని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు అందజేశారు. ఈ సందర్భంగా



ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఉజ్జయినీ మహంకాళి ఆలయ అర్చకులు ఆశీర్వచనం అందించారు. జూలై 13వ తేదీన సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి బోనాలు జరుగనున్నాయి.

# జిల్లాల పర్యటనకు నిర్ణయం

## గాంధీభవన్ భేటీలో పలు అంశాలపై మీనాక్షి నటరాజన్ సమీక్ష



**హైదరాబాద్, జూన్ 23:** ఏఐసీసీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ మరోసారి జిల్లాల పర్యటనకు సిద్ధమయ్యారు. త్వరలోనే 10 ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్నట్లు తెలిపారు. ఈ క్రమంలో సోమవారం నియోజికవర్గ నేతలతో మాట్లాడిన మీనాక్షి నటరాజన్ కీలక ఆదేశాలు జారీ చేశారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం జై సంవిధాన్ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన పెంచాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత నాయకులపై ఉందని అన్నారు. గాంధీభవన్‌లో జరిగిన సమావేశంలో ఈ మేరకు చర్చించారు. పిసిసి చీఫ్ మహేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో భేటీ జరిగింది. సీనియర్, జూనియర్ తేడా లేకుండా సమన్వయంతో కలిసి పనిచేయాలని నేతలకు సూచించారు మీనాక్షి నటరాజన్.త్వరలోనే ఉమ్మడి జిల్లాల్లో పర్యటించనున్న మీనాక్షి నటరాజన్.. ఒక్కో గ్రామంలో నియోజకవర్గ నేతలు రాత్రి బస చేసి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు.నామినేటెడ్ పోస్టులు రాని వారికి చోటు కల్పిస్తామని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఇదిలా ఉండగా.. సామాజిక న్యాయానికి కాంగ్రెస్ కట్టుబడి ఉందని, దాని ఆధారంగానే ఇటు పార్టీలో అటు ప్రభుత్వంలో పదవుల పంపిణీ జరుగుతుందని ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్?చార్జి మీనాక్షి నటరాజన్ అన్నారు. పార్టీలో సీనియారిటీతో పాటు సిన్సియారిటీని ప్రాతిపదికగా తీసుకొని పదవులు ఇస్తామని స్పష్టం చేశారు. శుక్రవారం పీసీసీ అబ్జర్వర్లు, అన్ని జిల్లాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులతో మీనాక్షి నటరాజన్, పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ జూమ్ మీటింగ్‌లో మాట్లాడారు. నియోజకవర్గాల వారీగా పీసీసీ అబ్జర్వర్లు ఇచ్చిన నివేదిక ఆధారంగా జిల్లా, మండల అధ్యక్షులను ఏ ప్రాతిపదికన నియమించాలి? ఎవరిని నియమించాలి? అనే అంశంపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం పార్టీ నేతలను ఉద్దేశించి మీనాక్షి నటరాజన్ మాట్లాడారు. పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ఆలోచనకు అనుగుణంగా సమాజంలో ఎవరి వాటా వారికే అనే సిద్ధాంతంతో ముందుకు సాగుతామని చెప్పారు. ఇప్పటి వరకు ఇచ్చిన ప్రతి పదవిలోనూ సామాజిక న్యాయం పాటించామని, ఇకపై కూడా ఇదే పద్ధతిని పాటిస్తామని అన్నారు.

# నార్సింగిలో డ్రగ్స్ కలకలం

## భారీగా డ్రగ్స్ పట్టివేత

**హైదరాబాద్, జూన్ 23 :** హైదరాబాద్ నార్సింగిలో డ్రగ్స్ కలకలం రేపాయి. సోమవారం టీ న్యాబ్, నార్సింగి పోలీసులు జరిపిన జాయింట్ ఆపరేషన్ లో భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. టీ న్యాబ్ తో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించిన నార్సింగి పోలీసులు రూ. 30 లక్షల విలువజేసే ఎక్టసి పిల్స్, కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ ఆపరేషన్లో ఒక నైజీరియాన్ సహా ఇద్దరు లోకల్ పెడ్లర్స్ ని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు.పక్కా సమాచారంతో దాడులు నిర్వహించిన పోలీసులు మణికొండలోని ఓ లగ్జరీ ఎ÷-లాట్ లో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల దాడుల్లో పట్టుబడ్డ ముఠా గోవా నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్ లో అమ్ముతున్నట్లు గుర్తించామని తెలిపారు పోలీసులు. విస్డం ఒనేకా, మణికొండ కి చెందిన గోపిశెట్టి రాజేష్, వెస్ట్ గోదావరికి చెందిన బొమ్మ దేవర వీరరాజును అదుపులోకి తీసుకున్న పోలీసులు. పోలీసుల అదుపులో ఉన్న నైజీరియన్ నకిలీ పాస్ పోర్ట్ తో హైదరాబాద్ లో ఉంటున్నట్లు తెలిపారు పోలీసులు. ఈ కేసు విచారణలో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిపారు పోలీసులు.మొయినాబాద్ పరిధి అజీజ్ నగర్ లోని ఫాం హౌజ్ లో మే 29న నిర్వహించిన రేవ్ పార్టీకి ఇదే ముఠా డ్రగ్స్ సరఫరా చేసినట్లు గుర్తించారు పోలీసులు.మే 31న మంగళగిరి లో ఫణి రాజ్ అనే వ్యక్తికి 15 గ్రాముల కొకైన్ సరఫరా చేసారని.. ఈ ముఠా నుంచి డ్రగ్స్ కొన్నవారిని గుర్తించామని తెలిపారు పోలీసులు.





# ఉజ్జయిని మహంకాళి బోనాలకు ఆహ్వానం

## సిఎంను కలిసి పత్రిక అందించిన మంత్రులు

## 25 నుంచి 29 వరకు ట్యాంక్‌బండ్‌పై చేతివృత్తుల ప్రదర్శన

హైదరాబాద్,జూన్23(ఆర్ఎన్ఎ): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శ్రీ ఉజ్జయిని మహంకాళి బోనాల ఉత్సవాల ఆహ్వానం అందింది. ఆషాడంలో ఉజ్జయిని మహాకాళి బోనాలకు ప్రత్యేక స్థానం ఉంది. ఈ నెల 25 నుంచి ఆషాడంతో బోనాల సందడి నెలకొననుంది. అయితే తొలి ఆదివారం గోల్కొండ బోనాలతో సందడి నెలకొంటుంది. తరవాత ఉజ్జయిని మహాకాళి బోనాలు, తరవాత లాల్‌దర్వాజ బోనాలు జరుగనున్నాయి. ఈ క్రమంలో ఉజ్జయిన మహంకాళి బోనాలకు సంబంధించిన ఆహ్వాన పత్రికను మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు సిఎం రేవంత్ రెడ్డికి అందచేశారు. ఇదిలావుంటే .

బోనాల ఉత్సవాల సందర్భంగా హైదరాబాద్‌లో వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో 'చేతివృత్తులకు చేయూత' పేరిట రాష్ట్ర స్థాయి ప్రదర్శన జరగనుంది. ఈ నెల 25 నుంచి 29 వరకు ఐదు రోజులపాటు బీసీ చేతివృత్తుల కళాకారులు తయారు చేసిన వివిధ వస్తువుల ప్రదర్శన, అమ్మకం నిర్వహించనున్నామని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రదేశంలో ప్రతిష్ఠాత్మకంగా ఈ ఎగ్జిబిషన్ ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారు చేసిన మట్టి పాత్రలు, గౌడన్నల నీరా స్టాల్, మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు, పూసల వారి సామగ్రి, పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు, ఇతర బీసీ వర్గాలు తయారు చేసిన కళాకృతులు, అనేక రకాల వస్తువులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఇవే కాకుండా నోరూరించే తెలంగాణ వంటకాలు, బెస్త సోదరులు వండిన సంప్రదాయ చేపల వంటకాలు, సేంద్రీయ ఉత్పత్తులు, ఇతర భోజన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొన్నం వివరించారు. ఈ ప్రదర్శన ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి రాత్రి 9:30 గంటల వరకు కొనసాగుతుందని తెలిపారు. సందర్శకులకు ప్రవేశం ఉచితమన్న ఆయన.. ఈ ప్రదర్శనకు జంట నగరవాసులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని మంత్రి కోరారు. ఈ ప్రదర్శన తిలకించి చేతివృత్తుల కుటుంబాలకు చేయూత అందించి విజయవంతం చేయాలన్నారు.





# పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ దాడులు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

**హైదరాబాద్, జూన్ 23:** తెలంగాణలో పేదల ఇళ్లపై, పోడు భూములపై బుల్డోజర్ల దాడులు కొనసాగుతున్నాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా మండిపడ్డారు. హైదరాబాద్‌లోని పేదల ఇండ్లు కూల్చడం తర్వాత, ఇప్పుడు ఆదివాసీల పోడు భూములపైనా దాడులు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. ట్విటర్ వేదికగా స్పందించిన కేటీఆర్, 'పేదలపైనా, అడవులపైనా ఇప్పుడు బుల్డోజ ర్లు దాడి చేస్తున్నాయి. పోడు భూముల్లో వ్యవసాయం చేసి జీవిస్తున్న ఆదివాసీలపై పోలీసులు దాడి చేయడం అమానుషం 'అని పేర్కొన్నారు. ప్రభుత్వానికి పేదల పట్ల మానవత్వం లేదు, ఆడబిడ్డల పట్ల కనికరం లేదు అని వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలేకపోయిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు వాటిని మరిపించేందుకు బలవంతపు చర్యలకు దిగుతోందని కేటీఆర్ ఆరోపించారు. 'హైడ్రా, మూసీ ప్రక్షాళన పేరుతో హైదరాబాద్‌లో పేదల ఇండ్లను కూల్చడం మొదలై.. పరిశ్రమల పేరుతో లగచర్ల, దిలావర్‌పూర్, పెద్ద ధన్వాడ, చారగొండ, సిరసనగండ్లలో రైతుల భూములపైనా దాడులు జరుగుతున్నాయి' అని చెప్పారు. పట్నం, పల్లె తేడా లేకుండా బుల్డోజర్లను పంపి ప్రజలను బెదిరించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా మారిందని కేటీఆర్ ఆగ్రహించారు. 'ఇది కేవలం భూసేకరణ కాదు.. ప్రజల జీవనాధారాలపై కక్షసాధింపు చర్యలు. పేదల మీద కూల్చే, కాల్చే విధానాలే కాంగ్రెస్ పాలనకు గుర్తుగా మారుతున్నాయని విమర్శించారు.

# ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ ముందంజ

## గొల్ల కుర్మలను కూడా మోసానికి గురి చేస్తే ఎలా


## మాజీమంత్రి హరీష్ రావు విమర్శలు



**హైదరాబాద్, జూన్ 23 :** తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ హామీలను తుంగలో తొక్కిందని కాంగ్రెస్ పాలనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రంగా విరుచుకుపడ్డారు. ఎక్స్ వేదికగా చేసిన వ్యాఖ్యలలో ఆయన, కాంగ్రెస్ ప్రభుత్వం పలు ప్రజా ప్రయోజన పథకాలను నిలిపి వేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా బంద్, గ్యాస్ బండకు రాయితీ బంద్, రాజీవ్ యువ వికాసం అమలుకు కాకముందే బంద్, గొర్రెల పంపిణీ మొత్తానికే బంద్.. ఇలా చెప్పుకుంటూ పోతే కాంగ్రెస్ పాలనలో అన్ని పథకాలు బందయినట్టే అని హరీష్ పేర్కొన్నారు. ఆత్మశుద్ధిలేని యాచార మదియేల, భాండశుద్ధి లేని పాకమేల? అనే సామెతను కోట్ చేస్తూ కాంగ్రెస్ నైతికతను ప్రశ్నించారు. బీఆర్ఎస్ ప్రారంభించిన పథకాలను అటకెక్కించి, మేనిఫెస్టోలో ఊదరగొట్టిన హామీల అమలును గాలికి వదిలేశారు అంటూ ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటి పరుగులు తీసినా, చేతల పరంగా మాత్రం ప్రజలు ఇంకా నిరీక్షణలోనే ఉన్నారని హరీష్ వ్యాఖ్యానించారు. ప్రజలను మోసం చేయడంలో కాంగ్రెస్ పార్టీకి ప్రత్యామ్నాయం లేదని, పాలన అంటే ప్రతిపక్షాలపై కక్ష సాధించడమేనా? అంటూ ఆయన ప్రశ్నించారు. యాదవ, కురుమ వర్గాలకు ఇచ్చిన హామీల అమలు విషయంలో కాంగ్రెస్ వైఫల్యాన్ని ఆయన ప్రస్తావించారు. వంద రోజులలో గొర్రెల పంపిణీ చేస్తామని చెప్పిన వాడివి, కానీ ఇప్పటి దాకా డిడి డిపాజిట్ చేసిన వారి సొమ్ము కూడా తిరిగి ఇవ్వలేని దుస్థితి మీది. మాటలు విని విసిగిపోయిన యాదవ, కురుమ సోదరులు గాంధీ భవన్ ముందు గొర్రెలతో నిరసన అని వ్యాఖ్యానించారు. మీ మోసాన్ని ప్రజలు గుర్తుంచుకుంటారు.. ఇంకా జాగ్రత్త పడకపోతే ప్రజల తిరుగుబాటు తప్పదు అని హెచ్చరించారు.

# కాళేశ్వరంలో అవినీతి నిజం

## గోషామహల్ ఎమ్మెల్యే రాజాసంగ్ విమర్శలు



**హైదరాబాద్, జూన్ 23:** కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతిపై కేంద్రమంత్రి బండి సంజయ్ ఆధారాలతో సహా బయటపెట్టగానే భారాస నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని భాజపా ఎమ్మెల్యే రాజా సింగ్ మండిపడ్డారు. బండి సంజయ్‌పై భారాస నేతలు చేసిన వ్యాఖ్యల్ని ఖండిస్తున్నట్లు చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు ముమ్మాటికి అవినీతి ప్రాజెక్టేనని వ్యాఖ్యానించారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో మాది.. మా పార్టీది ఒకే అభిప్రాయం. ఈ ప్రాజెక్టుపై ప్రధాని మోదీ, అమిత్ షా, జేపీ నడ్డా చెప్పిన మాటలకే మేమూ కట్టుబడి ఉంటాం అన్నారు. భారాస నేతల వైఖరి చూస్తుంటే 'ఉల్టా చోర్ కొత్వాల్ డాంటే' అన్నట్లుగా ఉంది. ప్రధాని మోదీ చెప్పినట్లు భారాస కాళేశ్వరం ప్రాజెక్టును ఏటీఎంలా వాడుకుంది. ఇది వాస్తవం కాదా అని ప్రశ్నించారు. రూ. 8వేల కోట్లతో పూర్తయ్యే ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో రూ. 1.20లక్షల కోట్లకు పెంచలేదా?ఆనాడు కేసీఆర్ స్వయం ప్రకటిత ఇంజినీరు అవతారం ఎత్తి కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టి ప్రజాధనం లూటీ చేశారని అన్నారు. ఆయన కుమారుడు ఎన్‌డీఎస్ఏ కంటే తానే తెలివైన మేధావిగా ప్రవర్తిస్తున్నారని రాజాసింగ్ విమర్శించారు.



# చమురు కష్టాలు తప్పవా?

పశ్చిమాసియా పరిస్థితులు దిగజారుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా వైమానిక దాడి తరవాత ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులకు అమెరికా తోడు కావడంతో ఆజ్యం పోసినట్లు అయ్యింది. దీంతో ఇరాన్ చూస్తూ ఊరుకుంటుందని అనుకోవడానికి లేదు. తన సార్వభౌమాధికారాన్ని కాపాడుకునే ప్రయత్నంలో అది ఎంతకైనా తెగించవచ్చు. ఈ క్రమంలో చమురు రవాణా, ధరలపై ఆందోళన కలుగుతోంది. ఇరాన్‌పై అమెరికా దాడులు, హోర్ముజ్ జలసంధి మూసివేత హెచ్చరికలు ఆసియా మార్కెట్‌లపై తీవ్ర ప్రభావం చూపిస్తున్నాయి. సోమవారం ముడి చమురు ధరలు 2 శాతానికి పైగా పెరిగి ఐదు నెలల గరిష్ఠాన్ని తాకాయి. ఇరాన్ ప్రతీకార చర్యలపై ఆందోళనలు పతాకస్థాయికి చేరడంతో మార్కెట్లు తీవ్ర ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. ఈ క్రమంలో ఇజ్రాయిల్ తన దాడులను కొనసాగిస్తూనే ఉంది. అలాగే ఇరాన్ హెచ్చరికలతో అమెరికాలోని పలు నగరాల్లో అప్రమత్త హెచ్చరికలు చేశారు. దీంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అన్న ఆందోళన నెలకొంది. ఈ యుద్ధం సంగతి ఎలా ఉన్నా, ఇది ఇలాగే కొనసాగితే మాత్రం చమురు దిగుమతులతో భారత్ కుదేలవుతుందన్న ఆందోళన నెలకొంది. హోర్ముజ్ జలసంధి మూసేస్తారన్న ఆందోళనల నడుమ ముడి చమురు ధరలకు రెక్కలొచ్చాయి. ప్రపంచవ్యాప్తంగా స్టాక్ మార్కెట్‌లు ఒడిదుడుకులకు లోనవుతున్నాయి. అసలు హోర్ముజ్ జలసంధి మూసేస్తారా.. ఆ పరిస్థితి తలెత్తితే భారత్‌పై ప్రభావమెంత అనే చ ర్చలు మొదలయ్యాయి. ఇంధన రంగ నిపుణులు, పరిశీలకులు చెప్పిన దాని ప్రకారం, భారత్ ప్రస్తుతం మధ్య ప్రాచ్యం నుంచే కాకుండా రష్యా, యూఎస్, బ్రెజిల్ నుంచి కూడా చమురును దిగుమతి చేసుకుంటోంది. అనుకోని అవాంతరాలు తలెత్తిన సందర్భాల్లో ఈ దేశాల దిగుమతులతో చమురు లోటును భర్తీ చేసుకునేందుకు ఏర్పాట్లు చేసుకుంది. ప్రస్తుతం ప్రపంచంలో చమురు దిగుమతి, వినియోగంలో భారత్ మూడోస్థానంలో ఉంది. భారత ఇంధన అవసరాల్లో 90 శాతం దిగుమతుల ద్వారానే తీరుతున్నాయి. ఇందులో 40 శాతం మధ్య ప్రాచ్య దేశాల నుంచే అందుతోంది. ఇదంతా హోర్ముజ్ జలసంధి మీదుగా భారత్‌కు చేరుతోంది. దిగుమతి చేసుకునే 5.1 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురును భారత్ స్వదేశీ రిఫనరీల్లో పెట్రోల్, డీజిల్‌గా శుద్ధి చేసి ప్రజలకు పంపిణీ చేస్తోంది. ఇక మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు మొదలైన నేపథ్యంలో భారత్ రష్యా నుంచి చమురు దిగుమతులను పెంచింది. సౌదీ, ఇరాక్ నుంచి వస్తున్న దిగుమతులతో సమానంగా రష్యా నుంచి ముడి చమురు తెచ్చుకుంటోంది. ప్రస్తుతం రోజుకు 2.1 నుంచి 2.2 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు భారత్‌కు వస్తోంది. మొత్తం చమురు దిగుమతుల్లో ఇది 35 శాతం. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలుకాక మునుపు భారత్ మధ్య ప్రాచ్య దేశాల నుంచే చమురును ఎక్కువగా దిగుమతి చేసుకునేది. ఆ తరువాత దిగుమతుల్లో రష్యా వాటా పెరిగింది. అమెరికా ఆంక్షలు, ఐరోపాలో రష్యా ముడి చమురుకు డిమాండ్ తగ్గడం భారత్‌కు కలసి వచ్చింది. మార్కెట్‌లో తక్కువ ధరకే లభిస్తున్న రష్యా ముడి చమురు దిగుమతులను భారత్ క్రమంగా పెంచుకుంది. ఒకప్పుడు 1 శాతానికి కంటే తక్కువగా ఉన్న రష్యా చమురు దిగుమతులు ప్రస్తుతం దాదాపు 40 శాతానికి చేరుకున్నాయని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. అమెరికా చమురు దిగుమతులను కూడా భారత్ పెంచుతోంది. నెల వ్యవధిలోనే అమెరికా దిగుమతులు రోజుకు 2.80 లక్షల బ్యారెళ్ల నుంచి 4.93 లక్షల బ్యారెళ్లకు చేరుకున్నాయి. భారత్ సహజ వాయువును ఖతర్ నుంచి అధికంగా దిగుమతి చేసుకుంటోంది. అయితే, ఇవి హోర్ముజ్ మీదుగా కాకుండా మరో మార్గంలో భారత్‌కు చేరుతున్నాయి. సహజవాయువును భారత్‌కు సరఫరా చేసే ఆస్ట్రేయా, రష్యా, యూఎస్ కూడా హోర్ముజ్ మార్గాన్ని వినియోగించవు. ఇంధన కొరతను తీర్చుకునేందుకు భారత్ తన వద్ద ఉన్న వ్యూహాత్మక చమురు నిల్వలను వాడుకునే అవకాశం కూడా ఉంది. పది రోజుల దిగుమతులతో సమానమైన ఇంధన నిల్వలు ప్రస్తుతం దేశంలో ఉన్నాయి. పరిస్థితి నుంచి గట్టెక్కేందుకు అమెరికా, బ్రెజిల్ వంటి దేశాల నుంచి దిగుమతులు పెంచుకునే అవకాశం కూడా ఉందని ఇంధనరంగ నిపుణులు చెబుతున్నారు. హోర్ముజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో ముడి ఇంధన ధరలకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. సోమవారం ధరల్లో ఏకంగా 2.8 శాతం పెరుగుదల కనిపించింది. తాజా ట్రేడింగ్‌లో యూఎస్ క్రూడ్ ఆయిల్ బ్యారెల్ (ముడి చమురు) ధర 2.8 శాతం మేర పెరిగి 75.98 డాలర్లు చేరుకుంది. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 79.12 డాలర్లు చేరింది. యుద్ధ భయాలు కరెన్సీ మార్కెట్‌లనూ తీవ్ర ఒడిదుడుకులకు లోను చేశాయి. జపాన్ యెన్‌తో పోలిస్తే అమెరికా డాలర్ మారకం విలువ 0.25 శాతం పెరిగింది. ఇక యూరో మారకం విలువ డాలర్‌తో పోలిస్తే 0.33 శాతం మేర తగ్గింది. కమోడిటీ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 0.1 శాతం తగ్గి 3363 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఈ అనిశ్చితిని అమెరికా మార్కెట్లు కొంత తట్టుకున్నట్టే కనిపించాయి. ఎస్ అండ్ పీ ఫ్యుచర్స్ 0.5 శాతం మేర తగ్గగా నాస్‌డాక్ 0.6 మేర నష్టాల్లో ఉంది. ఇక టోక్యో నిక్కీ ఇండెక్స్ 0.6 శాతం మేర, సియోల్ 1.4 శాతం మేర నష్టాల్లో ఉన్నాయి. సిడ్నీ సూచీ కూడా 0.7 నష్టాల్లో పడిపోయింది. ఐరోపాలో యూరోస్టాక్స్ 50 ఫ్యూచర్స్ కూడా 0.7 శాతం నష్టాల్లో ఉన్నాయి. ఎఫ్‌టీఎస్ఈ 0.5 శాతం మేర, డాక్స్ ఫ్యూచర్స్ 0.7 శాతం మేర నష్టాన్ని చవిచూసాయి. మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతల నేపథ్యంలో ముడి చమురు ధరలు ఇప్పటివరకూ 76 శాతం మేర పెరిగాయని జేపీ మోర్గన్ ఎనలిస్టులు చెబుతున్నారు. అయితే, హోర్ముజ్ జలసంధి మూసివేత జరిగితే బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర 100 డాలర్లకు ఎగబాకినా ఆశ్చర్యపోనక్కర్లేదని కొందరు పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు. అయితే యుద్ధం ఎక్కువ కాలం కొనసాగితే అన్ని రకాలుగా భారత్‌కు తీవ్ర ఆర్థిక నష్టాన్ని కలుగ చేస్తుందని నిపుణులు హెచ్చరిస్తున్నాయి.

# ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా

## గుజరాత్, పంజాబ్‌లో సీట్లు నిలబెట్టుకున్న ఆమ్ ఆద్మీ
## కేరళలో ఎల్డీఎఫ్‌కు షాక్..కాంగ్రెస్ వశమైన నిలంబర్
## రాజ్యసభకు వెళ్లడం లేదన్న ఆప్ కన్వీనర్ కేజ్రీవాల్

**న్యూఢిల్లీ, జూన్ 23 :** గుజరాత్, పంజాబ్ ఉప ఎన్నికల్లో ఆప్ సత్తా చాటింది. గుజరాత్‌లో బిజెపికి ఓటమి తప్ప లేదు. దేశ వ్యాప్తంగా జూన్ 19న ఐదు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. సోమవారం ఓట్ల లెక్కింపు చేపట్టారు. ఈ ఉప ఎన్నికల్లో గుజరాత్‌లో ఆప్ ఒక స్థానాన్ని కైవసం చేసుకొని సత్తా చాటింది. విశావదర్ సీటు నుంచి భాజపా అభ్యర్థి కిరీట్ పటేల్‌పై ఆప్ నేత గోపాల్ ఇటాలియా 17వేల పైచిలుకు ఓట్లతేడాతో విజయం సాధించారు. గుజరాత్‌లో భాజపాకు పూర్తి ఆధిపత్యం ఉన్నప్పటికీ.. 2007 నుంచి విశావదర్ స్థానాన్ని గెలుచుకోలేకపోతోంది. అయితే, గత ఎన్నికల్లో ఈ సీటులో ఆప్ కైవసం చేసుకున్న ప్పటికీ.. ఎమ్మెల్యే భూపేంద్ర భయానీ రాజీనామా చేసి భాజపాలో చేరారు. దీంతో ఆ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో మళ్లీ ఆప్ విజయం సాధించింది. అలాగే, గుజరాత్‌లో కాడి అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో భాజపా అభ్యర్థి రాజేంద్ర చావ్డా విజయం సాధించారు. కాగ్రెస్ అభ్యర్థి రమేశ్ చావ్డాపై జయకేతనం ఎగురవేశారు.పంజాబ్‌లోని లుథియానా వెస్ట్ సీటుకు జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఆప్ విజయకేతనం ఎగురవేసింది. కాంగ్రెస్ అభ్యర్థి భరత్ భూషణ్ ఆషుపై ఆప్ అభ్యర్థి, రాజ్యసభ ఎంపీ సంజీవ్ అరోడా 10,637 ఓట్ల తేడాతో విజయం సాధించారు. ఇక్కడ ఆప్ అభ్యర్థి అరోడాకు 35,179 రాగా.. కాంగ్రెస్ అభ్యర్థి ఆషుకు 24,542 ఓట్లు,భాజపా అభ్యర్థి జివాన్ గుప్తాకు 20,323 ఓట్లు; అకాలీదళ్ అభ్యర్థికి కేవలం 8,203 ఓట్లు మాత్రమే పోలయ్యాయి. ఇక్కడ ఆప్ ఎమ్మెల్యే గురుప్రీత్ బస్సీ గోగి మరణంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. గుజరాత్‌లోని విశావదర్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ విజయం సాధించడంపై కేజ్రీవాల్ హర్షం వ్యక్తం చేశారు. గుజరాత్ ప్రజలు భాజపాతో విసిగివేసారిపోయారని, ఇప్పుడు వారంతా ఆప్‌వైపే చూస్తున్నారన్నారు. గుజరాత్‌లో రెండు అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు జరగ్గా.. విశావదర్‌లో ఆప్ అభ్యర్థి విజయకేతనం ఎగురవేశారు. ఈ సందర్భంగా కేజ్రీవాల్ మీడియాతో మాట్లాడుతూ.. ఆప్‌ని ఓడించేందుకు భాజపా, కాంగ్రెస్ పంజాబ్, గుజరాత్ ఎన్నికల్లో పోటీ చేస్తే.. ప్రజలు వారిని తిరస్కరించారన్నారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ స్థానంలోనూ ఆప్‌ను గెలిపించడం ద్వారా పంజాబ్ ప్రజలు తమ ప్రభుత్వ పనితీరుకు ఆమోదం తెలిపారన్నారు. గుజరాత్‌లో భాజపా, ఆప్ మధ్యే ప్రత్యక్ష పోటీ ఉందన్న ఆయన.. భాజపాకు కాంగ్రెస్ కీలుబొమ్మగా మారిపోయిందని ఆరోపించారు. ఈ క్రమంలో రాజ్యసభకు ఎంట్రీ ఇవ్వబోతున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. తాను రాజ్యసభకు వెళ్లడంలేదని స్పష్టం చేశారు. పంజాబ్‌లోని లుథియానా పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆప్ అభ్యర్థిగా బరిలో నిలిచిన ఆ పార్టీ



రాజ్యసభ సభ్యుడు సంజీవ్ అరోడా విజయం సాధించారు. దీంతో ఆయన రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేస్తే..ఖాళీ అయ్యే ఈ స్థానం నుంచి కేజ్రీవాల్ పెద్దలసభలో అడుగుపెట్ట బోతున్నారంటూ విపక్షాలు పలు వ్యాఖ్యానాలు చేస్తూ వచ్చాయి. అయితే, తాను రాజ్యసభకు వెళ్లట్లేదని స్పష్టత ఇచ్చిన కేజ్రీవాల్.. ఖాళీ అయ్యే రాజ్యసభ సీటు నుంచి ఎవరు పోటీ చేయాలనేది ఆప్ రాజకీయ వ్యవహారాల కమిటీ నిర్ణయం తీసుకుంటుందన్నారు. మరోవైపు, కేరళలో నిలంబర్ అసెంబ్లీ నియోజక వర్గానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార ఎల్డీఎఫ్‌కు షాక్ తగిలింది. ఈ సీటులో కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ అభ్యర్థి ఆర్యదాన్ షౌకత్ సీపీఎం అభ్యర్థిపై 11,077 ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. షౌకత్ ప్రముఖ కాంగ్రెస్ నేత ఆర్యదాన్ ముహమ్మద్ తనయుడు. గత ఎన్నికల్లో ఎల్డీఎఫ్ మద్దతుతో స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన పీవీ అన్వర్ రాజీనామాతో ఈ సీటుకు ఉప ఎన్నిక అనివార్యమైంది. మరోవైపు, పశ్చిమ బెంగాల్‌లోని కాలీగంజ్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో అధికార తృణమూల్ కాంగ్రెస్ విజయం సాధించింది. టీఎంసీ అభ్యర్థి అలీఫా అహ్మద్‌కు 32,308 ఓట్లు రాగా.. కాంగ్రెస్ అభ్యర్థికి కేవలం 13,144 ఓట్లు మాత్రమే వచ్చాయి. భాజపా అభ్యర్థి 11,987 ఓట్లతో మూడో స్థానానికి పరిమితమయ్యారు. టీఎంసీ సిట్టింగ్ ఎమ్మెల్యే నసీరుద్దీన్ అహ్మద్ మృతితో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యం కాగా.. ఆయన కుమార్తె అలిఫా అహ్మద్‌ను దీదీ బరిలో నిలిపారు.

# పశ్చిమాసియా ఉద్రిక్తలపై ఐరాస అత్యవర భేటీ

## అమెరికా దౌత్యా నీతిని దెబ్బతీసిందని ఇరాన్ వెల్లడి
## యుద్ధం లక్ష్యాలు నెరవేరాయన్న నెతన్యాహు



**టెల్ అవీవ్, జూన్ 23:** ఇజ్రాయెల్-ఇరాన్ యుద్ధం, అమెరికా రణరంగంలోకి దిగడంతో పశ్చిమాసియా రగులుతోంది. మరోవైపు పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి అత్యవసర సమావేశం నిర్వహించింది. అందులో ఐరాసలో ఇరాన్ రాయబారి అమీర్ సయీద్ ఇరవానీ మాట్లాడుతూ.. 'అమెరికా విదేశాంగ విధానాన్ని హైజాక్ చేసి.. నెతన్యాహు అగ్రరాజ్యాన్ని ఈ యుద్ధంలోకి లాగారు. అమెరికా చరిత్రలో ఇది మాయని మచ్చగా మిగిలిపోనుంది. దౌత్యాన్ని నాశనం చేయడానికి అగ్రరాజ్యం కంకణం కట్టుకుంది. దీనికి సరైన సమయంలో దీటుగా బదులిస్తాం' అని హెచ్చరించారు. ఈ ఉద్రిక్తతల వేళ ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు కీలక ప్రకటన చేశారు. టెహ్రాన్‌తో సుదీర్ఘ యుద్ధం ఉండబోదని అన్నారు. 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో తాము చేపట్టిన దాడుల్లో లక్ష్యానికి చేరువైనట్లు వెల్లడించారు.ప్రస్తుత ఇరాన్ పాలకులు మమ్మల్ని తుడిచిపెట్టాలని చూశారు. అందుకే ఈ ఆపరేషన్ చేపట్టాల్సి వచ్చింది. ఇందులో ప్రధానంగా మా అస్థిత్వానికి పొంచి ఉన్న రెండు ముప్పులను తొలగించాలనుకున్నాం. ఒకటి అణ్వాయుధాలు.. రెండు బాలిస్టిక్ క్షిపణులు. ఈ లక్ష్యాలను సాధించే దిశగా మేం ఒక్కో అడుగు వేస్తూ ముందుకుసాగుతున్నాం. వాటికి మేం చేరువయ్యాం. టెహ్రాన్‌తో సుదీర్ఘకాలం యుద్ధం కొనసాగించబోం' అని ఇజ్రాయెల్ ప్రధాని వెల్లడించారు. అయితే, అనుకున్న ఫలితం రాకముందే పోరాటం నుంచి నిష్క్రమించేది లేదని ఆయన స్పష్టం చేశారు. ఇరాన్ ÷-పై అమెరికా బాంబు దాడులు చేసిన అనంతరం నెతన్యాహు మీడియాతో మాట్లాడారు. 'టెహ్రాన్‌లోని ఫోర్డో అణుకేంద్రాన్ని అమెరికా తీవ్రంగా ధ్వంసం చేసింది. అణ్వాయుధ కార్యక్రమంలో ఇరాన్‌ను వెనక్కి నెట్టాం. ముప్పును తొలగించుకున్నాం. లక్ష్యాలను సాధించడానికి అవసరానికి మించి మా చర్యలను కొనసాగించబోం. మా ర్గెట్‌ను చేరుకుంటే ఆపరేషన్ పూర్తయినట్లే. అప్పుడు యుద్ధం కూడా ఆగుతుంది. ఇజ్రాయెల్‌కు మద్దతుగా ఇరాన్ అణుశుద్ధి కేంద్రాలే లక్ష్యంగా అమెరికా క్షిపణులు, బాంబర్లతో విరుచుకుపడిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాలపై ఇరాన్ సుప్రీంలీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా స్పందించారు. 'యూదు శత్రువులు ఘోర తప్పిదం చేశారు. తీవ్ర నేరానికి పాల్పడ్డారు. దీనికి శిక్ష తప్పదు. తక్షణమే శిక్షించాల్సిన అవసరం ఉంది' అని పోస్ట్ చేశారు. అయితే, ఇందులో అమెరికా ప్రస్తావనను ఆయన తీసుకురాకపోవడం గమనార్హం. అమెరికా దాడులను ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్ తీవ్రంగా ఖండించారు. దీనికి అగ్రరాజ్యం మూల్యం చెల్లించుకోవాల్సిందేనని హెచ్చరించారు. దాడుల అనంతరం ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్‌తో ఆయన ఫోన్‌లో మాట్లాడారు. అమెరికాకు దీటుగా బదులిస్తామని పెజెష్కియాన్ తెలిపారు.




# ఇరాన్‌పై విరుచుకు పడుతున్న ఇజ్రాయిల్

## 15 యుద్ధవిమాలతో పలు ప్రాంతాల్లో దాడులు

**టెలీఅవివ్,జూన్23(ఆర్ఎన్ఎ):** ఇరాన్ వైమానిక స్థావరాలపై ఇజ్రాయెల్ విరుచుకుపడింది. దేశంలో పశ్చిమ, తూర్పు, మధ్య ప్రాంతాల్లో గల ఆరు వైమానిక స్థావరాలపై భీకర దాడులు చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ తాజాగా వెల్లడించింది. దాడుల తాలూకు వీడియోలు కూడా షేర్ చేసింది. 15 యుద్ధ విమానాలతో ఈ దాడులు చేశామని తెలిపింది. రన్‌వేలు, భూగర్భంలోని బంకర్‌లు, ఓ రీఫ్యుయెలింగ్ ప్లేన్, ఎఫ్-14, ఎఫ్-5, ఏహెచ్-1 విహంగాలు, హెలికాప్టర్‌లు ధ్వంసమయ్యాయని పేర్కొంది. ఇజ్రాయెల్‌పైకి ప్రయోగించాలనుకున్న యుద్ధ విమానాలను ధ్వంసం చేసినట్టు తెలిపింది. మిసైళ్లను నిల్వ చేసిన స్థావరాలను కూడా నాశనం చేసినట్టు పేర్కొంది. కచ్చితమైన నిఘా సమాచారంతో ఈ దాడులు చేసినట్టు వెల్లడించింది. ఇరాన్ మిలటరీ సామర్థ్యాలను దెబ్బతీసేందుకు నిరంతరం ప్రయత్నిస్తూ ఉంటామని, గగనతల యుద్ధంలో సంపూర్ణ ఆధిపత్యమే తమ లక్ష్యమని వెల్లడించింది. ఇరాన్ అణుస్థావరాలను అమెరికా ధ్వంసం చేశాక ఇజ్రాయెల్ మళ్లీ తన దాడులను కొనసాగిస్తోంది.

# డ్రగ్స్ కేసులో నటుడు అరెస్ట్

**చెన్నై, జూన్ 23:** కోలీవుడ్ సీనియర్ నటుడు శ్రీకాంత్ డ్రగ్స్ కేసులో ఇరుకున్నాడు. ఏపీలోని తిరుపతికి చెందిన శ్రీకాంత్ సినిమాలలో నటించాలని చిన్నప్పుడే చెన్నై వెళ్ళిపోయాడు. శ్రీకాంత్ పేరును కాస్త శ్రీరామ్ గా మార్చుకుని చిన్న చిన్నపాత్రల్లో నటిస్తూ రోజా పూలు సినిమాతో హీరోగా తెలుగు, తమిళలో ఎంట్రీ ఇచ్చాడు. ఒకరికి ఒకరు సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకుని తెలుగు, తమిళ, కన్నడలో పలు సినిమాల్లో నటించి మెప్పించాడు శ్రీరామ్. ఇదిలా ఉండగా, ఈ సీనియర్ నటుడిని డ్రగ్స్ కేసులో చెన్నై పోలీసులు అరెస్ట్ చేశారు. రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఆసుపత్రిలో నటుడు శ్రీరామ్‌కు వైద్య పరీక్షలు నిర్వహించి రక్త నమూనాల సేకరించారు. అనంతరం నుంగంబాక్కం స్టేషన్‌కు శ్రీరామ్‌ను తరలించి సుమారు రెండు గంటలుగా విచారిస్తున్నారు. చెన్నై నార్కోటిక్స్ ఇంటలిజెన్స్ యూనిట్ పోలీసులు. మాజీ ఎఐఎడిఎంకె కార్యనిర్వాహకుడు ప్రసాద్ నుండి డ్రగ్స్ కొన్నట్లు ఆరోపణలు రావడంతో పోలీసులు శ్రీరామ్‌ను అరెస్ట్ చేసారు. ఇప్పటికే ఈ డ్రగ్స్ కేసులో అన్నా డీఎంకే కార్యనిర్వాహకుడు ప్రసాద్‌తో సహా మరో ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసారు. వారిని విచారిస్తున్న సమయంలో వారు ఇచ్చిన సమాచారంతో శ్రీరామ్‌ను కూడా అరెస్ట్ చేసి విచారిస్తున్నారు పోలిసులు. శ్రీరామ్ అరెస్ట్ చెన్నై సినీ పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.

# మధ్యాహ్నం భోజనం బిల్లులు చెల్లించాలని ధర్నా

## వంటలు బంద్ చేసిన నిర్వాహకులు



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 23 :** పెండింగ్లో ఉన్న మధ్యాహ్నం భోజనం బిల్లులు చెల్లించాలని కోరుతూ సోమవారం ధన్వాడ ఎంఆర్సి కార్యాలయం ముందు ఏజెన్సీ నిర్వాహకులు ధర్నా నిర్వహించారు గత కొన్ని నెలలుగా పెండింగ్లో ఉన్న మధ్యాహ్నం భోజనం బిల్లులతోపాటు 18 నెలలుగా పెండింగ్లో ఉన్న గుడ్ల బిల్లులు చెల్లించాలని కోరుతూ తరుణ నిర్వహించారు... అదేవిధంగా పెండింగ్ బిల్లుల కోసం ఏజెన్సీ నిర్వాహకులు సోమవారం పాఠశాలలో విద్యార్థులకు వంటలు ఉండలేరు బిల్లులు చెల్లించాలని కోరుతూ గత రెండు రోజుల క్రితం ఎంఈఓ గాయత్రి కి వంటలు వండము అంటూ నోటీసులు సైతం అందించారు దీంతో విద్యార్థులకు సోమవారం వంటలు వండలేదు దీంతో విద్యార్థులు భోజనానికి ఇబ్బంది పడ్డారు ఇంటి నుంచే టిఫిన్లు తెచ్చుకొని భోజనం చేశారు... పెండింగ్లో ఉన్న బిల్లులను వచ్చే విధంగా చూస్తామని ఎంఈఓ గాయత్రి ఏజెన్సీ నిర్వాహకులకు హామీ ఇచ్చారు... పెండింగ్ లో ఉన్న 18 నెలల గుడ్ల పిల్లలు మంజూర అయ్యేవిధంగా ఉన్నత అధికారులను కోరుతామని ఎంఈఓ హామీ ఇచ్చారు.... అనంతరం వివిధ డిమాండ్లతో కోరుతూ ఎంఈఓ కు వినతిపత్రం అందించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వెంకటేష్.. మధ్యాహ్నం భోజనం నిర్వాకులు లక్ష్మి రేఖ భీమమ్మ అనంతమ్మ సాయమ్మ లక్ష్మి గీత తస్లీమ్ తో పాటుగా పలువురు పాల్గొన్నారు.

# యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

## విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహన- లక్షెట్టిపేట ఎస్సై గోపతి సురేష్




**నేటి సాక్షి, లక్షెట్టిపేట:** యువత మత్తులో చిత్తుచిత్తు కాకూడదని, గంజాయి, మద్యంకూ బానిసై విలువైన జీవితాలను నాశనం చేసుకోవద్దని లక్షట్ పేట ఎస్సై గోపతి సతీష్ పేర్కొన్నారు.సోమవారం పట్టణంలోని గుడ్ షెఫెర్డ్ స్కూల్ విద్యార్థులకు పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్ పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..... డ్రగ్స్ వాడటం వల్ల కలిగే నష్టాల గురించి విద్యార్థులకు క్షుణ్ణంగా వివరించారు. చాలా మంది విద్యార్థులు డ్రగ్స్ బారిన పడి వారి విలువైన జీవితాలు నాశనం చేసుకుంటున్న సంఘటనలు చాలా ఉన్నాయి అన్నారు. విద్యార్థులు ఎవరు డ్రగ్స్ కు అలవాటు కావద్దని తెలిపారు.విద్యార్థి దశ చాలా కీలకం కాబట్టి చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువు పై శ్రద్ధ వహించాలని పట్టుదల క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకోని రావాలని సూచించారు. అనంతరం పాఠశాల ఆవరణ లో విద్యార్థుల తో కలిసి మొక్కలు నాటారు. మానవాళి మనుగడకు మొక్కలు చాలా అవసరం అని ప్రతి ఒక్కరు విధిగా తమ పరిసరాల్లో మొక్కలను నాటి వాటిని పరిరక్షించాలని తెలిపారు. ఈకార్యక్రమం లో పాఠశాల కరెస్పాండంట్ వై.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ సెభాస్టియన్,ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మధ్య దళారుల దోపిడీని అరికట్టాలి

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్.

## రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భద్రత కల్పించాలి.



**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** జోగులాంబ గద్వాల: జిల్లాలో అత్యధికంగా విత్తనపత్తిని సాగు చేస్తున్న రైతులను అనేక రకాలుగా మోసానికి గురిచేస్తున్న మధ్య దళారుల దోపిడిని అరికట్టి రైతుకు న్యాయం చేయాలని ఈరోజు హైదరాబాదులోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ రైతు సంక్షేమ కమీషన్ చైర్మన్ కోదండ రెడ్డి మరియు సభ్యులు కెవి. నరసింహారెడ్డి, భవాని రెడ్డి, రాంరెడ్డి గోపాల్ రెడ్డి మరియు వీరితో పాటు ఏఐసీసీ కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ గార్లను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.విత్తన పత్తిని సాగుచేస్తున్న రైతులను కంపెనీలు మరియు ఆర్గనైజర్లు అనేకరకాలుగా మోసానికి గురిచేసి రైతులను నిండా ముంచుతున్నారని, దీంతోపాటు రైతులు భూములను కోల్పోయారని,రైతులకు న్యాయం జరగడం కోసం రాబోయే కొత్త విత్తనచట్టంలో రైతుకు భద్రత కల్పించాలని కోరారు. రైతులు పండించిన పంటను జీఓటీ ఫలితాలతో సంబంధం లేకుండా, పాస్ మరియు ఫెయిల్ తో సంబంధం లేకుండా, ఫెయిల్ అయిన రైతులకు కూడా పరిహారం ఇవ్వాలని, అలాగే మూడు నెలలలోపే పేమెంట్ పూర్తి చేయాలని, మధ్యవర్తులతో ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని డిమాండ్ చేశారు. మధ్య దళారుల దోపిడీ లేకుండా రైతుకు న్యాయం జరిగే విధంగా పారదర్శకత ఉండేటట్లు రాబోయే కొత్త విత్తన చట్టంలో రైతుకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా కార్యదర్శి లవన్న నాయకులు చిన్న రాముడు, భూపతి నాయుడు నేతన్న,తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా నివాళులు

## డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు





**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :** డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా నివాళులు డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ఘసందర్భంగా సోమవారం డికె. బంగ్లా లో బిజెపి పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బిజెపి నాయకులు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అధ్యక్షులు రామాంజనేయులు మాట్లాడుతూ ఒకే దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఉండరాదని, ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో 1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగిందని తెలిపారు. గొప్ప జాతీయవాద నాయకుడు, భారతీయ జన్ సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామ ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా ప్రతి బూతులో ఆ మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి, ఆయన కలలు కన్న ఏక్ భారత్ మరియు శ్రేష్ఠ భారత్ ను స్మరించుకోవాల్సిందిగా కోరుచున్నాము. భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణలో కార్యక్రమంలో భాగంగా ప్రతి పోలింగ్ బూత్ లో 11మొక్కలు నాటాలని అందులో భాగంగా ఈ రోజు డికె బంగ్లా లో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు ,అక్కల రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు రజక నర్సింలు ,జిల్లా ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాసు, రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యుడు అనిల్ , జిల్లాఐటీ సెల్ కన్వీనర్ చిత్తారికిరణ్, గద్వాల మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, పట్టణ ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు డబ్బిలేటి నర్సింహ, బిజెపి సీనియర్ నాయకులు ఢిల్లీవాల కృష్ణ, మోహన్ రెడ్డి,రమేష్ తదితరులు ఉన్నారు..

# డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ కార్యక్రమం



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ పట్టణంలో సోమవారం బిజెపి ఆధ్వర్యంలో శ్యాంప్రకాష్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షులు కుర్మ మల్లారెడ్డి మాట్లాడుతూ భారతదేశ ముద్దుబిడ్డ ప్రముఖ జాతీయవాది డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పరిస్థితులను ప్రపంచానికి అర్థం చేసే విధంగా ఉద్యమం నిర్వహించి ఏక్ దేశమే ధో నిశాన్ అనే విధానం ధో ప్రధాన్ నహి చలేగా నహి చలేగా అంటూ ఈ దేశంలో అమలుపరిచిన భారత రాజ్యాంగాన్ని జమ్మూ కాశ్మీర్లో అమలు పరచాలని ఉద్యమించారని తెలిపారు. శ్యాం ప్రసాద్ ముఖర్జీ బలిదానం కారణంగానే జమ్మూ కాశ్మీర్ కు విముక్తి జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శులు కోణారపు భూమేష్, బన్న సంజీవ్, ఉపాధ్యక్షులు కడార్ల శ్రీనివాస్, చికోటి ఎల్లా గౌడ్ ,అల్లే నరసయ్య ,తాజా మాజీ ప్రధాన కార్యదర్శి కంబోజి రవి, జిల్లా కార్యవర్గ సభ్యులు కురుమ నారాయణరెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్జి , జోగా గంగరాజం, మోహన్ జి, బుడగం లింగారెడ్డి, ఆసరి మల్లేష్, సురతాని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య ఆత్మహత్య



**నేటి సాక్షి :జిన్నారం :** భర్త మరణాన్ని తట్టుకోలేక భార్య ఆత్మహత్య చేసుకున్న ఘటన బొల్లారంలో జరిగింది. బొల్లారం సిఐ రవీందర్ రెడ్డి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 21న బొల్లారంలోని వైయస్సార్ కాలనీలో నివాసం ఉంటున్న గొల్ల గణేష్ కంటి సమస్యను తట్టుకోలేక ఉరి వేసు కుని ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. భర్త మరణాన్ని తట్టుకోలేని భార్య అమరావతి (45) ఆదివారం రాత్రి ఇంట్లో ఎవరూ లేని సమయాన్ని చూసుకొని ఫ్యాన్ కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. భార్యాభర్తల మృతి పట్ల కాలనీలో విషాదం చోటుచేసుకుంది. ఈ విషయమై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ వివరించారు

# ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక కరువు



**నేటిసాక్షి పెగడపల్లి (కె గంగాధర్) :** పెగడపల్లి మండలంలోని పలు గ్రామాలలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టత్మక ప్రాజెక్ట్ లో భాగంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారు దీనితో పేదింటి ఇల్లు లేని వారు సంతోషం వ్యక్తం చేశారు కానీ ప్రారంభ దశలోనే వారికి ఊహించని పరిణామాలు ఎదురవుతున్నాయి అందులో భాగంగానే ఇల్లు కట్టుకోవడానికి ముఖ్యంగా ఇసుక అవసరం ఉంటుంది కానీ మండలం లో ఇసుక దొరకడం లేదు తప్పనిసరి పరిస్థితి లో లబ్ధిదారులు ప్రైవేట్ వ్యక్తులను చుట్టు పక్కల గ్రామంలలో దొరికే ఇసుక దళారులను తక్కువ ధరకు ఆశ్రయించగా వారు తీసుకువచ్చే క్రమంలో పోలీస్ అధికారులు మండల రెవిన్యూ అధికారులు ఆ యొక్క ట్రాక్టర్స్ ని సీజ్ చేస్తున్నారు దీనితో పేదవారికి ప్రారంభ దశలోనే ఆటంకలు ఎదురవుతున్నాయి దీనిని ప్రభుత్వం, తో పాటు అధికారులుగుర్తించి పర్మిషన్తో కూడిన లెటర్స్ ఒక్కో ఇంటికి ఎంత అవసరం ఉంటుందో ఆ మేరకు పర్మిషన్ ఇవ్వాలని. ప్రజలు కోరుకుంటున్నారు బొమ్మేన ప్రమీల లబ్దిదారురాలు

# శ్రీ భద్రకాళీ అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన చక్రధర్ సిద్ధాంతి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తెలంగాణ రాష్ట్రం వరంగల్ పట్టణంలో వెలసిన శ్రీ భద్రకాళి అమ్మవారికి సోమవారం డాక్టర్ చక్రధర్ సిద్ధాంతి మేళా తాళాలు మంగళ వాయిద్యాలు నడుమ ఊరేగింపుగా తీసుకుని అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు అమ్మవారి ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రముఖ జ్యోతీ ష్యులు దైవాజ్ఞ రత్న రాష్ట్ర నంది అవార్డు గ్రహీత చక్రధర్ సిద్ధాంతి స్వామికి ఆలయం నిర్వాహకులు అమ్మవారి దర్శనం ఏర్పాటు చేసిననంతరం ఆయనను దుశ్శాలువతో ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా చక్రధర సిద్ధాంత మాట్లాడుతూ వారాహి నవరాత్రుల సందర్భంగా అత్యంత శక్తివంతమైనటువంటి దేవత భద్రకాళి అమ్మవారు కోరిన కోరికలు తీర్చే జగత్తు జనని అని దేశంలో ఉన్నటువంటి శక్తి పెరుగుతుంది పీఠాలలో సమానమైన టువంటి శక్తి కలిగినటువంటి దేవాలయమని సిద్ధాంతి అన్నారు

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..




## నారాయణపేట మండలం బిజెపి ప్రధాన కార్యదర్శిగా కోటకొండ సక ప్రవీణ్



**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 23 :** బిజెపి పార్టీ నారాయణపేట మండలం ప్రధాన కార్యదర్శిగా కోటకొండ గ్రామానికి చెందిన సక ప్రవీణ్ ను బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ బిజెపి మండల కార్యదర్శి గా ఎన్నుకున్నందుకు బిజెపి జిల్లా బీజేపీ జిల్లా అధ్యక్షులు సత్య యాదవ్ అన్నకు జిల్లా పార్టీ నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మండలంలో బిజెపిని బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని అన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 23 :** భారతీయ జనతా పార్టీ ధన్వాడ మండల శాఖ శ్యాం ప్రకాష్ ముఖర్జీ బలిదాన్ దివాస్ సందర్భంగా సోమవారం చెట్లు నాటే కార్యక్రమం లో మండల అధ్యక్షుడు శివరాజు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యదర్శి జెట్రం గోవర్ధన్ గౌడ్ మండల వైస్ ఎంపీపీ రామచంద్రయ్య మండల వైసీపీ ఎంపీపీ ఉదయభాను మాజీ ఎంపిటిసి ఉమేష్ కుమార్ మాజీ మండల అధ్యక్షుడు మాకం సురేందర్ మండల జనరల్ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి మండల కోశాధికారి రాజు సాగర్ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్ కురుమూర్తి యాదవ్ రవ భూత అధ్యక్షుడు బాలయ్య కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.


## ప్రైవేట్ బడి నుండి ప్రభుత్వంలోకి బడిలో ప్రవేశం

### ఆదర్శంగా నిలుస్తున్న గురుడుపేట మాజీ సర్పంచ్



**నేటి సాక్షి కొమరం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి మే 23 :** కౌటాల మండలం, గురుడుపేట గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెర్పల్లి బ్రహ్మయ్య తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వ పాఠశాలల్లో బోధనా విధానం మెరుగుపడటం, అలాగే విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు ఆయన్ని ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సానుకూల మార్పులను గమనించిన బ్రహ్మయ్య, తన పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇప్పుడు ఆయన పిల్లలు గురుడుపేటలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్నారు. ఈ పరిణామం ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో పెరుగుతున్న విశ్వాసానికి నిదర్శనం. కోడల మండ ప్రజలు బ్రహ్మయ్యను అభినందించినారు

## బిజెపి మండలశాఖ అధ్యక్షుడిగా మహేష్



**నేటిసాక్షి, రాయికల్ :** రాయికల్ మండలం రామాజీపేట గ్రామానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు ఆకుల మహేష్ బిజెపి మండలశాఖ అధ్యక్షుడిగా సోమవారం నియమితులైయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు నియామక పత్రాన్ని అందజేసారు. మహేష్ బిజెపిలో చాలకాలంగా పని చేస్తున్నారు. రాయికల్ మండలం రామాజీపేట మాజీ ఎంపిటిసిగా పని చేసారు. బిజెపి ప్రధానకార్యదర్శిగా ఉండగా ఈ మేరకు పదోన్నతి కల్పిస్తూ నియామకం చేసారు. తన నియామకానికి సహకరించిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి ఆర్వింద్, జిల్లా అధ్యక్షులు యాదగిరిబాబు, మాజీ జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారాయణ, నియోజకవర్గ ఇంచార్జ్ బోగ శ్రావణిలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల స్థాయిలో అందరి సహకారంతో పార్టీని మరింత పటిష్టత పరుస్తానని తెలిపారు.

# ఘనంగా శ్రీ శ్యాం ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి వేడుకలు

- మరికల్ లో మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- నారాయణపేట బిజెపి జిల్లా నాయకులు కే నర్సం గౌడ్



**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 23 :** నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలోని ఇంద్ర గాంధీ చౌరస్తాలో శ్యాంప్రసాద్ గారి వర్ధంతి వేడుకలను మరికల్ మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలోని కూరగాయల మార్కెట్లో వర్ధంతి పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కే నర్సంన్ గౌడ్ గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ గారు అఖండ భారత వాణి కోసం ప్రాణాలు అర్పించిన భారతమాత ముద్దుబిడ్డ జనసంగు వ్యవస్థాపకుడు శ్రీ శ్యాంప్రసాద్ ముఖర్జీ కి శతకోటి వందనాలన్నీ ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు మంగలి వేణుగోపాల్, మండల నాయకులు రమేష్ కుమార్, సురేందర్ గౌడ్, శెట్టి మహేష్ కుమార్, శివకుమార్, ప్రతాప్ రెడ్డి, శెట్టి స్వామి, కూసురు రవికుమార్, శ్రీరామ్, మోహన్ రెడ్డి, రామచంద్రయ్య, పరశురాం, నిఖిల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలి

### నారాయణపేట ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా




**నేటి సాక్షి, నారాయణపేట, జూన్ 23 :** గ్రామపంచాయతీ కార్మికుల నాలుగు నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇవ్వాలని నారాయణపేట ఎంపీడీవో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు అధ్యక్షత ఎదురింటి నరసింహులు వహించగా ఈ ఈ కార్యక్రమానికి ఉద్దేశించి( టి యు సి ఐ ) జిల్లా ఉపాధ్యక్షులు బి.నర్సిములు తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఏ నరసింహ మాట్లాడుతూ పంచాయతీ కార్మికులు చెత్త, చెదారం మధ్య పని చేస్తూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి పల్లెలను శుభ్రంగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాలను కాపాడుతుంటే వారి సమస్యలను పరిష్కరించవలసిన ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. వారికి శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వకుండా వారి శ్రమను కారు చౌకగా దోచుకుంటున్నారని విమర్శించారు. మున్సిపాలిటీలో, గ్రామపంచాయతీలో పనిచేసే కార్మికులు ఓకే పని చేస్తున్నప్పటికీ మున్సిపాలిటీలో జీవో నెంబర్ 60 ప్రకారం16,500 చెల్లిస్తుంటే గ్రామపంచాయతీ కార్మికులకు మాత్రం 9500 మాత్రమే చెల్లిస్తున్నారన్నారు. ఈ వేతనాలు కూడా ప్రతి నెల చెల్లించకుండా నెలల తరబడి పెండింగ్ పెడుతున్నారు అన్నారు. దీనివల్ల కుటుంబ పోషణ భారమై కార్మికులు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారు అన్నారు. మల్టీపర్పస్ విధానం పేరుతో అనుభవం లేని పనులు చేయించడం వలన అనేక మంది మృత్యువాత పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి ఎలాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికులకు ప్రతినెల జీతాలు చెల్లించుటకు ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ ను కేటాయించాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలు కల్పించాలని, పదవీ విరమణ బెనిఫిట్ కింద 5 లక్షలు చెల్లించాలని, కార్మికులు మరణించినా, పదవీ విరమణ పొందినా వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ, గ్రామపంచాయతీ పర్మిట్ చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల అధ్యక్ష కార్యదర్శులు వెంకటయ్య, రాజు, కృష్ణయ్య , రామ్ చందర్, వెంకటేష్ బాలకృష్ణ, రాములు నారాయణ, కాళప్ప, సిద్ధిరాం, మహేష్ గోపాల్, అశోక్, భీమ్సప్ప, ఓడెప్ప, లక్ష్మి, పద్మమ్మ, నరసింహులు, గోవింద్, వెంకటప్ప, ఆంజనేయులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు

### అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి



**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు 38 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఫోన్ ద్వారా 11 మంది తమ సమస్యలు తెలుపగా, 27 మంది నేరుగా వచ్చి వినతులు సమర్పించారు. ఎన్.జీ.ఓ. కాలని వద్ద భవనం నిర్మిస్తున్నారని గ్రీన్ మ్యాట్ వేయకపోవడంతో ఇబ్బందులు వస్తున్నాయి పరిష్కరించాలని, యు.డి.ఎస్. ఓవర్ ఫ్లో అరికట్టాలని, డి.ఆర్.మహల్ వద్ద త్రాగునీరు, మురుగు నీరు కలుషితం అవుతున్నాయి పరిష్కరించాలని, తన అనుమతి లేకుండా నా పన్ను లో పేరును తన కొడుకు మార్చుకున్నాడు పరిష్కరించాలని, ఇంటి పన్ను మార్చాలని, దోభీ ఘాట్ నందు మౌలిక వసతులు కల్పించాలని, దోమలు అరికట్టాలని, సాయి విష్ణ లేఔట్ నందు ఆక్రమణలు తొలగించాలని, గంగమ్మ గుడి తూర్పు ముఖమున రావి చెట్టు తొలగించాలని కోరారని తెలిపారు. ఆయా సమస్యలను విభాగాల వారికి పంపి వెంటనే పరిష్కరించాలని ఆదేశించామని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమ-రయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, రెవెన్యూ అధికారులు సేతు మాధవ్, రవి, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, వెటర్నరీ ఆఫీసర్ డాక్టర్ నాగేంద్ర, హార్టికల్చర్ ఆఫీసర్ హరికృష్ణ, డి.ఈ.లు, ఏసిపి లు, శానిటరీ సూపర్ వైజర్లు, తదితరులు ఉన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



**నేటి సాక్షి నారాయణపేట జూన్ 23 :** అంతర్జాతీయ మాదక ద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలులో భాగంగా గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ మిషన్ పరివర్తన, నష ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా వికలాంగులు మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నేడు మొక్కల పెంపకం కార్యక్రమంలో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ రహిత సమాజాన్ని నెలకొల్పాలని ఎస్పీ గారు కోరారు. అలాగే జిల్లా పరిధిలో ఎక్కడైనా డ్రగ్స్ గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించిన, అమ్మిన, సరఫరా చేసిన వెంటనే అట్టి వ్యక్తుల సమాచారం సంబంధిత లోకల్ పోలీసులకు ఇవ్వాలని లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ నరసింహ,లు ఇందిర, మద్దయ్య, సాయి, వాలంటీర్లు లక్ష్మీకాంత్, సంధ్య, పోలీసు సిబంది పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాల్ వార్తలుగా..
మంగళవారం
24 జూన్ 2025
హైదరాబాద్




# ఉత్కంఠ భరితంగా సాగుతోన్న తొలి టెస్టు



## నేను నమ్మిన విధంగానే ఆడతాను

### దేవుడు రాసినంతకాలం ఆట కొనసాగిస్తాను

### భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా

ఇంగ్లాండ్‌తో లీడ్స్‌లో జరిగిన టెస్టు మ్యాచ్‌లో ఐదు వికెట్లు తీసిన భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా కీలక కామెంట్స్ చేశారు. గాయాల నుంచి కొలుకొని తిరిగి వచ్చిన తరువాత తనపై విమర్శలు చేసిన వారిపై ఘాటుగా స్పందించాడు. విమర్శలను తాను పట్టించుకోనని, దేవుడు రాసినంతకాలం క్రికెట్ ఆడతానని చెప్పాడు. పోస్ట్ మ్యాచ్ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో బూమ్రా ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'వాళ్లు(విమర్శకులు) నా గురించి ఏం అంటారు, ఏం రాస్తారు అనే దానిపై నేను దృష్టి పెట్టను. నా లక్ష్యం ముఖ్యం. వాళ్లు నా పేరుని ఉపయోగించి హెడ్ లైన్స్ వేస్తారనే విషయం నాకు తెలుసు. కానీ అవి నా మైండ్‌లోకి రాకుండా చూసుకుంటాను. నాకు అలాంటి ఒత్తిళ్లు అవసరం లేదు. ప్రతిరోజూ నిద్రకు వెళ్లేముందు నేను నన్ను నేను ఓసారి ప్రశ్నించుకుంటాను. నేను నా వంద శాతం కష్టపడ్డానా? అన్న ప్రశ్నకు అవునని సమాధానం వస్తే చాలు. నిశ్శబ్దంగా నిద్రపోతాను. ఇతరులు ఎలా ఆడమంటారో కాదు, నేను నమ్మిన విధంగానే ఆడతాను. నా ప్రిపరేషన్, నా ఆలోచనలు ఎప్పుడూ భారత్ కోసం ఆడాలనే తపనతోనే ఉంటాయి' అని బూమ్రా తెలిపారు."గాయం అయిన ప్రతిసారి, 'ఇంకా బుమ్రా ఆడడు', 'ఇంకా ఆటకి దూరం' అంటూ ఊహాగానాలు వచ్చాయి. అయినా గడిచిన దశాబ్దంగా నేను అంతర్జాతీయ క్రికెట్‌లో కొనసాగుతూనే ఉన్నాను. 'ఇప్పుడు కూడా బుమ్రా రిటైర్ అవుతాడు' అని ఇంకా కొంతమంది అంటున్నారు. ఎదురు చూస్తూ ఉండండి. నేను నా పని చేస్తూనే ఉంటాను. దేవుడు రాసినంతకాలం ఆట కొనసాగిస్తాను," అని బుమ్రా స్పష్టం చేశాడు. లీడ్స్‌లో ఐదు వికెట్లను సాధించడం ద్వారా బుమ్రా రత దిగ్గజం కపిల్ దేవ్ సరసన చేరాడు. విదేశీ గడ్డపై ఆయన 12వ సారి 5వికెట్లు పడగొట్టడం ద్వారా ఈ ఘనత సాధించారు. అంతేకాకుండా సౌతాఫ్రికా, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో 150 టెస్టు వికెట్లు తీసిన మొదటి ఆసియా బౌలర్‌గా బుమ్రా రికార్డు సృష్టించాడు.

ఇదిలా ఉండగా, లీడ్స్ లో మూడో రోజు భారత జట్టు ఆట ముగిసే సమయానికి రెండో ఇన్నింగ్స్‌లో 90/2 వద్ద నిలిచింది. కేఎల్ రాహుల్ (47లి) అజేయంగా నిలిచాడు. శుభ్‌మన్ గిల్ (6లి) అతనితో పాటు క్రీజులో ఉన్నాడు. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 471 పరుగులు చేయగా, ఇంగ్లాండ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 465 పరుగులు చేసింది.

## బాల్‌ను నేలకోసి కొట్టి అంపైర్‌పై ఆగ్రహం

లీడ్స్‌లో ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు మ్యాచ్‌లో అంపైర్‌పై టీమ్‌ఇండియా వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ ఆగ్రహం వ్యక్తం చేశాడు. బంతిని మార్చేందుకు నిరాకరించడంతో పంత్ తీవ్ర అసహనానికి గురయ్యాడు. బంతిని నేలకేసి కొట్టి అక్కడి నుంచి వెళ్లిపోయాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. స్టార్ బౌలర్ జస్ ప్రీత్ బుమ్రా కూడా ఈ విషయంలో అంపైర్ నిర్ణయాన్ని తప్పుబట్టాడు. లీడ్స్‌లోని హెడింగ్లీ స్టేడియం వేదికగా ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మొదటి టెస్టులో మూడో రోజు మ్యాచ్‌లో అంపైర్ నిర్ణయంతో పంత్‌కి కోపం వచ్చింది. ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ 60వ ఓవర్‌లో బంతి కొంచెం ఉబ్బినట్టు అనిపించింది. దీంతో వైస్ కెప్టెన్ పంత్ అంపైర్ దగ్గరకు వెళ్లి చెక్ చేయాలని అడిగాడు. ఈ క్రమంలోనే అంపైర్ బంతిని చెక్ చేసే సమయంలో ఒక రింగ్‌లో నుంచి బంతి వెళ్లలేదు. ఆ తర్వాత మరో రింగ్ కింద నుంచి బంతిని చెక్ చేయగా కష్టంగా వచ్చింది. దీంతో బంతిని పై నుంచి చూడాలని రిషబ్ పంత్ అంపైర్‌ని విజ్ఞప్తి చేశాడు. అయితే దీనికి అంపైర్ నిరాకరించాడు. వాదించినా వినకపోవడంతో పంత్ ఆగ్రహానికి గురయ్యాడు. అంపైర్‌తో మాట్లాడుతూనే బంతిని తీసుకుని నేలకోసి విసిరికొట్టాడు. ఆ వెంటనే బౌలర్ బుమ్రా కూడా అదే విషయంలో అంపైర్‌తో మాట్లాడినా ఫలితం లేదు. అయితే, మ్యాచ్ సమయంలో బంతి ఉబ్బినా, పగిలినా ఐసీసీ రూల్స్ ప్రకారం వెంటనే మరో బంతిని అంపైర్లు ఇవ్వాలి. ఈ సమయంలో కొత్త బంతిని కాకుండా అంతకుముందు మ్యాచ్ ఆడిన బంతినే అందిస్తారు. అయితే, ఉబ్బిన బంతితో బౌలింగ్ చేస్తే అది బ్యాటర్లకు అనుకూలంగా ఉంటుందని, వికెట్లు పడకపోగా, పరుగులు సమర్పించుకోవాల్సి ఉంటుందని విశ్లేషకులు చెబుతుంటారు. ఇందుకోసమే పంత్ మరో బంతిని ఇవ్వాలంటూ అంపైర్‌ని అడిగాడు.మరోవైపు హెడింగ్లీ టెస్టులో టీమిండియా, ఇంగ్లండ్ జట్లు హోరాహోరీగా తలపడుతున్నాయి. పంత్? సెంచరీతో అదరగొట్టడంతో తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 471 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ దిగిన ఇంగ్లండ్ జట్టు 465 పరుగులకు ఆలౌట్ కావడంతో భారత్‌కు ఆరు పరుగుల లీడ్?లో ఉంది. ఆ తర్వాత మూడో రోజు రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన భారత్ రెండు వికెట్లు కోల్పోయి 90 పరుగులు చేసింది. కానీ, వర్షం కారణంగా మూడో రోజు ఆట త్వరగా ముగిసింది. మరోవైపు రిషబ్ పంత్?పై టీమ్‌ఇండియా మాజీ కోచ్?? రవిశాస్త్రి ప్రశంసించారు. పంత్? వద్ద తనవైన లెక్కలు ఉంటాయని, వాటికి తగ్గట్టే ఆడుకుంటూ పోతాడని కితాబిచ్చాడు. "పంత్ ఆడిన తీరు అద్భుతం. అతడికి నంబర్ల ఆట బాగా తెలుసు. ఎప్పుడు రక్షణాత్మకంగా బ్యాటింగ్ చేయాలో, ఎప్పుడు గేర్లు మార్చాలో క్లారిటీ ఉంది. తనకంటూ కొన్ని లెక్కలు ఉంటాయి. ఒక్క మాటలో చెప్పాలంటే రిషబ్‌కో కంప్యూటర్ ఉంది. అదెలా పని చేస్తుందో అతడికి మాత్రమే తెలుసు. అందుకే మ్యాచ్ విన్నర్ అయ్యాడు. సెంచరీ చేసిన తర్వాత అతడు అందుకే అంతగా సంబరాలు చేసుకున్నాడు. నాకు తెలిసిన ఉత్తమ సంబరాల్లో ఇదొకటి. ప్రమాదం తర్వాత కోలుకోవడానికి పంత్ చాలా కష్టపడ్డాడు. ఆసుపత్రిలో అతడిని చూసినప్పుడు చాలా బాధగా అనిపించింది. మోకాలు బాగా దెబ్బ తింది. శరీరంలో చాలా చోట్ల గాయాలు అయ్యాయి. వేగంగా కోలుకుని తిరిగి క్రికెట్లోకి వచ్చి సత్తా చాటడం గొప్ప విషయం" అని రవి శాస్త్రి అన్నాడు.

## లీడ్‌లో టీమిండియా

భారత్, ఇంగ్లాండ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి టెస్టు ఉత్కంఠ భరితంగా సాగుతోంది. ఆదివారం మూడోరోజు ఆటముగిసేసరికి ఇండియా 23.5 ఓవర్లలో 2 వికెట్లకు 90 పరుగులు చేసింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యాన్ని కలుపుకని ప్రస్తుతం 96 పరుగుల లీడ్ లో ఉంది. ప్రస్తుతం క్రీజులో ఓపెనర్ కేఎల్ రాహుల్ (75 బంతుల్లో 47 బ్యాటింగ్, 7 ఫోర్లు), కెప్టెన్ శుభమాన్ గిల్ (6 బ్యాటింగ్) ఉన్నారు. తొలి ఇన్నింగ్స్ లో భారత్ 471 పరుగులు సాధించగా, ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటైంది.. దీంతో ఆరు పరుగుల స్వల్ప ఆధిక్యం దక్కింది. మ్యాచ్ కు మరో రెండు రోజులు ఉండటంతో దాదాపు ఫలితం వచ్చే అవకాశముంది. రెండో ఇన్నింగ్స్ ఆరంభంలోనే భారత్ కు షాక్ తగిలింది. సెంచరీతో సూపర్ ఫామ్ లో ఉన్న యశస్వి జైస్వాల్ (4) త్వరగా ఔట్ కావడంతో నాలుగో ఓవర్ ఫస్ట్ బాల్ కే భారత్ తొలి వికెట్ కోల్పోయింది. ఈ క్రమంలో రాహుల్, సాయి సుదర్శన్ (30) సూపర్బ్ గా ఆడారు. వీరిద్దరూ ఇంగ్లీష్ బౌలర్లను సమర్థంగా ఎదుర్కొన్నారు. నిజానికి తొలి ఇన్నింగ్స్ మాదిరిగానే లెగ్ సైడ్ ట్రాప్ పెట్టి, సుదర్శన్ ను ఔట్ చేయాలని ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ ప్రయత్నించినా కాసేపు దాన్ని నిర్వీర్యం చేశాడు. అలాగే రాహుల్-సుదర్శన్ జోడీ వేగంగా పరుగులు సాధిస్తూ రెండో వికెట్ కు 66 పరుగులు జోడించారు. అయితే ఎట్టకేలకు వ్యూహం మార్చి, లెగ్ సైడ్ పై బంతిని వేసి, సుదర్శన్ ను స్టోక్స్ ఔట్ చేశాడు. మంచి ఆటతీరుతో ఫస్ట్ ఇన్నింగ్స్ లో ఫిఫ్టీని మిస్ చేసుకున్న రాహుల్.. సెకండ్ ఇన్నింగ్స్ లో ఇంగ్లాండ్ కు ఎలాంటి అవకాశం ఇవ్వలేదు. ఆరంభం నుంచి దూకుడుగా ఆడాడు. తనను ఇంగ్లీష్ బౌలర్లు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయలేకపోయారు. ఏడు చూడచక్కని, సొగసరి బౌండరీలు బాది తన క్లాస్ ని చూపించాడు. సుదర్శన్ ఔటయ్యాక కెప్టెన్ గిల్ క్రీజులోకి వచ్చి, తొలి బంతినే బౌండరీకి తరలించాడు. వీరిద్దరూ కాసేపు ఆడిన తర్వాత వర్షం పడటంతో మ్యాచ్ ను నిర్ణీత సమయానికి ముందే ముగించారు. అంతకుముందు స్టార్ పేసర్ జస్ ప్రీత్ బుమ్రా సత్తా చాటడంతో ఓవర్ నైట్ స్కోరు 209/3 తో మూడోరోజు ఆటను కొనసాగించిన ఇంగ్లాండ్ 465 పరుగులకు ఆలౌటైంది. మూడో రోజు హేరీ బ్రూక్ (99) వేగంగా ఆడి, త్రుటిలో సెంచరీని మిస్ చేసుకున్నాడు. మిగతా బౌలర్లలో ప్రసిధ్ కృష్ణకి 3, మహ్మద్ సిరాజ్ కు రెండు వికెట్లు దక్కాయి.

### ఫీల్డింగ్‌లో ఘోర తప్పిదాలు..

ఇంగ్లండ్‌తో జరుగుతున్న తొలి టెస్ట్ మ్యాచ్‌లో భారత యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ బ్యాట్‌తో శతకంతో అదరగొట్టినప్పటికీ, ఫీల్డింగ్‌లో మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. కీలకమైన మూడు క్యాచ్‌లను జారవిడిచి జట్టును తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ తప్పిదాలు మ్యాచ్ గమనాన్ని ప్రభావితం చేయడంతో, అతనిపై క్రీడా విశ్లేషకులు, అభిమానుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో జరుగుతున్న ఈ మ్యాచ్‌లో ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ సమయంలో జైస్వాల్ ఈ తప్పిదాలు చేశాడు. స్లిప్స్‌లో ఫీల్డింగ్ చేస్తూ, అతను ఏకంగా మూడు సులభమైన క్యాచ్‌లను నేలపాలు చేశాడు. దురదృష్టవశాత్తు, ఈ మూడు క్యాచ్‌లు కూడా భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌లోనే రావడం గమనార్హం. సహచర ఫీల్డర్ల నుంచి సహకారం లభించకపోవడంతో జస్ప్రీత్ బుమ్రా మైదానంలో తీవ్ర నిరాశకు గురయ్యాడు. జైస్వాల్ క్యాచ్ జారవిడిచిన ప్రతిసారీ, అతను తన అసహనాన్ని దాచుకోలేకపోయాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా జైస్వాల్ ఫీల్డింగ్ తప్పిదాలపై అసంతృప్తి వ్యక్తం చేశాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ కూడా ఈ తప్పిదాలను చూసి కోపంతో టేబుల్‌పై కొట్టినట్లు సమాచారం.భారత ఫీల్డింగ్ వైఫల్యాలపై, ముఖ్యంగా జైస్వాల్ తప్పిదాలపై దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్ తీవ్రంగా



స్పందించారు. "ఇలాంటి ఫీల్డింగ్‌కు ఎలాంటి పతకాలు పునరావృతం కాకుండా జట్టు జాగ్రత్త పడాలని క్రీడా

ఇవ్వకూడదు. జైస్వాల్ మంచి ఫీల్డరే అయినా, ఈసారి ఏమీ పట్టుకోలేకపోయాడు. ఇది చాలా నిరాశపరిచింది," అని ఆయన వ్యాఖ్యానించారు.మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో భారత ఫీల్డర్లు ఆరు క్యాచ్‌లను వదిలేశారు. బ్యాటింగ్‌లో హీరోగా నిలిచిన యశస్వి జైస్వాల్, ఫీల్డింగ్‌లో జీరోగా మారిపోయాడు. ఈ వదిలేసిన క్యాచ్‌లు మ్యాచ్ ఫలితంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని, కీలక సమయాల్లో ఇలాంటి తప్పిదాలు నిపుణులు సూచిస్తున్నారు. జైస్వాల్ క్యాచ్ వదిలిన వెంటనే, కెమెరాలు డ్రెస్సింగ్ రూమ్ వైపు తిరిగాయి. అక్కడ కూర్చున్న హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ తన అసహనాన్ని ఆపుకోలేకపోయారు. కోపంతో తన ముందున్న డెస్క్‌పై బలంగా కొట్టారు. కీలక సమయంలో ఫీల్డర్ల వైఫల్యం జట్టును ఎంతగా దెబ్బతీస్తుందో గంభీర్ ప్రతిచర్య స్పష్టం చేసింది. ఆయన ముఖంలో ఆగ్రహం, నిస్సహాయత కొట్టొచ్చినట్లు కనిపించాయి.

## రిషబ్ పంత్.. బ్యాక్ టు బ్యాక్ సెంచరీ



ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్టులో టీమిండియా వికెట్ కీపర్ రిషబ్ పంత్ అదరగొడుతున్నాడు. మొదటి టెస్టు ఫస్ట్ ఇన్సింగ్స్‌లో సెంచరీ చేసిన పంత్.. సెకండ్ ఇన్సింగ్స్‌లోనూ అదరగొట్టాడు. మరోసారి సూపర్ సెంచరీ చేశారు. 130 బంతుల్లో ఈ మార్కు అందుకున్నారు. ఆయన ఇన్నింగ్సులో 13 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. టెస్టుల్లో పంత్‌కు ఇది ఎనిమిదో సెంచరీ కావడం విశేషం. తొలి ఇన్నింగ్సులో పంత్ 134 పరుగులు చేసి ఔటైన విషయం తెలిసిందే. అటు మరో బ్యాటర్ కేఎల్ రాహుల్ కూడా ఇప్పటికే సెంచరీ చేశారు. ప్రస్తుతం మూడు వికెట్లు కోల్పోయిన టీమిండియా.. 274 పరుగులు చేసింది. 280 పరుగుల లీడ్‌లో కొనసాగుతోంది. రిషబ్ పంత్ (105 నాటౌట్) పరుగులు చేశారు. వీళ్లు ఇలాగే నిలకడగా రాణిస్తే ఇంగ్లండ్ ఎదుట భారీ టార్గెట్ పెట్టే అవకాశాలు కన్పిస్తున్నాయి.

### ఒకే టెస్టులో సెంచరీ చేసిన వీరులు వీళ్లే..

టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్ లో వికెట్ కీపర్ రిషబ్ పంత్ అదరగొడుతున్నాడు. ఐపీఎల్ 2025 టోర్నమెంటులో పెద్దగా రాణించని... టెస్ట్ క్రికెట్లో మాత్రం దుమ్ము లేపుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ లో వరుసగా రెండు సెంచరీలు చేశాడు. కష్టాల్లో ఉన్న టీమిండియాను... ఆదుకొని, మొదటి ఇన్నింగ్స్ అలాగే రెండో ఇన్నింగ్స్ లో అద్భుతమైన సెంచరీలతో రాణించాడు.

టీమిండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరుగుతున్న మొదటి టెస్ట్ మ్యాచ్‌లో వికెట్ కీపర్ రిషబ్ పంత్ అదరగొడుతున్నాడు. ఐపీఎల్ 2025 టోర్నమెంటులో పెద్దగా రాణించని... టెస్ట్ క్రికెట్లో మాత్రం దుమ్ము లేపుతున్నాడు. ఈ నేపథ్యంలోనే ఇండియా వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన మొదటి టెస్ట్ మ్యాచ్ లో వరుసగా రెండు సెంచరీలు చేశాడు. కష్టాల్లో ఉన్న టీమిండియాను... ఆదుకొని, మొదటి ఇన్నింగ్స్ అలాగే రెండో ఇన్నింగ్స్ లో అద్భుతమైన సెంచరీలతో రాణించాడు. రెండవ ఇన్నింగ్స్... కె ఎల్ రాహుల్ తో కలిసి అద్భుతమైన భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు రిషబ్ పంత్. ఈ తరుణంలోనే 140 బంతుల్లో 118 పరుగులు చేశాడు రిషబ్ పంత్. ఇందులో 15 బౌండరీలు అలాగే మూడు సిక్సర్లు ఉన్నాయి. అయితే ఇలా ఒకే టెస్ట్ మ్యాచ్ లో రెండు సెంచరీలు చేసిన.. ప్లేయర్ల లిస్ట్ ఒకసారి పరిశీలిద్దాం. ఒకే టెస్టులో రెండు సెంచరీలు చేసిన భారత ప్లేయర్లలో... విజయ్ హజారే, సునీల్ గవాస్కర్ మూడుసార్లు, రాహుల్ ద్రావిడ్ రెండుసార్లు, విరాట్ కోహ్లీ, అజింక్య రహానే, రోహిత్ శర్మ , రిషబ్ పంత్ ఈ లిస్టులో ఉన్నారు.



## కేఎల్ రాహుల్ సూపర్ సెంచరీ

ఇంగ్లండ్‌తో జరుగుతున్న మొదటి టెస్టు సెకండ్ ఇన్సింగ్స్‌లో భారత స్టార్ బ్యాట్‌మెన్ కేఎల్ రాహుల్ అదరగొట్టాడు. సూపర్ సెంచరీ చేశారు. 202 బంతుల్లో ఈ మార్కు అందుకున్నారు. ఆయన ఇన్నింగ్సులో 13 ఫోర్లు ఉన్నాయి. టెస్టుల్లో రాహుల్‌కు ఇది తొమ్మిదో సెంచరీ కావడం విశేషం. తొలి ఇన్నింగ్సులో రాహుల్ 42 పరుగులు చేసి ఔటైన విషయం తెలిసిందే. అటు మరో బ్యాటర్ రిరిషబ్ పంత్.. బ్యాక్ టు బ్యాక్ సెంచరీషబ్ పంత్ సెంచరీ దిశగా దూసుకెళ్తున్నారు. ప్రస్తుతం మూడు వికెట్లు కోల్పోయిన టీమిండియా.. 241 పరుగులు చేసింది. 247 పరుగుల లీడ్‌లో కొనసాగుతోంది. రిషబ్ పంత్ (89 నాటౌట్) పరుగులు చేశారు. కాసేపు ఇలాగే నిలకడగా రాణిస్తే సెంచరీ చేసే అవకాశాలు కన్పిస్తున్నాయి.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..






# వరుస హిట్లతో దూసుకుపోతున్న రష్మిక

## కుబేరలో అద్భుత నటన అంటూ నాగ్, చిరుల పొగడ్తలు

నేషనల్ క్రష్ రష్మిక ఈ మధ్య వరుస హిట్స్ కొడుతూ గోల్డెన్ లెగ్‌గా మారింది. ఆమె ఇటీవలి కాలంలో నటించిన అన్ని చిత్రాలు మంచి విజయాలు సాధించాయి. రీసెంట్‌గా వచ్చిన కుబేర చిత్రం కూడా పెద్ద విజయం సాధించింది. కుబేర చిత్రం శేఖర్ కమ్ముల దర్శకత్వంలో తెరకెక్కగా, ఇందులో ధనుష్, రష్మిక, నాగార్జున ప్రధాన పాత్రలు పోషించారు. జూన్ 20న విడుదలైన ఈ చిత్రం మంచి విజయం సాధించింది. తమిళంలో కంటే తెలుగులోనే ఈ చిత్రం ఎక్కువగా ఆడేస్తోంది. తెలుగు, ఓవర్సీస్‌లో మాత్రం కుబేర దుమ్ముదులిపేస్తోంది. ఇప్పటికే అరవై కోట్లకు పైగా గ్రాస్ సాధించినట్టుగా సమాచారం.కుబేరా' చిత్రం బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకోవడంతో తాజాగా సక్సెస్ మీట్ నిర్వహించారు. ఈ సక్సెస్‌మీట్‌కి మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా దర్శకుడు శేఖర్ కమ్ముల, నటులు నాగార్జున, ధనుష్‌లపై చిరంజీవి ప్రశంసల వర్షం కురిపించారు. అయితే ఈ ఈవెంట్‌లో రష్మిక మందన్నపై చిరంజీవి, నాగార్జున చేసిన కామెంట్లు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. నాగార్జున మాట్లాడుతూ, 'శేఖర్ కమ్ముల ఇచ్చిన ఈ పాత్ర మొదట ఇబ్బందిగా అనిపించినా, నా పెర్ఫార్మెన్స్‌కి మంచి స్పందన రావడంతో చాలా సంతృప్తిగా ఉంది. ఆ క్రెడిట్ పూర్తిగా శేఖర్‌కే చెందుతుంది' అన్నారు. ఇక రష్మిక గురించి మాట్లాడుతూ.. ఆమెను అందరూ నేషనల్ క్రష్ అంటారు, ఇప్పటి నుండి నాకు క్రష్. క్షణక్షణంలో శ్రీదేవి ఎలా కనిపించారో, రష్మిక ఈ సినిమాలో అలా కనిపించింది  అని వ్యాఖ్యానించారు. ఆయన మాటలపై రష్మిక ఎంతో సంతోషపడింది. ఇక మెగాస్టార్ చిరంజీవి కూడా రష్మికపై ప్రశంసలు కురిపిస్తూ ' నేను చెప్పాల్సింది నువ్వే చెప్పేశావ్ నాగ్. రష్మిక నేషనల్ క్రష్ మాత్రమే కాదు.. నా క్రష్ కూడా. నీ మొదటి సినిమా ఈవెంట్‌కి కూడా నేనే గెస్ట్‌గా వచ్చాను. అప్పటి నుంచి నీ అభినయాన్ని గమనిస్తున్నా . సినిమా సినిమాకి నీ ఇమేజ్ పెరుగుతూనే ఉంది. కుబేరా చిత్రంలో రష్మిక మొదట్లో మోసపోయే సీన్ చూస్తే నాలో సౌందర్యని గుర్తుకు తెచ్చింది. క్లైమాక్స్ ముందు చిన్న పిల్లాడిని చేతిలో పట్టుకున్నప్పుడు నీ యాక్టింగ్ అసాధారణంగా ఉంది. స్క్రీన్ మీద నువ్వు కనిపిస్తే నీ కళ్లకే అట్టిపడిపోతాం. నువ్వు కళ్లతోనే నటించగలవు. నువ్వు నేషనల్ క్రష్ కాదు? ఇంటర్నేషనల్ క్రష్' అంటూ చిరంజీవి రష్మికపై ప్రశంసలు కురిపించారు.







# అతిపెద్ద డిజాస్టర్ మూవీ థగ్‌లైఫ్

## ఫెయిల్యూర్ ఆశించలేదు.. క్షమించండి

## ప్రేక్షకులకు మణిరత్నం వినతి

భారీ అంచనాల మధ్య థియేటర్లలో అడుగుపెట్టిన అనేక పాన్ ఇండియా సినిమాలు, బాక్సాఫీస్ వద్ద చతికిలపడిన విషయం తెలిసిందే. వాటిలో అత్యంత విఫలమైన సినిమాగా కమల్ హాసన్, మణిరత్నం కాంబినేషన్‌లో వచ్చిన 'థగ్ లైఫ్' నిలిచింది. సుమారు రూ.200 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ సినిమా, బాక్సాఫీస్ వద్ద కేవలం పదుల కోట్ల వసూళ్లకే పరిమితమైంది. ఈ ఫెయిల్యూర్‌తో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు కలిపి రూ.150 కోట్లకు పైగా నష్టాలను ఎదుర్కొన్నారు. ఈ మూవీ జూన్ 5న ప్రపంచ వ్యాప్తంగా 4917 స్క్రీన్లలో విడుదల అయ్యింది. కమల్ హాసన్ అభిమానుల్లో భారీ హైప్ ఉన్నప్పటికీ, మొదటి రోజు వసూళ్లు కేవలం రూ.15.5 కోట్లు మాత్రమే వసూలు అయ్యాయి. ఇక కమల్ హాసన్ తన 70 ఏళ్ల వయసులోనూ శక్తివేల్ పాత్రలో అద్భుతంగా నటించారని విమర్శకులు ప్రశంసించాగా. శింబు కూడా యాక్టింగ్‌లో అస్సలు తగ్గలేదు. కానీ అతని పాత్రకు స్క్రీన్ టైమ్, డెప్త్ లేకపోవడంతో పూర్తిగా ప్రభావం చూపలేకపోయాడు.  ఏ.ఆర్. రెహమాన్ మ్యూజిక్, రవి కె. చంద్రన్ సినిమాటోగ్రఫీ, శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వంటి టెక్నికల్ యాస్పెక్ట్స్ ఉన్నా, స్టోరీలో బలం లేకపోవడం వాటన్నింటినీ వెనక్కి నెట్టింది.  ఆరు రోజుల్లో సగానికి పైగా స్క్రీన్స్ తగ్గిపోయాయి.  థియేటర్లలో ఈ సినిమా ఎనిమిది వారాలు ఆడాలని ప్లాన్ చేసినప్పటికీ, నాలుగు వారాల్లోనే ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజ్ కాబోతుంది. ముఖ్యంగా కర్ణాటకలో రిలీజ్ అవ్వకపోవడం మరో మైనస్.  అలా మొత్తంగా 'థగ్ లైఫ్' బాక్సాఫీస్ ఫెయిల్యూర్ నిర్మాతలకు రూ.150 కోట్లకు పైగా నష్టాన్ని మిగిల్చింది. తన దర్శకత్వంలో వచ్చిన 'థగ్ లైఫ్'ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక పోయిందని దర్శకుడు మణిరత్నం ఆవేదన చెందారు. ఈ విషయంలో ఆడియన్స్‌కు క్షమాపణలు చెప్పారు. ప్రేక్షకులు మరో క్లాసిక్‌ను ఆశించారని అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో 'థగ్ లైఫ్' మూవీ ఫెయిల్యూర్‌పై స్పందించారు. 'మా ఇద్దరి నుంచి మరో 'నాయకుడు'ను ఆశించిన వారికి నేను చెప్పగలిగేది ఒక్కటే. మమ్మల్ని క్షమించండి. ఆ సినిమా కంటే తక్కువ దాన్ని చేయడం మా ఉద్దేశం కాదు. అలాంటి ఆలోచన మాకెప్పుడూ లేదు. అలా ఎలా చేయాలనుకుంటాం. మేం పూర్తిగా భిన్నమైనదాన్ని అందించాలనుకున్నాం. ఎక్కువ అంచనా వేయడంతో మేం అనుకోని ఫలితాన్ని అందుకున్నాం. మేము అందించిన దానికంటే ఆడియన్స్ భిన్నంగా కోరుకున్నారని అర్థం చేసుకున్నా' అని మణిరత్నం అన్నారు. వీరిద్దరి కాంబినేషన్‌లో వచ్చిన 'నాయకుడు' అప్పట్లో సంచలనం సృష్టించింది. దాదాపు 37 ఏళ్ల తర్వాత వీరిద్దరి కాంబోలో తెరకెక్కిన చిత్రమే 'థగ్ లైఫ్'. దీంతో ఈ సినిమాపై ప్రేక్షకులు భారీ అంచనాలు పెట్టుకున్నారు.



# దేవిశ్రీప్రసాద్ వ్యాఖ్యల దుమారం



టాలీవుడ్‌లో ఉన్నది ఉన్నట్లు బయటకు మాట్లాడే వ్యక్తుల్లో సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ ఒకరు. తన వర్క్ గురించి, లేదా సినిమాకి సంబంధించిన ఏదైనా విషయంలో. దర్శక నిర్మాతలు మాట్లాడిన మాటలు నచ్చకపోతే.. సినిమా వేదికపైనే వారికి నిరభ్యంతరంగా సమాధానమిస్తాడు. అలాంటి దేవిశ్రీప్రసాద్ తాజాగా రెమ్యూనరేషన్ గురించి చేసిన హాట్ టాపిక్ గా మారాయి. జూన్ 20న విడుదలైన 'కుబేర' మూవీ మంచి కలెక్షన్లు సాధించగా, ఈ సందర్భంగా జరిగిన సక్సెస్ మీట్ లో చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఈవెంట్‌లో దేవిశ్రీ ప్రసాద్ చేసిన కామెంట్లు విపరీతంగా వైరల్ అవుతున్నాయి. 'కుబేర నిర్మాత సునీల్ నారంగ్ గారు నా రెమ్యూనరేషన్ పూర్తిగా సినిమా విడుదలకు ముందే క్లియర్ చేశారు. సినిమా బ్లాక్ బస్టర్ అయింది. టైం కి పేమెంట్ కూడా వచ్చేసింది. మ్యూజిక్ బాగుందని పొగిడారు కూడా. అంతకంటే ఇంకేం కావాలి?' అని ఆనందం వ్యక్తం చేశారు. ఇకపోతే 'పేమెంట్ ఇస్తానని బాకీ పెట్టడం కంటే, మాట్లాడతానని బాకీ పెట్టడం మంచిదే' అని వ్యాఖ్యానించారు. ఇక ఈ మాటలు వినగానే అందరికీ అనుమానాలు మొదలయ్యాయి. పేమెంట్ బాకీ పెట్టిన వారు ఎవరు? ఆయన మాటలు పరోక్షంగా మైత్రి మూవీ మేకర్స్ గురించా.. అనే చర్చ మొదలైంది. ఎందుకంటే 'పుష్ప 2' సమయంలో దేవిశ్రీ,మైత్రి మధ్య కొంత దూరం ఏర్పడినట్లు టాక్ వినిపించింది. ఆ నేపథ్యంలో ఇప్పుడు ఆ÷ూఖ చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా అల్లు అర్జున్-సుకుమార్ టీమ్‌కి సంకేతంగా అనిపిస్తున్నాయి. అయితే, ఆయన స్పష్టంగా ఎవరి పేరు చెప్పలేదు. కానీ టాలీవుడ్ వర్గాల్లో మాత్రం ఈ కామెంట్స్ ఊపందుకున్నాయి.

# ఓటిటికి నేను సిద్ధమే

## నాగ్ నాకు స్ఫూర్తి  అంటూ చిరు కామెంట్స్

తాను కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమేనంటూ అగ్ర కథానాయకుడు చిరంజీవి సంచలన ప్రకటన చేశారు. తాజాగా జరిగిన 'కుబేర' సక్సెస్ మీట్‌లో తన స్పీచ్‌తో అందరినీ ఉత్సాహపరిచిన ఆయన నాగార్జునపై ప్రశంసల వర్షం కురిపించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. నాగ్ తనకు ఎన్నో విషయాల్లో స్ఫూర్తిన్నిస్తుంటారని చెప్పారు. 'నాగార్జున  ఎన్నో విషయాల్లో నాలో స్ఫూర్తినింపుతుంటారు. ఆరోగ్యం, నడవడిక, ఆలోచనలు, స్థితప్రజ్ఞత.. ఇలా ఎన్నో విషయాలు ఆయనలో నాకు నచ్చుతాయి. ఏం జరిగినా ఎంతో ప్రశాంతంగా ఉంటాడు. నేను కూడా భవిష్యత్తులో ఏమైనా అవసరం వచ్చి ఓటీటీలో సినిమాలు చేయాల్సి వచ్చినా రెడీ.. దానికి ఇప్పటినుంచే మానసికంగా సిద్ధంగా ఉండాలి. ఈ విషయంలోనూ నాగార్జున తీసుకున్న నిర్ణయం నాకు స్ఫూర్తి. ఓకే అన్నాను కదా అని రేపు ఉదయాన్నే స్క్రిప్ట్‌లు తీసుకొని వచ్చేయకండి' అంటూ సరదాగా చెప్పారు చిరంజీవి. ప్రస్తుతం ఈ కామెంట్స్ వైరల్‌గా మారాయి. త్వరలోనే ఆయన్ను ఓటీటీలో కూడా చూడొచ్చని అభిమానులు భావిస్తున్నారు. ఇప్పటికే సీనియర్ హీరోలంతా ఏదోరకంగా ఓటీటీ ప్రేక్షకులకు దగ్గరైన విషయం తెలిసిందే. పలు కార్యక్రమాలకు బాలకృష్ణ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తూ ఆకట్టుకుంటున్నారు. వెంకటేశ్ 'రానా నాయుడు'తో అలరించారు. ఇక చిరు కూడా ఓటీటీలోకి ఎంట్రీ ఇస్తున్నారని గతేడాది వార్తలు వచ్చాయి. ఓటీటీలో తెరకెక్కే ప్రాజెక్ట్‌లకు కథే బలం. అందుకే బలమైన కథ కోసం వెతుకుతున్నారని.. కొంతమంది రచయితలకు చిరంజీవి తన వయసుకు తగిన బలమైన కథ రాయాలని సూచించినట్లు కూడా అప్పట్లో వార్తలు వచ్చాయి. తాజాగా ఈ ఓటీటీ కామెంట్స్‌పై మరోసారి ఈ విషయం తెర పైకి వచ్చింది.





Printed, Published and Owned by **K. SUDHAKAR,** and Printed at Sunday Printing Press, 3-4297, SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006. and Published from 8-4-25, 2-32/1, MUTHANNAPET, BEJJANKI , DACHARAM, SIDDIPET, TELANGANA - 505528, Telangana State. Editor: **SUDHAKAR. RNI NO : TGTEL/25/A0100** Email: netisakshinews@gmail.com. Phone No: 9119949944, 966605221

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



మంగళవారం
24 జూన్ 2025

## విద్యుత్ ప్రమాద బాధితులకు పరిహారం



**నేటి సాక్షి,వేమనపల్లి :**మండలంలోని మంగేనపల్లి గ్రామానికి చెందిన వెనగంటి చిన్నన్న,జెదాం రాములు,హరీష్,కమల చెందిన గేదెలు ఆరు నెలల క్రితం విద్యుత్ ప్రమాదంలో మృతి చెందగా ప్రభుత్వం నుండి మంజూరైన ఒక్కొక్కరికి 40 వేల చొప్పున రూ. 1లక్ష 60వేలు చెక్కులను మాజీ జడ్పీటీసీ ఆర్.సంతోష్ కుమార్, ఏఈ దీక్షిత్, సబ్ ఇంజనీర్ ఆకాష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ సాబీర్ అలీ తో కలసి పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పిస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరు సమ్మయ్య మాదిగ, మాజీ సర్పంచ్ గాలి మధు తదితరులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన గీతా



**నేటి సాక్షి - జగిత్యాల (సారంగాపూర్) ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ ఎస్సై గా బదిలీపై వచ్చిన పాకాల గీతా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇటీవల జగిత్యాల జిల్లాలో 8మంది ఎస్సై లు బదిలీ కాగా జగిత్యాల- 2 ఎస్సైగా విధులు నిర్వహించిన పి. గీతారెడ్డి సారంగాపూర్ కు బదిలీ అయ్యారు.ఈ క్రమంలో ఆమె బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్సై గీతా మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడుతానన్నారు. అసాంఘిక కార్యకలాపాలను అరికడు తానని చెప్పారు. యువత చెడు అలవాట్లకు పోయి బంగారు భవిష్యత్తును పాడుచేసుకోవద్దని ఎస్సై గీతా సూచించారు.

## పాఠశాలలో చేతబడుల కలకలం

**పోకిరిల పనేనా అనే కోణంలో దర్యాప్తు...?**



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :**జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రంగాధముని పల్లి ప్రభుత్వ పాఠశాలలో చేతబడులు చేసారంటూ గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రహదారిని అనుకోని ఉండటంతో గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి ఈ ఘటనకు పాల్పడినట్లు స్థానికులు తెలిపారు. పసుపు, కుంకుమలతో ముగ్గు వేసి రక్తపు మరకలు సైతం ఉండటంలో ఒక్కసారిగా గ్రామస్తులు కంగుతిన్నారు. గతంలో సైతం పాఠశాలలో కిటికీలు లేకపోవడంతో తరచుగా పోకిరిలు అడ్డా వేస్తూ అసంగిక కార్యకలాపాలు చేస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు పలుమార్లు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కవైపు మూఢ నమ్మకలపై అవగాహనా కల్పించే పాఠశాలలోనే ఇలాంటి ఘటనలు జరగడం పట్ల గ్రామస్తులలో భయం నెలకొందని ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని కోరుతున్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటుసభ్యులు




**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** విజయవాడ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు చూడ చైర్పర్సన్ కటారి హేమలత , చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ,చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోలు తదితరులు పాల్గొన్నారు

## మిషన్ భగీరథ నీటి సరఫరా నిలిపివేత



**నేటి సాక్షి, మెట్ పల్లి :** మెట్ పల్లి మండలం వెంకట్రావు పేట శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీక్ కావడం వాళ్ల నీటి సరఫరా నిలిపి వేస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సోమవారం మోహన్ తెలిపారు.ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ వెంకట్రావుపేట శివారులో మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజ్ అయినందున పైప్ లైన్ మరమ్మత్తు దృష్ట్యా మంగళవారం, బుధవారం రెండు రోజులు నీటి సరఫరా చేయబడదు కావున ప్రజలు తమ వద్ద ఉన్న నీటిని పొదుపుగా వాడుకోగలరు అని కమిషనర్ కోరారు.

# అంబేద్కర్ విగ్రహ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**నేటి సాక్షి ప్రతినిధి గద్వాల్ : ( రమేష్ ) :**సోమవారం గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం పరిధిలోని పాల్వాయి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు భూమి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ఎమ్మెల్యే గారు డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు కొరకు భూమి పూజ చేసి పనులను ప్రారంభించడం జరిగింది

**ఎమ్మెల్యే మాట్లాడుతూ..**

భారత రాజ్యాంగం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. నేటి యువత అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్,జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, జిల్లా సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, PACS ఛైర్మన్ తిమ్మారెడ్డి, మాజీ ఎంపీపీ రాజారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ శివరాం రెడ్డి నాయకులు



సీతారాం రెడ్డి, అజయ్, వెంకటన్న, కురుమన్న, జీవన్ రెడ్డి, ఎల్లప్ప, రంజిత్ ,మహేష్ వీరేష్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల నివారణ అవగాహన సమావేశం

**నేటి సాక్షి.కొడిమ్యాల 23. జూన్ :** కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం.మాదక ద్రవ్యాల నివారణ అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె. వేణు విద్యార్థుల ఉద్దేశించి మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వలన వచ్చే అనారోగ్య సమస్యలను వివరించారు. కళాశాల ఆంటీ డ్రగ్ కమిటీ సభ్యుడు బండ్ల భాస్కర్ మాట్లాడుతూ డ్రగ్స్ మరియు మద్యం తాగడం అనేది ఒక వ్యసనంగా మారడం అనేది జబ్బు లాంటిదని దానికి విద్యార్థులు దూరంగా ఉండాలని తెలిపారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి మాట్లాడుతూ విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారాన్ని పోలీసులకు, కళాశాల అధ్యాపకులకు తెలియజేసి సమాజంలో డ్రగ్స్ అరికట్టడంలో ముందుండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.




# విశాఖపట్నంలో జీవీఎంసీ సచివాలయ ఉద్యోగుల నిరసన ఉద్ధృతం

**200 వినతి పత్రాలు సమర్పించినా పరిష్కారం లేకపోవడం తో :విశాఖపట్నంలో జీవీఎంసీ సచివాలయ ఉద్యోగుల నిరసన ఉద్ధృతం**

**నేటి సాక్షి.విశాఖపట్నం :** జీవీఎంసీ కార్యాలయం వద్ద సచివాలయ ఉద్యోగులు సోమవారం (జూన్ 23, 2025) తమ నిరసనను ఉద్ధృతం చేశారు. ఇప్పటి వరకు సుమారు 200 సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ తమ సమస్యలు పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. బదిలీలు, ప్రమోషన్లు, ఉద్యోగుల భవిష్యత్తుపై స్పష్టత, సర్వీస్ రూల్స్, నోషనల్ ఇంక్రిమెంట్ల చెల్లింపు తదితర డిమాండ్లను ఈ సందర్భంగా మరోసారి ప్రభుత్వానికి విన్నవించారు. ప్రధాన డిమాండ్లు ఇవే:లి సమాన సర్వీస్ రూల్స్: సచివాలయం సెక్రటరీలు అందరికీ ఒకే రకమైన, సరైన సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.లి రేషనలైజేషన్ తర్వాత విధులపై స్పష్టత: రేషనలైజేషన్ ప్రక్రియ పూర్తయిన తర్వాత మిగిలిన సచివాలయ సిబ్బందికి ఎటువంటి విధులు కేటాయిస్తారనే దానిపై స్పష్టత ఇవ్వాలని కోరారు. తమ భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని తొలగించాలని విజ్ఞప్తి చేశారు.ప్రమోషన్ల తర్వాతే బదిలీలు: ఇప్పటికే ఐదు సంవత్సరాల ఏడు నెలల కాలపరిమితి ఒకే చోట, ఎటువంటి ప్రమోషన్లు లేకుండా ముగిసిందని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు ప్రమోషన్లు ఇవ్వకుండా బదిలీ చేస్తే, మరో ఐదేళ్ల పాటు ప్రమోషన్ల కోసం ఎదురు చూడాల్సి వస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. అందుకే "ప్రమోషన్స్ ఫస్ట్, ట్రాన్స్‌ఫర్స్ నెక్స్ట్" అనే నినాదంతో ముందుకు వచ్చారు నోషనల్ ఇంక్రిమెంట్లు, అరియర్స్ చెల్లింపు: నోషనల్ ఇంక్రిమెంట్లు, తొమ్మిది నెలల అరియర్స్‌ను పూర్తిగా చెల్లించిన తర్వాతే బదిలీలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు. సరైన ప్రమోషన్ ఛానల్: అన్ని కేటగిరీల సచివాలయ సెక్రటరీలకు సరైన ప్రమోషన్ ఛానల్‌ను కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధిక పని



భారం, తక్కువ జీతం: సచివాలయ సెక్రటరీల క్యాడర్ తక్కువ అయినప్పటికీ, అధికారుల ఒత్తిడి మాత్రం అధికంగా ఉంటుందని ఉద్యోగులు వాపోయారు. "ఇచ్చేది 30,000 జీతం, పని చెప్పేది 30 మందా?" అంటూ కన్నీటి పర్యంతమయ్యారు. జీ.ఓ నంబర్ 5 సవరణ: జీ.ఓ నంబర్ 5ను సవరించాలని ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరారు. సీనియారిటీ ఆధారిత ప్రమోషన్లు: సీనియారిటీ, రోస్టర్ జాబితా ప్రకారం ప్రమోషన్లు కల్పించిన తర్వాతే బదిలీలు చేపట్టాలని కోరారు. అధికారాల వికేంద్రీకరణ: సెలవుల మంజూరుకు కేవలం కమిషనర్ మాత్రమే అధికారిగా ఉండటంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పని అప్పగించడానికి అందరూ అధికారులు అయినప్పుడు, సెలవులకు మాత్రం ఒకరే అధికారి కావాలా అని ప్రశ్నించారు. గ్రామ/వార్డు స్థాయి ఉద్యోగులకు మండల స్థాయి నిబంధనలు: గ్రామ/వార్డు స్థాయి ఉద్యోగులకు మండల స్థాయి నిబంధనలు వర్తింపజేయడం ఎంతవరకు న్యాయమని నిరసనకారులు ప్రశ్నించారు. ఇప్పటి వరకు 200 సార్లు వినతి పత్రాలు సమర్పించినప్పటికీ తమకు న్యాయం జరగలేదని ఉద్యోగులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ నిరసనతోనైనా తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి, తక్షణ పరిష్కారం లభిస్తుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరి ప్రభుత్వం ఈ డిమాండ్లపై ఎలా స్పందిస్తుందో వేచి చూడాలి.

# కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- **స్థానిక సంస్థలు దగ్గర పడుతున్న సందర్భంగా.. నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు రంగం సిద్ధం**
- **రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పటి పాండు రంగారెడ్డి**

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** ఎఐసిసి ఆదేశం మేరకు కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గంలో అడుగులు ముందుకు వేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల అనంతరం డీసీసీ అధ్యక్ష పదవి మినహాయించి మిగిలిన కమిటీలన్ని దాదాపుగా రద్దు అయ్యాయి. పార్టీ కార్యక్రమాలను, అభివృద్ధి పనులను ప్రజల్లోకి మరింతగా తీసుకువెళ్లి.. పార్టీని మరింత బలోపేతం చేయాలన్న పిసిసి ఆదేశం మేరకు, పార్టీ సంస్థాగత ఎన్నికల పరివేక్షకుల సూచనలతో మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ కె.ఎల్.అర్ సమన్వయంతో నియోజకవర్గంలో కమిటీల ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధం అవుతోంది. అందులో బాగంగా నేడు రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి, పార్టీ కంస్టర్ కన్వీనర్ కంబాల పల్లి మదన్ పాల్ రెడ్డి,కోఆర్డినేటర్ యుగంధర్ గౌడ్, సభ్యులు బండ వేణుగోపాల్, యాదయ్య ముదిరాజ్,జాపాల బలరామ్,



శ్రీనివాస్ కురుమ,జ్ఞానేశ్వర్ చారీ, ఏకుల మహేందర్ తదితరులు మహేశ్వరం మండలంలోని పోరండ్ల, కోళ్ళపడుకల్, లిల్లిపూర్, గట్టుపల్లి, పడుమటి తండ గ్రామలలో స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలసి గ్రామాలలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలకు వున్న అవగా హనను స్థానిక కాంగ్రెస్ నాయకులతో అడిగి తెలుసుకున్నారు. .

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
24 జూన్ 2025



# పోలీసులపై మాజీ మంత్రి వ్యాఖ్యలు దురదృష్టకరం

## వై. గోపిరెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు, తెలంగాణ పోలీసు అధికారుల సంఘం

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా.. రాజారాం పల్లిలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమావేశంలో చేసిన అసంబద్ధ వ్యాఖ్యలను ఖండిస్తున్నామని తెలంగాణ పోలీసుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వై.గోపి రెడ్డి అన్నారు. "లంచం తీసుకోకుంటే పోలీసులకు నడవదు అని, పోలీసులేమీ శుద్ధపూసలు కాదని.. తెల్లారి లేస్తే బల్లకింద చెయ్యి పెట్టకుండా వారికి నడవదని..మనం వాళ్లకు భయపడాల్నా.. వాళ్ళు మనకు భయ పడాల్నా తేల్తది అని.. సమాజంలో జరుగుతున్న దందాలపై మా నాయకులు దృష్టి పెడితే ఒక్క పోలీసూ విధుల్లో ఉండరు.."అని బెదిరింపు ధోరణిలో మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని గోపిరెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణ పోలీస్ అంకితభావంతో పనిచేస్తుంది**

దందాలను అరికట్టడంలో.. అవినీతిని కట్టడిచేయడంలో.. శాంతి భద్రతలను కాపాడడంలో తెలంగాణ పోలీసు అంకిత భావంతో పనిచేస్తుందన్నారు. ఆ క్రమంలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను తృణప్రాయంగా అర్పించారని గుర్తుచేశారు. తమ వ్యక్తిగత జీవితాలను త్యాగం చేశారని.. ప్రజలకు అండగా నిలబడడంలో పోలీసు వ్యవస్థ ఎన్నడూ వెనకడుగు వేయదని చెప్పారు.అదే సమయంలో ఎవరి బెదిరింపులకూ పోలీసు వ్యవస్థ భయపడదని గుర్తుంచుకోవాలన్నారు.

**మీ ప్రభుత్వంలో పనిచేసిన పోలీసులమే కదా!**

భారత దేశంలోనే అత్యంత సమర్థులైన పోలీసులు అని మీరే చెప్పారు కదా.! మీ అధికారం పోగానే పోలీసులను అవినీతి పరులుగా ముద్రలు వేయడం సబబేనా? అని గోపిరెడ్డి ప్రశ్నించారు.ఈ వ్యాఖ్యలు మీ రెండు నాల్కల ధోరణిని బయటపెడుతున్నాయని స్పష్టం చేశారు. మొత్తం పోలీసులను తప్పు పడుతున్న మీ ప్రజాస్వామిక ఆలోచనలను అనుమానించాల్సి వస్తుందని.. పోలీసులపై, వారి కుటుంబ సంభ్యులపై మీరు వేసిన ముద్ర అమానవీయమైనదని పేర్కొన్నారు.

**డౌటుంటే.. కంప్లైంట్ చేయండి**

అవినీతి పరులు ఎవరైనా ఉంటే మీరు నిరభ్యంతరంగా ఫిర్యాదు చేయవచ్చన్నారు. అంతేగానీ... మీ అవకాశవాద రాజకీయాలకు పోలీసులను బాధ్యులను చేయవద్దని, మీ వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలని గోపిరెడ్డి ఈ సందర్భంగా హెచ్చరించారు.!

# స్వార్థంకోసం మర్యాద రాఘవేందర్ రెడ్డి పార్టీ మార్పు

## కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు సమత ప్రకాష్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమతా ప్రకాష్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలు పెట్టి మహేశ్వరం గడ్డపై. పేదింటివాడి కళ నిజం కావాలని ఇందిరమ్మ రాజ్యంలో పేదవాడికి ఇల్లు నిర్మించాలని ఒక దృఢ సంకల్పంతో ముందుకెళ్లడం జరుగుతుంది అలాగే దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రభుత్వం రేషన్ షాపులలో పేదలకు సన్న బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది మరియు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు ని సరఫరా చేయడం జరుగుతుంది ముఖ్యంగా అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలను దృష్టిలో పెట్టుకుని ఆర్టీసీ బస్సులో ఫ్రీగా ప్రయాణం చేసే అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ కల్పించింది ఇన్ని మంచి పథకాలు చేస్తున్నప్పటికీ కాంగ్రెస్ పార్టీలో నుండి రాఘవేందర్ రెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి ఆధ్వర్యంలో.. తన అనుచరులతో టిఆర్ఎస్ కండువా కప్పుకోవడం సిగ్గుచేటు అంటూ ఘాటుగా విమర్శలు చేశారు కాంగ్రెస్ పార్టీని వీడి బీఆర్ఎస్ పార్టీలో చేరడం పై మహిళా అధ్యక్షురాలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ అనేది ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి ఉంటుంది కానీ ఇక్కడ అక్రమాలకు దౌర్జన్యాలకు ఎటువంటి స్థానం ఉండదని తెలుసుకున్న మర్యాద రాఘవేందర్ రెడ్డి ఎక్కడైతే కేరాఫ్ అడ్రస్ గా.. అక్రమాలకు అడ్డగా.. చెప్పుకుంటారో.. ఆ పార్టీలోకి వెళ్లడం సిగ్గుచేటు అని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పైన ప్రజలకు ఉన్న నమ్మకాన్ని తప్పు దోహ పట్టించడం కోసమే.. ఈ యొక్క ప్రయత్నాలు చేసినట్లుగా.. తెలియజేస్తూ తగిన బుద్ధి ప్రజలే చెప్తారని మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సమత ప్రకాష్ తెలియజేశారు



# ప్రతీ గడపకు కాంగ్రెస్ సంక్షేమ పథకాలు : కెఎల్ఆర్

- మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లకు 480 ఇన్ఛార్జులు నియామకం.
- నియామక పత్రాలు అందించిన అబ్జర్వర్ ధారాసింగ్

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** గ్రామీణ స్థాయిలో పని చేసే కార్యకర్తలు, నాయకులకు ఎప్పుడూ గౌరవం ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గం అబ్జర్వర్ ధారాసింగ్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలో 48 క్లాస్టర్లల్లో 480మంది ఇన్చార్జిలు, బూత్ స్థాయిలో పదిమంది కో-ఆర్డినేటర్స్ ను కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో నియమించారు.ఈ సందర్భంగా ధారాసింగ్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు ఇన్చార్జిలు, కో-ఆర్డినేటర్స్ వ్యవస్థలు దోహదపడతాయని అన్నారు.ప్రతీబూత్, గ్రామం, డివిజన్, వార్డుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి సర్కార్



అమలు చేస్తున్న సంక్షేమాన్ని ప్రతీ గడపకు తీసుకెళ్లాలని ధారాసింగ్ అన్నారు. పార్టీ కో- ఆర్డినేటర్స్, ఇన్ఛార్జులకు ఈ సందర్భంగా కేఎల్ఆర్ కాంగ్రెస్ కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వలన కలుగు అనర్థాలపై అవగాహన

## రాబోవు రోజుల్లో మాధకద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** డ్రగ్స్ నిర్మూలన కోసం జరుగుతున్న పోరాటంలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యమై డ్రగ్స్ మహమ్మరిని నిర్మూలించి భావితరాలకు మంచి భవిష్యత్ అందించాలని ఒక మంచి ఉదేశ్యంతో జిల్లా లో ఉన్న విద్యాసంస్థలలో ఉన్న విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. అందులో భాగంగా సోమవారం స్థానిక జిల్లా కేంద్రంలో గల మానస స్కూల్ లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి జిల్లా ఎస్పి అశోక్ కుమార్ ముఖ్య అతిదిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని,రాబోవు రోజుల్లో మాదక ద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని,నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్పీ సూచించారు.డ్రగ్స్ వాడడం అనేది వారి శారీరక మరియు మానసిక ఆరోగ్యాన్ని అనేక విధాలుగా పాడుచేస్తుందని ప్రతి ఒక్కరికి గుర్తు చేశారు.మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ కృషి చేస్తోందని అందులో బాగంగా విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. మత్తుకు బానిస అవడానికీ అనేక కారణాలు ఉన్నాయి. అధిక ఒత్తిడి నియంత్రణ



కోసం మత్తు పదార్థాలను తీసుకోవద్దు అని, సన్నిహితుల ఒత్తిడితో చెడు మార్గాల వైపు అడుగు వెయ్యరాదు అన్నరు. డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేయడంతో పాటు భవిష్యత్ లేకుండా చేస్తుందనే విషయాన్ని విద్యార్థులు గ్రహించి అలాంటి చెడు అలవాట్లకు ఆకర్షితులవ్వద్దని విజ్ఞప్తి చేశారు. మత్తు పదార్థాలను అరికట్టేందుకు య-ువత..విద్యార్థులు అంతా యాంటీ డ్రగ్స్ కమిటీలలో సభ్యులుగా చేరి యాంటీ డ్రగ్స్ సోల్జర్ గా సహకరించాలని పేర్కొన్మారు.ఈరోజు ఇక్కడ తెలుసుకున్న విషయాలను స్నేహితులకు, బంధువులకు తెలియజేసి డ్రగ్స్ నివారణలో తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. అదేవిధంగా ఉపాధ్యాయులు విద్యార్థుల యొక్క ప్రవర్తనను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఎలాంటి చెడు అలవాట్లకు బానిసలు కాకుండా గమనిస్తూ ఉండాలని సూచించారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయిస్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. అననంతరం మాదాక ద్రవ్యల వినియోగం వల్ల కలిగే అనర్థలపై విద్యార్థులను ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

**మేము డ్రగ్స్ తీసుకోం**

బంధుమిత్రులు ,చుట్టుపక్కల వారు ,స్నేహితులు మాధకద్రవ్యాలకు అలవాటు పడకుండా వారిని చూసుకునే బాధ్యత మాదే అని డ్రగ్స్ వల్ల కలిగే అనార్థాల గురించి వారికి వివరిస్తాం " అని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమం లో డిఎస్పి రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, ట్రాఫిక్ ఎస్.ఐ మల్లేశం మరియు డైరెక్టర్ శ్రీధర్ రావు,స్కూల్ ప్రిన్సిపల్ రజిత, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బీరప్ప గడ్డ రేషన్ షాప్ ఆకస్మిక తనిఖీచేసిన ఎమ్మెల్యే బండారి



**నేటి సాక్షి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి :** ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి చిల్కానగర్ డివిజన్లోని బీరప్ప గడ్డ, బీరప్ప ఆలయం ఎదురుగా ఉన్న జాతీయ ఉత్పత్తి పౌరసరఫరాల పంపిణీ కేంద్రం షాప్ నంబర్ 3302007 షాప్ ని ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. అనంతరం అక్కడ ఉన్న లబ్ధిదారులతో మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా వచ్చే సన్నబియ్యం సక్రమంగా సరఫరా చేస్తున్నారా లేదా అన్న విషయాన్ని తెలుసుకోవడం జరిగింది. రేషన్ షాప్ లో ఉన్న సన్న బియ్యాన్ని పరిశీలించారు, రేషన్ షాప్ ఓనర్ కి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టాలని నిర్ణీత సమయంలో సన్న బియ్యం పంపిణీ జరగాలని ఆదేశించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, బంటి గౌడ్, గౌరిగి మల్లేష్ , కొండ్రు హనుమంతు, నిరంజన్, రామ్ రెడ్డి , ఐలేష్ యాదవ్, బర్ల కృష్ణ, మొదలగువారు పాల్గొన్నారు.

# ముఖర్జీ బలిదాన్ దివస్ చిత్రపటానికి నివాళులు



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు చెవుల మధ్య శేఖర్ ఆధ్వర్యంలో శ్యామ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల లేసి నివాళులర్పించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కట్ట మహేష్ సింహాచలం సత్యం ముసలి కొమురయ్య మండల ఉపాధ్యక్షులు. కట్ట క్రాంతి, మండల ప్రధాన కార్యదర్శులు. లక్కాకుల వెంకటేష్ దూస ప్రశాంత్ ముత్యాల స్వామి మండల కార్యదర్శిలు. సిద్దుల రాజేష్, మండల కోశాధికారి. భీమ జలపతి పట్టణ అధ్యక్షులు. సంగం కళ్యాణ్ దళిత మోర్చా అధ్యక్షులు. గుంటుకుల జగదీష్ యువ మోర్చా అధ్యక్షులు. మారం గణేష్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు. వనపర్తి రాజేందర్ మండల ఐటీసీలు కన్వీనర్. ఎదలాపురం సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

# 2వ రాష్ట్ర మహాసభలు విజయవంతం చేయండి

## డిహెచ్పిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్.



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల పట్టణ కేంద్రంలో సోమవారం దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాల భూమేశ్వర్ ఆధ్వర్యంలో 2 వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భువనేశ్వర్ మాట్లాడుతూ... దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జులై 7, 8 న వరంగల్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని భూమేశ్వర్ పిలుపునిచ్చారు. అనంతరం సభకు 2వ మహాసభల కరపత్రం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు మోనుగురు హన్మంత్, ఆరెల్లి జీవన్, దువాస లక్ష్మీనారాయణ, , మోతే గంగ భవాని, బుధవ్వ, జువ్వ అనురాధ, కొండా రాజయ్య, ప్రభాకర్, గంగానార్సయ్య, ప్రవీణ్, లావణ్య, లక్ష్మి. స్వప్న, ప్రజా నాట్యమండలి అధ్యక్షులు బొల్లె లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు, ప్రజలకు అన్ని రంగాల్లో భరోసా



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో రైతులకు ప్రజలకు ఎలాంటి కష్టాలు లేకుండా అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని యకిన్ పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో భాజపా నాయకులు పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ ప్రధాన కార్యదర్శి ఎర్ర రాజేందర్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో భాగంగా ప్రధానమంత్రి రైతులకు అందించే సంక్షేమ పథకాల గురించి భాజపా పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు సుదవేణి మహేష్ రాష్ట్ర భాజపా సీనియర్ నాయకులు ఇందూరి సత్యం అనేక సంక్షేమ పథకాలు రైతులకు ఎరువులపై అందించే సబ్సిడీ కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రైతులకు ఎన్ని రకాల మేలు జరుగుతుందో స్పష్టంగా వివరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఉరుమడ్ల చరణ్, గిన్నెల శ్రీకాంత్, జాగిలం శంకర్, కొడిపల్లి అనిల్, కచ్చూ రమేష్, సంపతి మల్లేశం, శనిగారపు గంగాధర్, ఎల్లా రాజేష్, మామిడి మల్లారెడ్డి, కచ్చు మల్లన్న, నరేందర్, భారతీయ జనతా పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** భారతీయ జనసంఘ్ వ్యవస్థాపకులు డాక్టర్ శ్రీ శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి (బలిదాన్ దివస్) సందర్భంగా సోమవారం ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించిన కోరుట్ల పట్టణ 22వార్డ్ తాజా మాజీ బిజెపి కౌన్సిలర్ మడవేని నరేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి చెట్లపెల్లి సాగర్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు సాడిగే మహేష్, బీజేవైఎం ఉపాధ్యక్షులు ధమ్మా సంతోష్, రాగంశెట్టి సాయి, కంఠం శ్రీను తదితర నాయకులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల నిర్మూలనపై అవగాహన ర్యాలీ



**నేటి సాక్షి,వేమనపల్లి :** నీల్వాయి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శనివారం మాదకద్రవ్యాల నిర్మూలలపై అవగాహన ర్యాలీ నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించినట్లు జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు తెలిపారు.సిపి ఆదేశాల మేరకు పలు గ్రామాలలో మాదకద్రగాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. సోమవారం నీల్వాయి జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. ప్లాంటేషన్ ప్రోగ్రాం నిర్వహించి 200మొక్కలు నాటారు. గంజాయి, గుట్కా, మట్కా, మద్యంకు బానిసలై జీవితాలను నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎస్సై శ్యామ్ పటేల్,నీల్వాయి కాంప్లెక్స్ హెచ్ఎం గిరిధర్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు డాక్టర్ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు

## పలువురిని పరామర్శించిన సురభి నవీన్



**నేటి సాక్షి, కోరుట్ల టౌన్ (గణేష్ గొల్లపల్లి) :** బీజేపీ సీనియర్ నాయకులు, సీనియర్ అడ్వకేట్ CH మదన్ మోహన్ తల్లి కొద్ది రోజుల క్రితం మరణించడంతో సోమవారం జగిత్యాలలోని వారి నివాసానికి వెళ్లి వారిని, వారి కుటుంబ సభ్యులను, మరియు కోరుట్ల మండలం జోగిన్ పల్లి గ్రామం బీజేపీ సీనియర్ నాయకులు మధు గౌడ్ మాతృమూర్తి కొద్దిరోజుల క్రితం మరణించడంతో జోగిన్ పల్లి గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి వారిని వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ వారితోపాటు బీజేపీ, BJYM నాయకులు కార్యకర్తలు అభిమానులు పరామర్శించారు.

## నిజామాబాద్ లో కోరుట్ల బిజెపి నేతలు



**నేటి సాక్షి - కోరుట్ల :** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఈనెల 29 న నిజామాబాద్ లో జరగనున్న 'కిసాన్ మహెూత్సవ సభ'కు ముఖ్య అతిథిగా రానున్నారు. ఈ సందర్భంగా అధిక సంఖ్యలో రైతులను సమీకరించేందుకు గాను ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశంలో కోరుట్ల పట్టణశాఖ బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## శ్రీవారి లడ్డూ ప్రసాదం కొనుగోలుకు నూతన సదుపాయం

### కియోస్క్ యంత్రాల ద్వారా లడ్డూల విక్రయం

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** తిరుమలలో శ్రీవారి లడ్డూ ప్రసాదం కోనుగోలుకు టీటీడీ నూతన సదుపాయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. తిరుమలలోని లడ్డూ ప్రసాద విక్రయ కేంద్రంలో భక్తులకు మరింత సులభతరంగా లడ్డూలను కోనుగోలు చేసేందుకు కియోస్క్ యంత్రాలను అందుబాటులో ఉంచింది.ఈ సదుపాయం ద్వారా భక్తుల నిరీక్షణ సమయాన్ని తగ్గించి త్వరితగతిన లడ్డూల కొనుగోలు ప్రక్రియ చేసేలా అవకాశం కల్పించడం జరిగింది.యూపీఐ చెల్లింపు సదుపాయం ద్వారా నగదు లేకుండా పారదర్శక లావాదేవీలు జరిగేలా టీటీడీ ఏర్పాటుచేసింది. కియోస్క్ ద్వారా లడ్డూలు పొందే విధానం: భక్తులు లడ్డూ పంపిణీ కౌంటర్లకు సమీపంలో ఏర్పాటు చేసిన కియోస్క్ యంత్రం వద్దకు వెళ్లారు. యంత్రంలో రెండు ఆప్షన్లు కనిపిస్తాయి:1.దర్శన టికెట్ ఉన్నవారు 2.దర్శన టికెట్ లేనివారు దర్శన టికెట్ ఉన్నవారు:ఈ ఆప్షన్ ఎంచుకోండి.టికెట్ వివరాలను యంత్రం ధృవీకరిస్తుంది. టికెట్‌లో ఉన్న వ్యక్తుల సంఖ్య ఆధారంగా ప్రతి వ్యక్తికి రెండు అదనపు లడ్డూల వరకు కొనుగోలు చేయవచ్చు. దర్శన టికెట్ లేనివారు: ఈ ఆప్షన్ ఎంచుకుని సరైన ఆధార్ నంబర్ ఇవ్వాలి.ఈ మార్గం ద్వారా కూడా ప్రతి వ్యక్తికి 2 లడ్డూల వరకు కొనుగోలు చేయవచ్చు. సరైన ఆప్షన్ ఎంచుకున్న తర్వాత యూపీఐ ద్వారా చెల్లింపు చేయాల్సిన పేజీకి వెళ్లి లావాదేవీలు పూర్తి చేయవచ్చు. చెల్లింపు అనంతరం ముద్రిత రసీదు అందుతుంది.ఆ రసీదుతో లడ్డూ కౌంటర్ల వద్దకు వెళ్లి అదనపు లడ్డూలు పొందవచ్చు. భక్తుల సౌకర్యార్థం టిటిడి ప్రవేశపెట్టిన ఈ కొత్త విధానానికి నుండి విశేష స్పందన లభిస్తోంది.

# శ్యామా ప్రసాద్ ముఖర్జీ గారి త్యాగం అనంతం

### శ్రీరాములు అందెల



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి మరియు తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు శ్యామా ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ సందర్భంగా ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు మరియు రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్ ఆదేశాల మేరకు లక్ష్యం కోసం లక్ష చెట్లు కార్యక్రమంలో భాగంగా నంది హిల్స్ మరియు జిల్లెల గుడా లో నిర్వహించినటువంటి దేశీయ చెట్ల మొక్కలను నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై శ్యామ ప్రసాద్ ముఖర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి మొక్కలను నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, మాజీ కార్పొరేషన్ అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, మహిళా మోర్చా నాయకురాలు, వివిధ మోర్చాల నాయకులు, శక్తి కేంద్ర ఇన్చార్జులు మరియు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల మరణాలకు పాలకులదే బాధ్యత



- పాలమూరు పాత్రికేయుల పోరుబాట
- సమస్యలపై రిలే దీక్షలు షురూలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

**నేటి సాక్షి-మహబూబ్ నగర్:** రాష్ట్రంలో నిరంతరంగా కొనసాగుతున్న జర్నలిస్టుల ఆత్మహత్యలు, అనారోగ్య మరణాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అన్నారు. పాలకుల చిన్న చూపు, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల జర్నలిస్టుల జీవనప్రమాణాలు అత్యంత దారుణంగా మారుతున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సోమవారం మహబూబ్ నగర్ పట్టణంలోని ధర్నా చౌక్ లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ఇండ్లు, ఇండ్ల స్థలాల కోసం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ దీక్షలను రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గత ప్రభుత్వం పదేళ్లు జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేండ్లు కావస్తున్నా జర్నలిస్టుల సమస్యల ను పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. గత ప్రభుత్వం పాలమూరు లాంటి జిల్లాల్లో జర్నలిస్టులకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు కేటాయిస్తూ పట్టాలు చేతికిచ్చారే కానీ ఇండ్లు, ఇండ్ల స్థలాలను స్వాధీనపర్చలేదని దుయ్యబట్టారు. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇండ్లు, ఇండ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, అక్రెడిటేషన్ కార్డులు తదితర సమస్యలపై టీడబ్ల్యూజఎఫ్ రాష్ట్ర వ్యాప్తంగా కార్యాచరణతో కూడిన పోరాటం చేస్తుందని మామిడి సోమయ్య ప్రకటించారు. ఈ రిలే నిరాహార దీక్షలో ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి విజయ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మహ్మద్ రఫీ, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వాకిట అశోక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గారం మండలంలో 28 కోట్ల ఉపాధి పనులు

### సామాజిక ఆడిట్ లో ఏపిడీ మదన్మోహన్



**నేటి సాక్షి - జగిత్యాల ప్రతినిధి :** జగిత్యాల జిల్లాలోని బుగ్గారం మండలంలో ₹.కోట్ల రూపాయల ఉపాధిహామీ పథకంలో పనులు జరిగాయని డీఆర్డీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ మదన్మోహన్ చెప్పారు సోమవారం బుగ్గారం మండల కేంద్రంలో నాలుగవ విడత సామాజిక తనిఖీ సభను అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏప్రిల్, 2024 నుండి మర్చి 2025 వరకు బుగ్గారం మండలంలోనీ అన్ని గ్రామ పంచాయతీల్లో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద జరిగిన అన్ని పనులకు సంబంధించి సోషల్ ఆడిట్ సామాజిక తనిఖీ నిర్వహించామని మదన్మోహన్ తెలిపారు. ఈ సామాజిక తనిఖీ లు మొత్తం పనుల వ్యయం ₹.28. 92 కోట్లు కాగా మెటీరియల్ పేమెంట్ ₹.96. 72 లక్షలు, వేజ్ పేమెంట్ ₹.27. 96 కోట్ల రూపాయలనీ ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో అంబుడ్స్ పర్సన్ కృష్ణారెడ్డి , అసిస్టెంట్ డివిఓ దేవేందర్ రెడ్డి , ఎస్ఆర్పి తిరుపతి , ఎంపీడీవో అఫ్జల్ మియా , ఏపీవో సృజన్ , పిఆర్ ఏ ఈ మహేందర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, టి ఏ లు, అన్ని గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, సోషల్ ఆడిట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నాయకులపై పెట్టిన కేసులు ఎత్తివేయాలి

- కోర్టుకు హాజరైన ఎమ్మార్పీఎస్ నేతలు.
- ఎమ్మార్పీఎస్ నేత నక్క సతీష్ మాదిగ డిమాండ్



**నేటి సాక్షి - జగిత్యాల :** జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రధాన కోర్టు కు హాజరైన ఎమ్మార్పీఎస్ నాయకులు. 2022 ఆగస్టు 3న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఎస్సీ వర్గీకరణ సాధనే లక్ష్యంగా ప్రధానమంత్రి తెలంగాణ పర్యటన సందర్భంగా జాతీయ రహదారు దిగ్బందాంలో భాగంగా కరీంనగర్ ప్రధాన రహదారి మల్యాల ఎక్స్ రోడ్ వద్ద దిబ్బంధం చేయడం జరిగింది. దిగ్బంధం చేస్తున్న సమయంలో మల్యాల పోలీసులు స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించి ఎనిమిది మందిపై కేసు నమోదు చేశారు. ఏ1 మీసాల సాయిలు, ఏ 2 నక్క సతీష్, ఏ 3 సురుగు శ్రీనివాస్ ఏ4 బొల్లె అనిల్, ఏ5 నలవాల వినోద్, ఏ6 బెజ్జంకి శ్రీనివాస్, ఏ7 దొనకొండ నరేష్, ఏ 8 కట్కూరి కరుణాకర్ లపై కేసు నమోదు అయ్యాయి. ఈ కేసుల నేపథ్యంలో సోమవారం స్థానిక కోర్టుకు హాజరయ్యారు. ఈ నక్క సతీష్ మాదిగ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలు మంద కృష్ణ మాదిగ నాయక త్వం లో సుదీర్ఘకాలం పోరాడి ఎస్సీ వర్గీకరణ సాధించు కోవడం జరిగిందని, న్యాయబద్ధమైన మా పోరాటాన్ని అణచి వేయడానికై ప్రభుత్వం అక్రమ కేసులు పెట్టి ఉద్యమాన్ని ఆపే విధంగా ప్రయత్నించారని అన్నారు. ప్రభుత్వం వెంటనే ఎమ్మార్పీఎస్ ఉద్యమ కారులపైన పెట్టిన కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
24 జూన్ 2025


# చంద్రగిరి మార్గంలో 4గురు స్మగ్లర్లు అరెస్టు

## 15 ఎర్రచందనం దుంగలతో పాటు కారు స్వాధీనంలికారులో అక్రమ రవాణా చేస్తుండగా పట్టుకున్న టాస్క్ ఫోర్స్

**నేటి సాక్షి తిరుపతి జిల్లా (బాదూరు బాల) :** చంద్రగిరి–శ్రీవారిమెట్టు మార్గంలో నలుగురు ఎర్రచందనం స్మగ్లర్లను అరెస్ట్ చేయడంతో పాటు, వారి నుంచి 15 ఎర్రచందనం దుంగలు, రవాణా చేస్తున్న కారును టాస్క్ ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్ ఫోర్స్ హెడ్ శ్రీ ఎల్. సుబ్బారాయుడు గారి ప్రత్యేక కార్యాచరణలో భాగంగా, టాస్క్ ఫోర్సు ఎస్పీశ్రీ, పీ.శ్రీనివాస్ గారి అధ్వర్యంలో డీఎస్పీ శ్రీ జె. బాలిరెడ్డి మార్గనిర్దేశకత్వంలో ఆర్ఐ సాయి గిరిధర్ కు చెందిన ఆర్ఎస్ఐ సి. వినోద్ కుమార్ టీమ్ ఆదివారం రాత్రి భాకరాపేట రేంజిలోని నాగపట్ల అటవీ పరిధిలోని శ్రీవారిమెట్టు నుంచి చంద్రగిరి వెళ్లే మార్గంలో వాహనాల తనిఖీ చేపట్టారు. సోమవారం తెల్లవారు జామున వేగంగా వచ్చిన ఒక కారు పోలీసులను చూసి ఆగిపోయింది. ఇంకా అందులోని వ్యక్తులు కారు దిగి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే టాస్క్ ఫోర్స్ పోలీసులు స్పందించి, వారిని చుట్టుముట్టారు. కారులో చూడగా 15 ఎర్రచందనం దుంగలు కనిపించాయి.




పట్టుబడిన వారిని తమిళనాడు వాసులుగా గుర్తించారు. వారిని దుంగలతో సహా తిరుపతిలోని టాస్క్ ఫోర్సు పోలీసు స్టేషన్ కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# 'ఇన్స్పైర్ అవార్డ్స్ - మానక్' పోస్టర్ ఆవిష్కరణ




**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** జగిత్యాల జిల్లా లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో 6వ తరగతి నుండి 12 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల నుండి ఇన్స్పైర్ అవార్డుల కొరకు నామినేషన్ల స్వీకరణ పోస్టర్ ను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ .. జిల్లా విద్యాధికారి కె రాము ఆవిష్కరించారు. పాఠశాల స్థాయి విద్యార్థుల మేధస్సు పదును పెట్టడానికి, వారిలోని వినూత్న ఆలోచనలు బహిర్గతం చేసి నూతన ఆవిష్కరణలు కనిపెట్టడానికి, సమాజంలో అపరిష్కృతంగా ఉన్న అనేక సమస్యలకు పరిష్కార మార్గాలు అన్వే షించడానికి 'ఇన్స్పైర్ అవార్డ్స్ మానక్' ఒక వేదికగా పనిచేస్తోందన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాధికారి రాము మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, మోడల్ పాఠశాలలు, ప్రైవేటు యాజమాన్య పాఠశాలలు కార్యక్రమంలో భాగస్వాములు కావాలని సూచించారు. ప్రతి పాఠశాల నుంచి 5 ప్రాజెక్టులు రూపొందించాలన్నారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయికి పోటీలకు ఎంపికయ్యేలా విద్యార్థులను ప్రోత్సహించాల న్నారు. 6వతరగతి నుంచి 12వ తరగతి చదివే విద్యార్థులు పాల్గొనాలన్నారు. అన్ని పాఠశాలల ప్రధానో పాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుల సహకారం తో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాడానికి విద్యార్థులు ప్రాజెక్టులు తయారు చేసే విధంగా ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఎస్ వెల్ఫేర్ ఆఫీసర్ రాజ్ కుమార్ , జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ లు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు బానిసలై భవిష్యత్‌ను పాడుచేసుకోవద్దు

- డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మిద్దాం
- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్
- జగిత్యాల జిల్లా ఎస్పి అశోక్ కుమార్

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ ప్రదాన కార్యాలయం లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతి సంవత్సరం జూన్ 26న నిర్వహించే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా నిర్వహించే వారోత్సవాలను పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్..జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.




### విద్యార్థులు-యువతే ముందుకు రావాలి



ఈ సందర్భంగా..జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ మాట్లాడుతూ ... మాదకద్రవ్యాల దుర్వినియోగం–అక్రమ రవాణా అవగహన వారోత్సవాల సందర్భంగా డ్రగ్–రహిత సమాజమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న క్రమంలో మత్తు పదార్థాలను అరికట్టేందుకు ప్రజలు, యువత/విద్యార్థులు కలిసి కట్టుగా ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. మాదక ద్రవ్యాల బారిన పడుతున్న యువతను కాపాడేందుకు పోలీస్ శాఖ చేస్తున కృషి అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా మాదక ద్రవ్యాలపై అవగాహన పెంపొందించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా నాంది పలికినట్లైంది," అన్నారు.

### డ్రగ్స్ నేటి అరికట్టేందుకు స్పెషల్ టీంలు ఏర్పాటు



అనంతరం జిల్లా ఎస్పి అశోక్ కుమార్ మాట్లాడుతూ ... జిల్లాలో వారం రోజుల వరకు మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, యువత గంజాయి డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, కోరారు. జిల్లాలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ప్రత్యేక టీం ను ఏర్పాటు చేయడం జరిగిందని, విద్యాసంస్థలు, గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిరంతరంగా చేపడతామన స్పష్టం చేశారు. యువతలో మానసిక ధైర్యం పెంపొందించేందుకు పోలీస్ శాఖ కట్టుబడి ఉందన్నారు.

### పోస్టర్ ఆవిష్కరణ

ఈ సందర్భంగా కలెక్టర్ , ఎస్పీ సిబ్బంది తో కలిసి "జాగ్రత్త!! మాదక ద్రవ్యాలు..మీ జీవితాన్ని నాశనం చేస్తాయి...డ్రగ్స్ కు నో చెప్పండి" అనే పోస్టర్లు రిలీజ్ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన " అయ్యాం యాంటీ డ్రగ్ సోల్డియర్" అనే సెల్ఫీ పాయింట్ వద్ద కలెక్టర్ ,ఎస్పీ మరియు ఇతర అధికారులు మరియు సిబ్బంది ఫోటోలు దిగారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి భీమ్ రావు, డిఎస్పి రఘు చందర్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు కిరణ్ కుమార్, వేణు, సైదులు, ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్,ఆరిఫ్ అలీ ఖాన్,కరుణాకర్, మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతుల పక్షాన పోరుబాటకి దిగుతాం

## పిఏసిఎస్ చైర్మన్ మంచే పాండుయాదవ్

### బిఆర్ఎస్ పార్టీ రైతులకు అండగా ఉంటుంది

**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల లో పి.ఏ.సి.ఎస్ చైర్మన్, హైదరాబాద్ రంగారెడ్డి , డి.సి.యం.ఎస్ డైరెక్టర్ మంచె.పాండు యాదవ్, పి.ఏ.సి.ఎస్ వైస్ ఛైర్మన్ డి.వెంకటేశ్వర రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో మహేశ్వరం మండల రైతుల పక్షాణాణ తెలంగాణా ప్రభుత్వానికి వెచ్చరించడ ఏమనగా ఈ రోజు జరిగే కేబినేట్ సమావేశంలో, జిల్లాలోని మిగిలిన 9 రైతుల రైతు బంధు బరోసా నిధులు మంజూరు చేస్తు నిధుల విడుదలకు ఆదేశాలు ఇవ్వని యెడల, మండల రైతుల పక్షాణ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తుము ఇప్పటికైన మేలుకొని మహేశ్వరం మండలంలోని రైతులందరికి రైతు బరోసా నిధులు జారీ చేయలని అభ్యర్తస్తూ ఉన్నాము, ఈ రోజు



నిర్ణయం తీసుకొకి యెడల బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాణ పోరు బాటకి దిగుతామని మరో సారి హెచ్చరిస్తూ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారులను గ్రామలలో తిరగనివ్వబోమని బిఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన హెచ్చరిస్తున్నాము

# బెజ్జంకి పోలీసుల యాంటీ డ్రగ్స్ అవగాహన కార్యక్రమం



**నేటి సాక్షి, బెజ్జంకి:** సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ ఐపీఎస్ ఆదేశాల మేరకు, మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన కల్పించేందుకు బెజ్జంకి పోలీస్ లు విస్తృత కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా సోమవారం మండలంలోని బెజ్జంకి గవర్నమెంట్ బాయ్స్ హైస్కూల్ లో మరియు గుండారం హైస్కూల్‌లో ఎస్సై బద్దిపడగ తిరుపతి రెడ్డి, ఏఎస్ఐ శంకర్ రావు ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రత్యేక యాంటీ డ్రగ్స్ అవేర్‌నెస్ సెషన్ నిర్వహించారు. మాదకద్రవ్యాల వల్ల యువత ఎదుర్కొనే మానసిక, శారీరక నష్టాలపై స్పష్టమైన అవగాహనను అధికారులు అందించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ఆవరణలో పోలీస్ సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు.

# నిజమైన దేశభక్తుడు శ్యాంప్రసాద్ ముఖర్జీ

## కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో శ్యాంప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా.. భారత దేశ ఐక్యత మరియు సమగ్రత కోసం తన ప్రాణాలను అర్పించిన నిజమైన దేశభక్తుడు.దేశంలో రెండు రాజ్యాంగాలు, రెండు జెండాలు, ఇద్దరు ప్రధానులు ఒకే దేశంలో ఉండరాదని ఆర్టికల్ 370 వెంటనే రద్దు చేయాలనే ఉద్యమ క్రమంలో1953 జూన్ 23వ తేదీన బలిదానం కావడం జరిగింది. గొప్ప జాతీయవాద నాయకుడు, సంఘ సంస్కర్త, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు డా. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వర్ధంతి సందర్భంగా మహనీయుడి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి జరపడం జరిగింది.భారత ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కిసాన్ మోర్చా జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్య గౌడ్, చేవెళ్ళ పార్లమెంట్ కో కన్వీనర్ కాసుల అనంతయ్య గౌడ్, గ్రామ మాజీ సర్పంచ్ శ్రీశైలం, నాదీశ్వర్, సి హెచ్ యాదయ్య, మరియు బూత్ అధ్యక్షులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొవడం జరిగింది.

# అవసరం మేరకే యూరియా కొనుగోలు చేయండి

## - ఎంఏఓ సంతోష్

**నేటి సాక్షి, బెజ్జంకి:** వానాకాలం పంటల సీజన్‌లో యూరియా ఎరువుల పంపిణీ పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల వ్యవసాయ అధికారి సంతోష్ తెలిపారు. అవసరానికి మించిన యూరియా కొనుగోలు చేయడం వల్ల మిగిలిన రైతులకు యూరియా కొరతవంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని వివరించారు.యూరియా సరఫరా దశలవారీగా జరుగుతుందనీ ప్రతి రైతుకు అవసరమయ్యే మొత్తం యూరియా ఒకేసారి అందదు. నెలవారీ కేటాయింపుల ప్రకారం, ప్రతి మూడు లేదా వారం రోజులకు ఒకసారి యూరియా సరఫరా అవుతుందని. అందువల్ల, ప్రస్తుత దఫాకు అవసరమయ్యే బస్తాలు మాత్రమే కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం

## శక్తి కేంద్రం ఇంచార్జి గోల్కొండ రఘువీర్



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామంలో..భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ జిల్లా శాఖ పిలుపుమేరకు ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వికసిత్ భారత్ సమ్మేళనం భాగంలో డాక్టర్ శ్యాం ప్రసాద్ ముఖర్జీ గారి బలి దాన్ దీపస్ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య మరియు శక్తికేంద్రం ఇంచార్జి గోల్కొండ రఘువీర్ ఆధ్వర్యంలో తుమ్మలూర్ ప్రైమరీ స్కూల్ లో మొక్కలు నాటడం జరిగింది. ఈకార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు మద్ది సురేందర్ రెడ్డి,కోమిడి రాంచేద్రారెడ్డి, మద్ది విద్యాసాగర్ రెడ్డి, విష్ణు, శ్రీను, పాపిరెడ్డి, కిషోర్, శ్రీశైలం, రమేష్, మల్లేష్, ఐలయ్య, నర్సింహా, నవీన్ బిక్షపతి, కొమురయ్య, కార్యకర్తలు బూత్ అధ్యక్షులు గ్రామ పంచాయతీ సిబ్బంది.గ్రామ మహిళా తల్లులు పాల్గొనడం జరిగింది.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..



## పేట సివిల్ జడ్జి గా సాయి మనోజ్



**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 23 :** నారాయణపేట జిల్లాకు నూతనంగా వచ్చిన జె ఎఫ్ సి ఎం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ శ్రీ బి. సాయి మనోజ్ గారిని లినారాయణపేట సీఐ శివశంకర్, ఎస్సై లు వెంకటేశ్వర్లు, రాముడు లు పూల మొక్కలు అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. పోలీసు అధికారులు నూతన జడ్జి గారికి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రజావాణి దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, డియార్వో విజయలక్ష్మి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిఆర్డిఓ కౌసల్యాదేవి, ఆర్డీవోలు వరంగల్ సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఉమారాణి పాల్గొని ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించారు స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరగా పరిష్కరించాలని, ప్రజల నుండి వచ్చిన దరఖాస్తులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ ప్రజావాణిలో మొత్తం 121 దరఖాస్తులు రాగా ఎక్కువగా రెవెన్యూ 53, హౌసింగ్ 14 దరఖాస్తులు వచ్చాయని మిగతా శాఖలకు సంబందించిన దరఖాస్తులు 54 వచ్చాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతా క్రమంలో పరిశీలించి, వాటిని వెంటనే పరిష్కరించేందుకు కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకూడదని, పరిష్కరించుటకు వీలుకాని సమస్యలను ఎందుకు పరిష్కరించబడవో దరఖాస్తు దారునికి వివరించే ప్రయత్నం చేయాలని ప్రజావాణి దరఖాస్తుల పరిష్కరించిన వివరాలు దరఖాస్తుదారుడి మొబైల్ కి సాంకేతికంగా సమాచారం అందించేలా చూడాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆర్టిఐ పెండెన్సీ లేకుండా చూడాలని, గ్రీవెన్స్ పోర్టల్ లో పెండేల్సి ఎప్పటి కప్పుడు పరిష్కరించాలని,ఈ ఫైలింగ్ విధానాన్ని అమలు చేయాలని, బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పని సరి అని జిల్లా అధికారులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ పలు సూచనలు చేశారు.

వ్యవసాయ, ఆరోగ్య, విద్యా శాఖ మరియు తదితర శాఖలు శాఖ పరమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి నిర్ణీత గడువులోగా పనులు చేయించాలని పనులపై పూర్తి స్తాయిలో పర్య వేక్షణ చేసి లక్ష్యాలను సాధించే దిశగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. విద్యా శాఖ విషయంలో టాయిలెట్లు, వాష్ రూమ్ లో ఏవైతే మరమత్తులు చేయవలసి ఉన్నట్లైతే ఆయా స్కూళ్లను పరిశీలించి కార్యాచరణ ప్రణాళికను రూపొందించి పనులు పూర్తి చేయాలని, జిల్లాలో ఉన్న హాస్టల్స్ ఆశ్రమ పాఠశాలల్లో ఉన్న నీటి ట్యాంక్ లను క్లీనింగ్ చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ని మరియు ఆర్ సి ఓ లను ఆదేశించారు. ఈ కార్యక్రమం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి, జిల్లా కో..పరేటివ్ అధికారి నీరజ, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వప్రసాద్ వరంగల్, ఖిలా వరంగల్ తహసిల్దార్లు ఇక్బాల్, నాగేశ్వర్ రావు, హార్టికల్చర్ అధికారి అనసూయ, డిబిసిడివో పుష్పలత, జిల్లా విద్యా శాఖ అధికారి జ్ఞానేశ్వర్, సంబంధిత అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి



**నేటి సాక్షి, మెట్ పల్లి :** డ్రగ్స్ ,గంజా, చెడు అలవాట్లకు యువత దూరంగా ఉండాలి అని మెట్ పల్లి సిఐ అనిల్ అన్నారు.జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సోమవారం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో సిఐ అనిల్ కుమార్,ఎస్ఐ కిరణ్ కుమార్ ల ఆధ్వర్యంలో డ్రగ్స్ , క్రైమ్, ర్యాగింగ్, సైబర్ అబ్యుజ్ అండ్ మిశ్యుజ్ అనే అంశాల పై అవగాహణ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్బంగా సిఐ అనిల్ మాట్లాడుతూ యువత, విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు. మత్తు పదార్థాలకు మానసికగా బానిస కావడం ద్వారా అనుకోకుండా క్రైమ్ చేసే అవకాశం ఉంది అని అన్నారు. అనుకోకుండా ఏదైనా క్రైం చేసినట్లయితే ఎలాంటి ఉద్యోగం కూడా రాదని డ్రగ్స్,గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో ఉన్నత లక్ష్యాల ను సాధించింది ధైర్యంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ప్రస్తుత ఆధునిక సాంకేతిక యుగంలో యువత పోటీ తత్వంతో ఉండాలని చెడు అలవాట్లు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, ఫోటోలు, వీడియోలను పోస్ట్ చేసే సమయంలో, వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టుదలతో ఉన్నత స్థాయి అధిరోహించాలని, ఆ క్రమంలో తప్పుదారులు పట్టకుండా, తల్లిదండ్రులు నమ్మకాన్ని వమ్ముచేయకుండా జీవితంలో కష్టపడి సొంత కాళ్ళ పై నిలబడాలి అని అభిప్రాయం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన

### గొల్లపల్లి ఎస్సై సతీష్




**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ ఆదేశాల మేరకు గొల్లపల్లి మండలం చిల్వకోడూర్ గ్రామం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులకు మాదకద్రవ్యాల వలన కలుగు అనర్ధాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన గొల్లపల్లి ఎస్సై చిర్ర సతీష్ ఇట్టి అవగాహన కార్యక్రమాన్ని ఉద్దేశించి గొల్లపల్లి ఎస్సై మాట్లాడుతూ. ప్రతి ఒక్కరు మాధకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, రాబోవు రోజుల్లో మాధక ద్రవ్యాలను నిర్మూలించేది నేటి తరం విద్యార్థులే అని అన్నారు. విద్యార్థుల దృష్టి తమ కెరీర్ మీద మాత్రమే ఉండాలని, నిషేధిత డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాల వాడకం పట్ల విద్యార్థులు ఆకర్షితులు కావద్దని ఎస్సై సూచించారు. ఎక్కడైనా గంజాయి ఇతర మత్తు పదార్థాలు విక్రయి స్తున్నట్లు, తాగుతున్నట్లు తెలిస్తే వెంటనే సంబధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు ఇవ్వాలని కోరారు. ఇట్టి కార్యక్రమం లో గొల్లపల్లి ఎస్సై మరియు పోలీస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ వెంకటేష్, పోలీస్ కానిస్టేబులు లక్ష్మణ్, శ్రీనివాస్ జడ్పిహెచ్ఎస్ చిల్వకోడూర్ హెడ్ మాస్టర్ లక్ష్మీబాయి మరియు టీచర్ ప్రశాంతి పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఆవిర్భావ దినోత్సవం నిర్వహించాలి

### ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ



**నేటి సాక్షి ప్రతినిధి,మహేశ్వరం(చిక్కిరి.శ్రీకాంత్) :** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం గోల్లూరు గ్రామం మహాజన నేత మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ నూతన కమిటీల పునర్నిర్మాణ ప్రక్రియలో భాగంగా జులై 7 ఎంఆర్పిఎస్ 31 వ ఆవిర్భావ దినోత్సవాన్ని పండగ వాతావరణంలా గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించడం కోసం గోల్లూరు గ్రామంలో మాదిగల చైతన్య సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇంచార్జ్ బక్కని రవి మాదిగ సభ అధ్యక్షత వహించగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి రాగల్ల ఉపేందర్ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించడం జరిగింది.ఎమ్మార్పీఎస్ ఉద్యమ చరిత్రను, కమిటీ అవశ్యకతను, ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు, మాదిగల కర్తవ్యాన్ని వివరిస్తూ జులై 7న గ్రామం లో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె నిర్మాణం చేసుకొని ఘనంగా ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు నిర్వహించాలని, అన్ని కులాల ప్రజల్ని ఆహ్వానించి పండగ వాతావరణం లా ఘనంగా జరపాలని తెలుపు తూ జాతి ప్రజల్ని చైతన్యం చేయడం జరిగింది. ఎమ్మార్పీఎస్ 30 ఏళ్లుగా సాధించినటువంటి లక్ష్యాలు అనగా వృద్ధులు వితంతువులు ఒంటరి మహిళల పెన్షన్స్ వికలాంగుల పెన్షన్స్ ఉద్యోగాలలో రిజర్వేషన్లు రేషన్ బియ్యం కోట పెంపు ఆరోగ్యశ్రీ సాధించిన ఘనత సమాజంలో వెనుకబాటుతనానికి గురైన ప్రతి కులం వెనుక నిలిచినటువంటి ఏకైక నాయకుడు మందకృష్ణ మాదిగ ని కొనియాడారు మాదిగలనే చెప్పు కోవడానికే ఆలోచించినా జాతిని దేశ అత్యున్నత పుర స్కారమైన పద్మశ్రీ వరించడం జాతి లక్ష్యాన్ని మాదిగల మీద ప్రభుత్వాలకు ఉన్న ప్రేమను తెలియజేసిందని , మందకృష్ణ మాదిగ గారితో పాటు యావత్ మాదిగ జాతికి దక్కిన గౌరవం అని కొనియాడారు. భవిష్యత్తులో జాతి నాయకుడు తీసుకున్న నిర్ణయాలను తూచా తప్పకుండా పాటించాలని తన ఆలోచనలకు అనుగుణంగా మాదిగ సమాజం జాతి విలువను తెలుసుకుని ఎమ్మార్పీఎస్ లో భాగస్తులు అవ్వాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది నూతనంగా ఎన్నుకోబడే గ్రామ కమిటీలు పూర్తిస్థాయిలో మాదిగల సమాజం కోసం ఎమ్మార్పీఎస్ ఏ విధంగా కృషి చేసిందో అదేవిధంగా ముందు కు సాగాలని మన నాయకుడి ఆలోచనని అనుసరిస్తూ జాతిని ముందు ఉంచేలాగా కృషి చేయాలని ప్రతి ఒక్కరిని కోరడం జరిగింది ఎమ్మార్పీఎస్ గోల్లూరు గ్రామ కమిటీ అధ్యక్షులు పెండ్యాల మల్లేష్ మాదిగ ఉపాధ్యక్షులు :: దామెర్లపల్లి ప్రభాకర్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: నందిపెల్లి నరసింహ మాదిగ కార్యదర్శి :: మంద రాజు మాదిగ కోశాధికారి ::మండల లక్ష్మయ్య మాదిగ సలహాదారులు :: అబ్బేసి ఆనందం మాదిగ మహేష్ మాదిగ పి బాలరాజు మాదిగ వినయ్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ విద్యార్థి గ్రామ కమిటీ అధ్యక్షులు:: మంద విష్ణు మాదిగ ఉపాధ్యక్షులు :: మంద కార్తిక్ మాదిగ ప్రధాన కార్యదర్శి :: పెండ్యాల సంపత్ మాదిగ యువసేన అధ్యక్షులు :: నాగారం వంశీ మాదిగఉ పాధ్యక్షులు::పెండ్యాల గౌతం మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మధు మాదిగ మహాజన సోషలిస్ట్ పార్టీ ఎమ్మెస్ ఎఫ్ అధ్యక్షులు :: మంద వినయ్ మాదిగ ఉపాధ్యక్షులు నందిపెల్లి బాలరాజు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద మల్లేష్ మాదిగ ఎంప్లాయిస్ ఫెడరేషన్( ఎం ఈ ఎఫ్ ) అధ్యక్షులు :: మంద ఆనంద్ మాదిగ ఉపాధ్యక్షులు :: మంద పాండు మాదిగ ప్రధాన కార్యదర్శి :: మంద కుమార్ మాదిగ ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా కో- ఇన్చార్జి చెడిపల్లి రఘువరన్ మాదిగ ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు రావు గల్ల బాబు మాదిగ మాదిగ యువకులు కుల పెద్దలు విద్యార్థులు పాల్గొన్నారు..రాగల్ల ఉపేందర్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి చెడిపెల్లి రఘువరన్ మాదిగ ఎమ్మెస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శిరంగారెడ్డి జిల్లా సి ఓ - ఇంచార్జ్

## ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

- ప్రజావాణి ఫిర్యాదులు-61
- జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్



**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 61 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి వివిధ జిల్లా స్థాయి అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## బలిదాన్ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన బీజేపీ శ్రేణులు



**నేటి సాక్షి, బెజ్జంకి :** బీజేపీ బెజ్జంకి మండల అధ్యక్షులు కొలిపాక రాజు ఆధ్వర్యంలో, మండలంలోని రేగులపల్లె జెడ్పిహెచ్ఎస్ లో సోమవారం డాక్టర్ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ బలిదాన్ దివస్ ను పురస్కరించుకుని మొక్కలు నాటారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేకల ప్రభాకర్ యాదవ్ మరియు కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కరివేద మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రభాకర్ యాదవ్ మాట్లాడుతూ 1953లో డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీని అరెస్ట్ చేయడం, తరువాత అనుమానాస్పద పరిస్థుల్లో జూన్ 23న జైలు కస్టడీలో మరణించడం నాటి ప్రభుత్వపై ఎన్నో అనుమానాలు మిగిల్చింది. నేడు కూడా ఆయన మరణం ఓ రహస్యంగా మిగిలిపోయింది. ఆయన దేశ ఐక్యత కోసం చేసిన త్యాగం భారతదేశ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగినదని అన్నారు. ముఖర్జీ మరణంపై సత్యం వెలుగులోకి రావాలని బీజేపీ గతంలోనే డిమాండ్ చేసింది అని తెలిపారు. ఇలాంటి గొప్ప నాయకుడి త్యాగాన్ని గుర్తు చేసుకుంటూ ప్రతి సంవత్సరం బలిదాన్ దివస్ నిర్వహించడం గర్వకారణమని అన్నారు.ఈ కార్యక్రమంలో రేగులపల్లె బూత్ అధ్యక్షులు గండ్ల శ్రీను, నూనె అంజన్న, శివ సాయి తదితర బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి సాక్షి
తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..
మంగళవారం
24 జూన్ 2025


# 25న ధర్నా జయప్రదం చేయండి- సిఐటియు పిలుపు



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రైల్వేకోడూరు వీఆర్ఏల మండల కమిటీ సమావేశం, కుమార్ అధ్యక్షతన, సోమవారం, జరిగినది. ఈ సమావేశానికి సిఐటియుజిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 12 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్య ఏ ఒక్కటి పరిష్కారం చేయలేదన్నారు. గ్రామ రెవెన్యూ సహాయలకు 8 సంవత్సరాలుగా జీతాలు పెరగలేదు అన్నారు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ, వీఆర్ఏల సమస్యలు తీర్చడం లేదన్నారు . ప్రక్కన,ఉన్నతెలంగాణరాష్ట్రంలోవీఆర్ఏలకుపేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదన్నారు. మార్చి నెలలో జరిగిన రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రస్తావించిన గ్రామ సేవకులు, వీఆర్ఏల గురించి ప్రభుత్వ పట్టించుకోలేదన్నారు. చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా గా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించాలన్నారు.ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత , గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, కనీస వేతనం 26,000, ఇవ్వాలని డిమాండ్ చేశారు. అటెండర్ ,నైట్ వాచ్మెన్, డ్రైవర్లు, ప్రమోషన్ల శాతాన్ని 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏల సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 25వ తేదీన రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, రాజంపేట సబ్ కలెక్టర్ ఆఫీస్ వద్ద, జరిగే ధర్నాలో అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో వీఆర్ఏ, మండల కార్యదర్శి కలిశెట్టి. లక్ష్మీకర్, అధ్యక్షురాలు, రేవతి, బత్తిన. సుబ్రమణ్యం, బి. నాగరాజు, ఈ. బలరాం, సురేంద్ర, నగిరిపాటి, రాజా, రామాంజనమ్మ, సుబ్బరాయుడు, ఎస్ఎం కాసిం. తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జి ఓ 36 అమలు చేయాలి




**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** రాయచోటి మున్సిపాలిటీ,ఏళ్ల తరబడి పనిచేసినా మున్సిపల్ ఇంజినీరింగ్ కార్మికుల జీవితాల్లో మార్పు లేదని ఇప్పటికయినా కూటమి ప్రభుత్వం వారి గోడు విని ఆదుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా గౌరవ అధ్యక్షులు ఎ. రామాంజులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం రాష్ట్ర కమిటి పిలుపు మేరకు స్థానిక కలెక్టర్ కార్యాలయం ఎదుట ఇంజినీరింగ్ కార్మికుల ధర్నా కు ముఖ్య అతిథిగా హాజరయిన రామాంజులు వాటర్ సెక్షన్ లో పనిచేస్తున్న సమస్యలను విలేకరుల తో మాట్లాడారు. పని గంటలు పెంచి కేవలం 15 వేల వేతనం ఇస్తున్నారని పారిశుధ్య కార్మికులతో పాటు 21 వేలు వేతనం ఇవ్వాలన్నారు. వయో పరిమితి 62 సంవత్సరాలకు పెంచి ఆప్కాస్ కొనసాగించాలని లేనిచో పర్మినెంట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమపథకాలు అమలుచేయాలని, రక్షణ పరికరాలతో పాటు నాణ్యమైన పనిముట్లు సరఫరా చేయాలన్నారు. హెల్త్ ఇన్సూరెన్స్ అమలు చేయకపోవడాన్ని కార్మికుల్ని దగా చేయడం కాదా అని ప్రశ్నించారు వాటర్ సెక్షన్ అధ్యక్షులు అక్బర్, మాట్లాడుతూ పెరిగిన ధరలకనుగుణంగా కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ఆప్కాస్ కొంసాగించి ప్రవేట్ ఏజెన్సీలకిచ్చే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న నేపథ్యం లో ప్రజల నుండి ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆవేదన చెందారు. నీటి కొరత నివారణకు పాలక అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి ప్రజల ఆక్రోషం నుండి కాపాడాలని తెలిపారు.అనంతరం సమస్యల తో కూడిన వినతిపత్రం డి ఆర్ ఓ మధుసూదన్ రావు కు ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఇంజినీరింగ్ కార్మికులు దేవా, రమేష్ శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, వెంకటలక్ష్మి,మౌనిక, రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి-జిల్లా ఎస్పీ



**నేటి సాక్షి,నారాయణపేట జూన్ 23 :** ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ బాధితుల నుండి 12 ఫిర్యాదులను స్వీకరించి వాటిని చట్టప్రకారం పరిశీలించవలసిందిగా సి ఐ ఎస్ఐ లకు సూచించారు. భూ తగాదాలకు సంబంధించి ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు రెవెన్యూ అధికారులు సమన్వయంతో ఫిర్యాదులను పరిష్కరించాలని లేదా సామరస్యంగా మాట్లాడుకొని సమస్యలు పరిష్కరించుకోవాలని, ఎలాంటి ఆవేశాలకు లోనుకారదు అని ఫిర్యాదుదారులకు ఎస్పీ గారు సూచించారు. బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని వాటిని వెంటనే చట్ట ప్రకారం పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు తెలిపారు. 07 ఫిర్యాదులు భూ తగదాలకు సంబంధించినవి రాగా, 03 ఫిర్యాదులు ఆస్తి తగాదాలకు సంబంధించి, 02 ఫిర్యాదులు ఫ్యామిలీ గొడవలకు సంబంధించి రావడం జరిగింది. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది పోలీస్ స్టేషన్కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వినతులు ఫిర్యాదులు స్వీకరించి క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని తద్వారా పోలీస్ శాఖ పై భరోసా నమ్మకం కలుగుతుందన్నారు. పోలీస్ స్టేషన్కు, ఇతర కార్యాలయా లకు వెళ్లే ఫిర్యాదు దారులు మధ్య వర్తులను తీసుకెళ్లరాదని స్వయంగా వెళ్లి సమస్యను ఫిర్యాదు ఇచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు.

# తప్పుడు కేసులతో తలలు పట్టుకుంటున్న రాష్ట్ర ప్రజలు

- **ఎలాగైనా జగన్ ఇబ్బంది పెట్టాలని చూస్తున్న కూటమి ప్రభుత్వం**
- **వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్**



**నేటి సాక్షి అన్నమయ్య జిల్లా ప్రతినిధి భక్త కుమార్ :** వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు పల్నాడు పర్యటనలో జరిగిన సంఘటనలో భాగంగా ఆరోజు జరిగినది ఏమిటి ఈ రోజు టీవీ5 ఏబీఎన్ ఛానల్ లో చెపుతున్నది ఏంటి సింగయ్య మృతిపై ఎస్పీ సతీష్ కుమార్ గారు నాడు స్పష్టంగా చెప్పారు, జగన్ కాన్వాయ్ లో కారు కాదు ప్రైవేటు వాహనం ఢీ కొట్టి చనిపోయారు అని.కారు నెంబర్ కూడా పలానా అంటూ ఎస్పీ గారు చెప్పారు అని వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ సోమవారం జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ తెలుగుదేశం వాళ్ళే ప్రచారం కూడా చేసారు.. ఇప్పుడు ఏకంగా ఒక ఫేక్ వీడియో తెచ్చి జగన్ కారే ఢీ కొట్టిందని ప్రచారం చేస్తున్నారు. అంటే నాడు ఎస్పీ గారు చెప్పినది తప్పుడు సమాచారం అని అటున్నారా కూటమి ప్రభుత్వం నాయకులు సరే ఇప్పుడు ప్రచారం చేస్తున్న వీడియోలో చూస్తే ఫార్చ్యూనర్ కార్ టైర్ సింగయ్య తలపైకి ఎక్కినట్టు చూపిస్తున్నారు. నిజానికి 3700 కేజీల బుల్లెట్ ప్రూఫ్ కారు ఒక మనిషి తలమీదకు ఎక్కితే తల చితికిపోతుంది కనీసం ముఖము పైన చిన్న గీతలు కూడా లేవు ఒంటిపైన దెబ్బలు కూడా లేవు కానీ సింగయ్య మృతదేహం చూస్తే తలపైకి కారు ఎక్కినట్టుగా కనిపించడంలేదు. మరి ఆ వీడియో నిజమైనదా లేక సాంకేతిక పరిజ్ఞానం బాగా పెరిగిపోయిన ఈ రోజుల్లో తయారు చేయబడ్డ వీడియో నా అనేది కూడా తేలాలి. మొదట, టీవీ ఫైవ్ లో కాన్వాయ్ గుద్దితే ఎగిరి పాడిన వ్యక్తి కనీసం పట్టించుకోకుండా వెళ్లిపోయారు అని చూపించారు టీవీలలో ఇప్పుడు అదే టీవీ ఫైవ్ లో టైర్ కింద పడిన వ్యక్తి తొక్కించి చంపేశారు అని చూపిస్తున్నారు.. గతంలో ఎస్పీ గారు ప్రైవేటు వాహనం తగలటం తో చనిపోయాడు అంటూ ఆ వాహనం నెంబర్ తో పాటు చెప్పాడు టైరు కింద పడిపోయిన మనిషి ఎగిరి ఎలా పడతాడు ఎగిరి టైరు కింద పడొచ్చు గాని, టైర్ కింద పడిన నలిగిపోయిన వ్యక్తి ఎలా ఎగురుతాడు ఈ..పాయింట్ టీవీ ఫైవ్(.5 )ఛానల్ చెప్పాలీ ఇవన్నీ కూడా ఈవీఎంలు ట్యాంపరింగ్ చేసినట్టు వీడియోలు కూడా ఎడిట్ చేసి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పైన ఎలాగైనా కేసులు పెట్టి ఇబ్బంది పెట్టాలని అనేక సెక్షన్ల కింద కేసు పెట్టడం జరిగినది ముందు కట్టిన కేసులో బిఎన్ఎస్ 106 (1) కట్టినారు మరి కొన్ని సెక్షన్లు యాడ్ చేసి బిఎన్ఎస్ బి ఎన్ ఎస్ 105 సెక్షన్ యాడ్ కావడంతో శిక్ష పడితే ఐదు సంవత్సరాల నుండి పది సంవత్సరాలు జైలు ఉంటుంది ఇలా వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పైన తప్పుడు వీడియోలు తయారు చేసి కేసులు పెట్టి ఇబ్బందులు పాలు చేయాలని చూస్తున్నారు నిజానికి ఆ వీడియో తీసిన వాళ్ళు ఉండి ఉంటే ఇప్పటికే సోషల్ మీడియాలో పెట్టి కొన్ని లక్షలమంది చూసి ఉండేవాళ్ళు వందల మంది తెలుగుదేశం కార్యకర్తలు షేర్లు కొట్టి ఉండవాళ్లు అవన్నీ ఏమీ లేకుండా ఒక ఫేక్ వీడియో తయారుచేసి దాన్ని ఆధారంగా చూపించి ఎలాగైనా జగన్మోహన్ రెడ్డి పేరు కేసు పెట్టి ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారు ఇవన్నీ కూడా ప్రజలు గమనిస్తున్నారు మీ కుట్ర కుతంత్రాలను ప్రజలందరూ గమనిస్తున్నారు మీకు పోయేకాలం దగ్గర పడిందని జనం చెప్పుకుంటున్నారు అని వైఎస్ఆర్సిపి బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి సిబ్యాల విజయభాస్కర్ చెప్పారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు చంద్ర నాయక్. వైయస్సార్ సిపి నాయకులు అనిల్ కుమార్. సురేష్ కుమార్ రెడ్డి. శివారెడ్డి. పలువురు పాల్గొన్నారు

# మైనార్టీ విద్యార్థులకు సివిల్ సర్వీసులో ఉచిత శిక్షణ

## దరఖాస్తుల కరపత్రాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధ్యయన కేంద్రం బంజార హిల్స్ రోడ్ నెం 14 కె.బి.ఆర్ పార్క్ కు ఎదురుగా, హైదరాబాద్ నందు యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (యు.పి.ఎస్.సి) సివిల్ సర్వీస్ ఆప్టిట్యూడ్ టెస్ట్ (సి.యస్.ఎ.టి) 2025-26 విద్యా సంవత్సరం ప్రవేశానికి సంబంధించి నిర్వహించే ప్రిలిమినరీ పరీక్షకు 33 జిల్లాలకు చెందిన నిరుద్యోగులైన, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బి.సి. మరియు మైనారిటీ వర్గాల వారు ఏదైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ ఉత్తీర్ణులై వార్షిక ఆదాయం 3 లక్షలు మించకుండా ఉన్నటువంటి వారు http://tsstudycircle.co.in వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో మాత్రమే 07.07.2025 వరకు దరఖాస్తు జేసుకోవలసిందిగా కోరడమైనది. దరఖాస్తుకె.బి.ఆర్ చేసుకున్న అభ్యర్ధులకు 13.07.2025 రోజున ఎంపిక పరీక్షా నిర్వహించడం జరుగుతుంది. ప్రవేశ పరీక్షలో పొందిన మెరిట్ ఆధారంగా అర్హులైన అభ్యర్ధులకు ప్రవేశం కల్పించి యస్సీ స్టడీ సర్కిల్ బంజార హిల్స్ హైదరాబాద్ లో సివిల్ సర్వీస్ ప్రిలిమినరీ పరీక్షకు 10 మసాలా పాటు ఉచిత వసతి భోజనంతో కూడిన శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కావున అర్హులైన అభ్యర్ధులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశాన్ని సద్వినియోగం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరి పిలుపునిచ్చారు కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి, డిఆర్ఓ వై.వి.గణేష్, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, నారాయణ, డి ఆర్ డి ఓ మీనా శ్రీనివాస్, షెడ్యుల్డ్ కులాల అభివృద్ధి సంస్థ అధికారి బి నిర్మల, వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు తెలంగాణ యస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా శాఖా సంచాలకులు డాక్టర్.కె. జగన్ మోహన్, కన్న తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ ని నిర్మూలించడం లో విద్యార్థులు ముందుండాలి

## రామ్ నర్సింహ రెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్



**నేటి సాక్షి - జగిత్యాల జిల్లా స్టాఫర్ ( గుండ ప్రశాంత్ గౌడ్ ) :** జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు ధర్మపురి పోలీస్ వారి ఆధ్వర్యంలో మగ్గిడి మాడల్ పాఠశలలో అంతర్జాతీయ మాదకద్రవ్య దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథి గా వచ్చిన ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఏ.రాం నరసింహ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్, గంజాయి, మత్తు పదార్థాలు సేవించడం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. మాదక ద్రవ్యాల గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ధర్మపురి సబ్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కుమార్ ధర్మపురి పోలీస్ సిబ్బంది, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయిలు ,మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫీజులపై ప్రైవేట్ పాఠశాలల్లో చర్యలు తీసుకోండి



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** ప్రైవేట్ పాఠశాలలో విద్యకు చట్టం అమలు చేయకుండా, సామాన్యుల రక్తాన్ని జలగల్లా పీడిస్తున్న ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని, వన్ టౌన్ బిజెపి అధ్యక్షులు బంటుగిరి ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాధికారి బాలు నాయక్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బంటు గిరి మాట్లాడుతూ, పాఠశాలల్లో ఫీజుల నియంత్రణను కట్టడి చేసి, పుట్టగొడుగుల పుట్టుకొచ్చిన ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు మరియు పుస్తకాలు, నోట్ బుక్స్ కొనుగోలుకు తెరలేపిన వాటిపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, ప్రైవేటు పాఠశాలల్లో ఫీజ్ ల వివరాలను నోటీస్ బోర్డ్ లో ఉంచాలని, ప్రభుత్వ నిబంధల మేరకు విధులు నిర్వహించాలి కోరారు. ఈ కార్యక్రమంలో వన్ టౌన్ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా కుమార్ పల్లి ఏరియాలో నివాసముంటున్న రాజ్ పురోహిత్ మహేందర్ మరియు రాజ్ పురోహిత్ మోడ్ సింగ్ అనే వ్యక్తులు తమ ఇంటి ఆవరణలో అక్రమంగా నిషేధిత పొగాకు ఉత్పత్తులను నిలువ ఉంచి అమ్ముతున్నరని సమాచారంతో దాడి చేయగా సుమారు 3 లక్షల 20 వేల రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తులను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయడం జరిగిందని, నిందితుడు మోడ్ సింగ్ అదే ఏరియాలో కిరాణా షాపు నడుపుతూ వివిధ దుకాణాలకు ఇట్టి నిషేధిత ఉత్పత్తులను సరఫరా చేస్తూ అక్రమంగా సంపాదిస్తున్నాడని హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ తెలిపారు. నిషేధిత ఉత్పత్తులు పట్టుకున్న క్రైమ్ పార్టీ సిబ్బంది అశోక్, రావుస్, మహిపాల్ మరియు మహిళ ఏ ఎస్సై కమల సిబ్బంది కారుణ్య, రమ్య లను సిఐ అభినందించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఎవరైనా నిషేధిత పొగాకు ఉత్పత్తులు అమ్మిన నిల్వ ఉంచిన కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు..

# జిల్లా విద్యాధికారికి పిర్యాదు



**నేటిసాక్షి, నల్లగొండ :** మిర్యాలగూడ పట్టణంలో ప్రైవేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని బీసీ విద్యార్థి సంఘం, బీసీ రాజ్యాధికార సమితి ఆధ్వర్యంలో సోమవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ పర్మిషన్ లేకుండా అనేక ప్రైవేటు పాఠశాలలు పుట్టగొడుగుల వెలిసిన ఎంఈఓ లు పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారని, లక్షల రూపాయల్లో ఫీజులు వసూలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యాహక్కు చట్టం నిబంధనలకు వ్యతిరేకంగా పాఠశాలల ఆవరణలోనే బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్, షూస్, బెల్టు, టై లు అధిక ధరలకు విక్రయాలు జరుపుతున్నారని, తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకొని, కఠిన చర్యలు తీసుకోవాలని పిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు అయితగోని జనార్ధన్ గౌడ్, బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి, గిరిజన సంఘం నాయకులు చర్ల తండా లక్ష్మణ్ నాయక్, సైదులు గౌడ్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు

# బాల్యవివాహాలను చదువుతో అరికట్టవొచ్చు



**నేటిసాక్షి, మిర్యాలగూడ :** బాల్యవివాహాలను చదువుతో అరికట్టవొచ్చని అర్బన్ సిడిపిఓ మమత అన్నారు. పట్టణంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్సీ మరియు కాలేజీ విద్యాలయంలో సోమవారం బాలల యొక్క చట్టాలపై మరియు సమస్యలపై, బాల్యవివాహాలపై మరియు పాక్సో చట్టం, పర్సనల్ హైజినిక్ న్యూట్రిషన్, బాలల హక్కులపై విద్యార్థినీలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ, బాల్యవివాహాలు జరగడానికి పేదరికం కాదని, పిల్లలకు చదువు పట్ల ఆసక్తి లేకపోవడం అన్నారు. పిల్లలు ఎప్పుడైతే చదువుపై శ్రద్ధ చూపుతూ ముందుకు వెళ్ళిపోతారో, వారికి చైల్డ్ మరేజ్ కాదనీ అలాగే పిల్లలు చరవానికి ఎక్కువగా ఎట్రాక్ట్ అవుతున్నారని, దానికి దూరంగా ఉండాలని, స్కూల్ డ్రాప్ ఔట్ కాకుండా ఉండాలని, అలాగే బాలికలకు "సేఫ్ టచ్ అన్ సేఫ్ టచ్" గురించి వివరించారు. ఎవరైనా ఇబ్బంది పెట్టినట్లయితే, భయపడకుండా కుటుంబసభ్యులకు లేదా టీచర్స్ లకు తెలియచేయాలని వివరించారు. ఈ యొక్క కార్యక్రమంలో పరిరక్షణ విభాగం లీగల్ అధికారి యం. వేంకటసింహ, స్రవంతి, కే.నాగమణి, ప్రమీల, ప్రిన్సిపాల్ అరుణకుమారి, స్టాఫ్ నర్స్ కోటేశ్వరి, మరియు స్టాఫ్ ఏ.యన్.యం శాంత, అంగన్వాడీ టీచర్స్ నర్మద, సువర్ణ మరియు విద్యార్థినీలు తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ వితంతువుల దినోత్సవం

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** బాల వికాస సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం హసన్ పర్తి లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బాల వికాస అసిస్టెంట్ మేనేజర్ సుజాత హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు అనంతరం ఆమె మాట్లాడుతూ బాలవికాస సాంఘిక సేవా సంస్థ వ్యవస్థాపకురాలు వితంతు మహిళలకు జరుగుతున్న అన్యాయాలపై, వితంతు మహిళలపై చూపుతున్న వివేక్షతపై, వితంతువు ఇటు చావలేక బతకలేక ఎన్నో అవమానాలు పడుతూ స్త్రీ వితంతువుగా మారిన క్షణం నుండి నరకయాతన పడుతున్నారు ఎందుకంటే మన భారత దేశంలో మూఢాచారాల పేరున భర్త చనిపోవడంతో భర్త చనిపోయిన స్త్రీ బయటకి వెళ్ళకూడదు, ఒకవేళ వెళ్లిన ఆమెను చూస్తే అరిష్టమని, ఆమెను శుభ కార్యాలకు దూరంగా ఉంచాలని, బొట్టు పూలు పెట్టుకోకూడదని, తెల్ల చీరనే ధరించాలని, గాజులు తాళి మెట్టెలు ఉండకూడదని, ఇదే సాంప్రదాయమని గ్రామాల్లో కొందరు పెద్దమనుషులు బ్రీష్మించుకొని చేస్తుంటారు. దీనిని గమనించిన బాలవికాస వ్యవస్థాపకురాలు మన బాలమ్మ హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో లక్షమంది వితంతువుల ఆధ్వర్యంలో పెద్ద మహాసభలు ఏర్పాటు చేయడం జరిగింది ఈ మహా సభకు మాజీ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు, వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రులు మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ సాంఘిక సంక్షేమ సంస్థల వారు హాజరైనారు హిందూ మతం సనాతన ధర్మం నుండి పెద్ద పెద్ద పూజారులు, క్రిస్టియన్ మతం నుండి బిషపులు, ఫాదర్లు, మరియు ముస్లిం మత పెద్దలు మత గురువులు, ఈ మహాసభకు హాజరైనారు ఈ మహాసభలో లక్షలాది వితంతువుల మధ్య హిందూ మతం నుండి భగవద్గీతను, క్రిస్టియన్ మతం నుండి బైబిల్ ను, ముస్లిం మతం నుండి ఖురాన్ ను, ఈ మూడు గ్రంథాలను తెప్పించి భర్త చనిపోతే వితంతువుకు బొట్టు, పూలు,గాజులు, భర్త కట్టిన తాళి, ఎందుకు తీయాలని ఏ గ్రంథంలో రాసి ఉన్నదో చెప్పండని మూడు మతాల మత పెద్దలను అడిగినప్పుడు వారి దగ్గర సమాధానము లేదు ఎందుకంటే ఏ గ్రంథంలో కూడా స్త్రీని ఈ విధంగా అవమానించాలని రాసి పెట్టలేదు అందుకే ఆ మూడు మతాల మత పెద్దలు చెప్పింది ఏమిటంటే వితంతు అంటే ఒక పుణ్యస్త్రీ తో సమానం ఆమె అన్నిశుభ కార్యక్రమాలకు వెళ్ళవచ్చు, ఆమె,బొట్టు, పువ్వులు, గాజులు, మెట్టెలు ధరించుకోవచ్చు, వితంతువు కూడా ఒక మనిషి ఆమె కూడా అన్ని శుభ కార్యక్రమాలకు వెళ్ళవచ్చు అని ఆ లక్షలాది వితంతువుల మధ్యన వివిధ రాష్ట్రాల ముఖ్య మంత్రుల సమక్షంలో భారతదేశానికే వెలుగెత్తి చెప్పిన మన బాలవికాస వ్యవస్థాపకురాలు మన బాలమ్మ, సమాజంలో వితంతు వివక్షతను రూపు మాపాలని, తెలిపారు. భర్త చనిపోవడంతోనే ఆందోళనల చెందక మీ పిల్లల భవిష్యత్తు కోసం మీ కుటుంబ భవిష్యత్ కోసం ఆలోచన చేసి ఆత్మహత్యలను చేసుకోకుండా ధైర్యంగా సమాజంలో నిలబడి వితంతువు అంటే ఒక హబల కాదు ఒక ఆది పర శక్తి అని సమాజానికి చాటి చెప్పే అవసరం ఉందని తెలియజేశారు అనంతరం లక్ష్మీ నరసింహ హాస్పటల్ నుండి డాక్టర్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 80 మంది మహిళా లకు పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ కార్యక్రమంలో బాలవికాస మండల కో..ఆర్డినేటర్స్ బరిగేల రమ, అలువాల శోభ, పుల్ల పద్మ, గుర్రం మహేశ్వరి, జనగాని రూప, బాలవికాస షా మెంబర్లు తిమ్మాపురం పద్మ, సీతంపేట ఉమా, ముచ్చర్ల అరుణ, వై దీపిక, బాలవికాస మహిళా గ్రూప్ సభ్యులు లీడర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైద్య కళాశాలలో అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** నర్సంపేట వైద్య కళాశాలలో వసతులు సిబ్బంది నియామకం ఇతర అవసరాలపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులను ఆదేశించారు సోమవారం నర్సంపేట మెడికల్ కాలేజీలో కళాశాల పర్యవేక్షకులు, ఫ్యాకల్టీలతో కలెక్టర్ సమావేశమై కళాశాల సమర్ధవంతంగా నిర్వహించుటకు కావలసిన సిబ్బంది నియామకం ఇతర అవసరాల గురించి చర్చించి వెంటనే ప్రభుత్వానికి మంజూరు నిమిత్తం ప్రతిపాదనలు పంపుటకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా ఏర్పాటు చేసిన 34 వైద్య కళాశాలలో అవసరాలు, వసతులను కల్పించుటకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులు రాష్ట్ర స్థాయిలో కమిటీని వేసి ఆయా జిల్లాల మెడికల్ కాలేజీలకు కలెక్టర్లను ఇంచార్జి గా నియమించడం జరిగిందన్నారు. మెడికల్ కళాశాల వైద్యశాల నిర్వహణకు అత్యవసరంగా ఆపరేషన్ థియేటర్కు కావలసిన పరికరాలు ఏర్పాటు చేస్తామని, శస్త్ర చికిత్సలు ప్రారంభించాలన్నారు. మెడికల్ హాస్పిటల్, మెడికల్ కాలేజ్ నిర్వాహనకు అవసరమగు వసతులు, పరికరాలు, సిబ్బంది తదితర అంశాలపై ప్రభుత్వం నిర్దేశించిన ఫార్మాట్లో పూరించి వెంటనే ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని, తద్వారా అధికారులు మెడికల్ కాలేజీలో క్షేత్ర స్థాయిలో పరిశీలించి అవసరాలను కల్పిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, కళాశాల సూపరిం టెండెంట్ డాక్టర్ మోహన్ దాస్, ఫ్యాకల్టీ డాక్టర్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులు త్వరగా పరిష్కరించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో వివిధ శాఖల జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై జిల్లా కలెక్టర్ కు దరఖాస్తుల ను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమం లో ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 186 వినతులు అందాయి. ఈ కార్యక్రమం లో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, జడ్పీ సీఈవో విద్యాలత, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వన మహోత్సవానికి మొక్కలను సిద్ధం చేయాలి

## జిల్లాలో మొక్కలు నాటే నిర్దేశిత లక్ష్యం చేరే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలి- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** జిల్లాలో నిర్వహించే వన మహోత్సవం కార్యక్రమంలో విస్తృతంగా మొక్కలు నాటేందుకు సంబంధిత శాఖల అధికారులు మొక్కలను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కన్ఫరెన్స్ హాలులో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, ఇతర జిల్లా అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీఓలతో వన మహోత్సవం మొక్కలను సిద్ధం చేయడంపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో మొక్కల పెంపకం, మొక్కలు నాటే కార్యక్రమంపై చేస్తున్న ఏర్పాట్లను గురించి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను జిల్లా కలెక్టర్ కు వివరించారు. అదేవిధంగా కుడా, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్, ఉద్యాన శాఖల ఆధ్వర్యంలో నిర్వహించే వన మహోత్సవ నిర్దేశిత మొక్కల లక్ష్యాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఈ సంవత్సరం 23 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా నిర్ణయించినట్లు తెలిపారు. నిర్దేశిత లక్ష్యం మేరకు మొక్కలు నాటేందుకు గుంతలను తీసి సిద్ధంగా ఉంచాలన్నారు. అదే విధంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చేయాల్సిన ఏర్పాట్లను సంబంధిత శాఖల అధికారులు సిద్ధం చేయాలన్నారు. అదే విధంగా స్వచ్ఛ భారత్ మిషన్ పథకంలో భాగంగా సామూహిక మరుగు దొడ్లు, సామూహిక వ్యక్తిగత ఇంకుడు గుంతలు, ఇందిరమ్మ ఇండ్లకు, ఇతర గృహాలకు అర్హులైన లబ్ధి దారులు మరుగుదొడ్లు నిర్మించుకునే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్లు త్వరగా పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో లకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కాజీపేట డిప్యూటీ కమిషనర్ రవీందర్, ఇతర అధికారులతో పాటు ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన సదస్సు

## మార్కాజీ కళాశాలలో మాదక ద్రవ్యాల వినియోగం పై అవగాహన సదస్సు




**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగం మరియు అవగాహన, అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు, హనుమకొండ మర్కాజీ ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పిల్లలు, దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ, ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జయంతి మాట్లాడుతూ "పిల్లలు శారీరకంగా మరియు మానసికంగా దృఢంగా ఉండాలని అలాగే పిల్లలు చెడు వ్యసనాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలి" అని పేర్కొన్నారు. టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మాట్లాడుతూ, "డ్రగ్స్ పట్ల యువతలో సరైన అవగాహన పెరగాలి. అపరిచితుల వ్యక్తులు ఇచ్చే వస్తువులు తిను బండారాలు తీసుకోరాదని అప్రమత్తంగా ఉండాలీ " అని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇంచార్జ్ మాట్లాడుతూ, "డ్రగ్స్ జీవితాన్ని నాశనం చేస్తాయి. విద్యార్థులు జీవితంలో ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకొని నిష్టతో ముందుకు సాగాలి" అని తెలిపారు. ఈ కార్య క్రమంలో టీజీ ఎన్బీ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ మరియు సిబ్బంది, ఎక్సైజ్ శాఖ ఎస్ఐ తిరుపతి మరియు సిబ్బంది కళాశాల సెక్రటరీ సుదర్శన్ రెడ్డి, సిబ్బంది, ఎఫ్ ఆర్ ఓ రవి కృష్ణ, సైకియాట్రిస్ట్ ప్రహసిత్, విమెన్ హబ్ కోఆర్డినేటర్ కల్యాణి, చైల్డ్లైన్ కో..ఆర్డినేటర్ భాస్కర్, నషా ముఖ్త్ భారత్ అభియాన్ కో..ఆర్డినేటర్ తేజస్విని, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది రాజేష్, రజిత, మానస, స్వర్ణలత, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా డ్రగ్స్ పై అవగాహన మరియు డ్రగ్స్ పై వ్యతిరేకంగా పిల్లల్లో చైతన్యం పెంచే ప్రయత్నం జరిగింది.

# నేటి సాక్షి

తెలుగు దిన పత్రిక | NETI SAKSHI TELUGU DAILY | వాస్తవాలే వార్తలుగా..

మంగళవారం
24 జూన్ 2025




# మాదక ద్రవ్యాల పై అవగాహన సదస్సు

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హసన్ పర్తి పోలీస్ వారి ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల దుర్వినియోగం అక్రమ రవాణా అవగాహన వారోత్సవాల సందర్భంగా హసన్ పర్తి గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ మరియు జూనియర్ కళాశాల విద్యార్థులకు ముఖ్య అతిథిగా పింగిలి ప్రశాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, ఖాజీపేట డివిజన్ పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి సరదా కోసం కూడా డ్రగ్స్ జోలికి వెళ్లొద్దు. డ్రగ్స్ మహమ్మారికి అందమైన జీవితాన్ని బలి ఇవ్వొద్దు. డ్రగ్స్ అలవాటు మీతో పాటూ మీ కుటుంబాన్ని కూడా ఇబ్బంది పెడుతుంది. మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండండి. జీవితంలో విజేతలుగా నిలవండి అని తెలిపినారు ఇట్టి కార్య క్రమంలో హసన్ పర్తి ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. చేరాలు మరియు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అధికారులు యస్. రవి, యం. సిద్దయ్య, కళాశాల ప్రిన్సిపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మరియు తదితర అధికారులు పాల్గొన్నారు.



# జిల్లా వ్యాప్తంగా రైతు సంబరాలను ఘనంగా నిర్వహించాలి

## ఎమ్మెల్సీ, డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్

**నేటిసాక్షి నల్లగొండ:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని తప్పకుండా అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ నల్లగొండ డిసిసి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డితో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, టిపిసిసి ఆదేశాల మేరకు మంగళవారం జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో రైతు సంబరాలు పండుగ వాతావరణంలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేయడంతో, కాంగ్రెస్ పార్టీలో జోష్ పెరిగిందని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసాతో రైతుల జీవితాలలో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపుతుందని అన్నారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద జిల్లాలో రూ.630కోట్లు రైతుల ఎకౌంట్లో జమ అయిందని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు పోతుందని అన్నారు.రైతు సంక్షేవ-ఎమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి బి ఆర్ఎస్, బిజెపి పార్టీలు జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వం వ్యవసాయ భూములకు మాత్రమే న్యాయం చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ మీద అబండాలు వేయడం సరైనది కాదని సూచించారు. కాంగ్రెస్ పాలనలో రైతులు. ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. బి ఆర్ ఎస్ 15 ఏళ్ల పాలనలో కనీసం రేషన్ కార్డులు ఇవ్వలేదని. అదేవిధంగా నిరుపేదలకు ఇల్లు



కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందని, త్వరలో 20 లక్షల ఇళ్లను ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రాజకీయపరంగా కాంగ్రెస్ అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం చేసిందని. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా మండలంలోని నాయకులు, కార్యకర్తలు రైతు సంబరాలు ఘనంగా నిర్వహించాలని తెలిపారు. సందర్భంగా పాలాభిషేకాలు నిర్వహించాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు ముదిరెడ్డి నర్సిరెడ్డి, ఆర్టిఏ రీజనల్ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి, యువజన కాంగ్రెస్ నల్గొండ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బల్లకింద చేయిచాచనిదే ఏం ఒక్క పోలీసులకూ రోజు గడవదు.!

## పోలీసులపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ వివాదాస్పద వాఖ్యలు

**నేటి సాక్షి - జగిత్యాల ( రాధారపు నర్సయ్య ) :** "బల్ల కింద చేయి చాచనిదే ఏ ఒక్క పోలీసుకూ రోజు గడవదు" అని మాజీమంత్రి కొప్పుల ఈశ్వర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. జగిత్యాల జిల్లా, తెలంగాణ తెలంగాణలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేసిన తాజా వ్యాఖ్యలు తీవ్ర వివాదానికి దారితీశాయి. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని రాజారాంపల్లిలో బీఆర్ఎస్ (భారత రాష్ట్ర సమితి) కార్యకర్తలతో నిర్వహించిన విస్తృత స్థాయి సమావేశంలో ఆయన తెలంగాణ పోలీసులపై ఆరోపణలు చేస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.

**ఫోజులు కొట్టే.. పోలీసులు**

ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ "ఫోజులు కొట్టే కొంతమంది పోలీసులు బల్లకింద చేయి చాచకుండా కథ నడవదు" అని అన్నారు.అంటే ప్రజల నుంచి లంచం తీసుకోకుండానే వారు విధుల్లో కొనసాగలేరన్న ఉద్దేశంతో వ్యాఖ్య చేశారు."సమాజంలో జరుగుతున్న పోలీసుల అవినీతి పై నాయకులు గమనిస్తే, ఒక్క పోలీస్ కూడా విధుల్లో ఉండలేడు."అని అభిప్రాయ పడ్డారు.అలాగే, ప్రజల సమస్యలపై ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించే నాయకులపై అక్రమ కేసులు పెడుతున్నారని ఆరోపించారు."బల్ల కింద చేయి చాచనిదే ఏ ఒక్క పోలీసుకూ రోజు గడవదు" అని తీవ్ర స్థాయిలో వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్యలు అధికార వ్యవస్థపై తీవ్ర విమర్శగా పరిగణించబడుతున్నాయి. మాజీ మంత్రిగా ఉన్న వ్యక్తి ఇలా ప్రభుత్వ యంత్రాంగంపై విమర్శలు చేయడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీనికి పోలీసులు, అధికార పార్టీ నేతలు ఎలా స్పందిస్తారో



చూడాల్సి ఉంది.

# అంబ భవాని ఎత్తిపోతల పథకం పనులు త్వరగా పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**నేటిసాక్షి, నల్లగొండ :** జిల్లాలోని నాగార్జున సాగర్ పరిధిలో ఉన్న అంబ భవాని ఎత్తిపోతల పథకం పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆమె వైజాగ్ కాలనీ వద్ద ఉన్న అంబ భవాని లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పంప్ హౌస్ వద్ద నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఏవైనా అడ్డంకులు, ఇబ్బందులు ఉంటే తెలియజేయాలని ఇంజనీరింగ్ అధికారులతో కోరారు. ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా అవసరమైన భద్రతా చర్యలు తీసుకోవాలని, భూసేకరణ సమస్యలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నీటి ఆధారంగా 11 గ్రామాలలోని సుమారు 13 వేల 48 ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించేందుకు గాను రూ. 184 కోట్ల వ్యయంతో చేపట్టిన అంబ భవాని ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా, ఇప్పటి వరకు అప్రోచ్ కెనాల్ పూర్తికాగా, పంపు హౌస్ దాదాపు మూడోవంతు పూర్తయింది, ప్రెసర్ మెయిన్ పైపులైను ప్రస్తుతం పనులు నడుస్తుండగా, అన్ని పనులు పురోగతిలే ఉన్నాయి. ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆగస్టు నాటికి సాగునీటిని అందించాలని లక్ష్యంగా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేస్తున్నారు. ఈ లిఫ్ట్ పనులను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడమే కాకుండా ఇంజనీరింగ్ అధికారులు, ప్రాజెక్టు



ఏజెన్సీ తో మాట్లాడుతూ ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రాజెక్టు పనుల్లో భాగంగా ఇటీవలే జిల్లా కలెక్టర్ భూసేకరణపై రూ.32 లక్షలు విడుదల చేయగా, శాసనసభ్యుల ఆధ్వర్యంలో రైతులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, ప్రాజెక్టు సూపరింటిండెంట్ ఇంజనీర్ బద్రు నాయక్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎలమందయ్య, డిప్యూటీ ఇంజనీర్ ప్రభాకర్, ఏఈ శివరాజ్, ప్రాజెక్టు మేనేజర్ దినేష్, రమేష్, నేరేడు గోమ్మ తహశీల్దార్, తదితరులు ఉన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి

**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** బస్తి దావఖాన పనిచేస్తున్న ఉద్యోగులు అనగా మూడు కేటగిరీలు ఒకరు మెడికల్ ఆఫీసర్స్ , ఒకరు నర్సింగ్ ఆఫీసర్ , ఒకరు సపోర్టింగ్ స్టాప్ ఇలా తెలంగాణ రాష్ట్ర లో పని చేస్తున్నారని ప్రస్తుతం మార్చి, ఏప్రిల్, మే జూన్ 4 నెలల వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వం నేరుగా వేతనాలు ఇప్పించాలని జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్టు అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ (ఏఐటియుసి అనుబంధం) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా అన్నారు. బస్తీ దావఖాన లలో కాంట్రాక్టు విధానం లో నియామకమైన తెలంగాణ రాష్ట్రంలో బస్తీ దావఖన సపోర్టింగ్ స్టాఫ్ ను ఈ మధ్య కాలంలో ఏజెన్సీ లకు అప్పగించడం జరిగింది. బస్తి దావఖన సపోర్టింగ్ స్టాఫ్ అందరిని కాంట్రాక్టు విధానం తీసుకురావాలని (లేదా) ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి కార్పొరేషన్ ద్వారా ప్రతినెల 1వ తేదీన బస్తి దావఖాన అన్ని క్యాడర్స్ ఉద్యోగులకు వేతనాలు చెల్లించాలని లేని పక్షంలో రానున్న రోజుల్లో ఉద్యోగులు అందరితో కలిసి ధర్నాకు పిలుపునిస్తామని తెలియజేశారు.



# పాడి కౌశిక్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్

## కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రశాంత్



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు)** :హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఓ బ్లాక్ మెయిలర్ అని, అలాంటి వ్యక్తికి ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు మద్దతు తెలపడం సిగ్గు చేటని హాసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రశాంత్ అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన నిరాధారమైన ఆరోపణల్లో వాస్తవం లేదని కొట్టిపారేశారు. ఓ క్వారీ యజమానిని బెదిరించిన కేసులో చట్ట ప్రకారమే కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారని, ఈ కేసులో రాజకీయ ప్రమేయం లేదన్నారు. తెలంగాణ ప్రజలు ఎవరు ఏం చేశారు, ఏం చేస్తున్నారో అన్ని గమనిస్తున్నారన్నారని, ఏదైనా ఆరోపణలు చేసే ముందు ఉమ్మడి వరంగల్ జిల్లా బిఆర్ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని, బిఆర్ఎస్ పార్టీలో ఉన్న నిజమైన ఉద్యమ కారులు కూడా ఒక బ్లాక్మెయిలర్ కు వత్తాసు పలకడం సిగ్గుచేటని అన్నారు. కమలాపూర్ మండలం లోనీ ఒక గ్రానైట్ వ్యాపారీనీ కౌశిక్ రెడ్డి బెదిరించి 50 లక్షలు రూపాయలు ఇస్తావా, లేక చస్తావా అని బెదిరిస్తే ఆ గ్రానైట్ వ్యాపారి భార్య సుభేదారి పోలీస్ స్టేషన్ లో కేసు పెడితే సుభేదారి పోలీసులు కేసు నమోదు చచేసి కౌశిక్ రెడ్డి ని అరెస్ట్ చేశారని, ఈ విషయానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కి ఎలాంటి సంబంధం ఉందని ప్రశ్నించారు. బెదిరింపులకు పాల్పడిన కేసులో బెయిల్ పొంది, ఏదో ఉద్యమం చేసో, ఇంకేదో పని చేసి బెయిల్ పొందిన వ్యక్తిల కౌశిక్ రెడ్డి మీడియా ముందు మాట్లాడడం చూస్తే ప్రజలు నవ్వుకుంటున్నారని, ఎలాంటి తప్పు చేయకపోతే కౌశిక్ రెడ్డి ముందస్తు బెయిల్ కు ఎందుకు వెళ్లాడని, ఒక ఎమ్మెల్యే స్థాయిలో ఉన్న వ్యక్తి ఇలాంటి బెదిరింపు చర్యలకు పాల్పడడం సిగ్గుచేటు అని అన్నారు. నిరంతరం అభివృద్ధి ధ్యేయంగా, ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పై ఇంకోసారి పాడి కౌశిక్ రెడ్డి ఇలాగే స్థాయికి మించిన మాటలు మాట్లాడితే, నీ నియోజక వర్గ గ్రామాల్లో తిరగనియ్యమని మండల యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెట్టి ప్రశాంత్ హెచ్చరించారు.

# టిపిసిసి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ఘన స్వాగతం



**నేటి సాక్షి ఉమ్మడి వరంగల్ (సందెల రాజు) :** హన్మకొండ జిల్లా కాజిపేట్ మండలం లోని మడికొండ లో ఐటి శాఖ మంత్రి దుద్దిల శ్రీధర్ బాబు సోదరుడు టి పి సి సి ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు కి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు. ఆయిల్ ఫిట్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమితులై, మొదటి సారిగా మంథని నియోజకవర్గం (కాటారం సబ్ డివిజన్) కి వెళుతున్న దుద్దిళ్ళ శ్రీను బాబు కి మడికొండ చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన కాజిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీను బాబుకి శాల్వ బొకేతో ఘన స్వాగతం పలికిన 47 వ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ సందెల విజయ్ కుమార్, మాజీ కార్పొరేటర్ చించు చంద్రయ్య, తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రప్ప కోటేశ్వర్, బోయిన కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్ వసుకుల శంకర్, ఇమ్మడి బాబు, సత్యవరం మధుకర్, సురేందర్, దేవర రమేష్ శివాజీ, మహేందర్ రెడ్డి, రడపాక కిషన్, మాతంగి నరసింహ, దువ్వ శ్రీకాంత్, విజయ్, చింటూ, యాసిన్, చిన్న, జావిద్, అర్జున్, చంటి, వినయ్, స్వామి, కిషన్, మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు జంగా అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బి ఎస్ పి పేట జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జిగా దాసరి అశోక్

**నేటి సాక్షి,నారాయణపేట, జూన్ 23 :** నారాయణపేట జిల్లా బీఎస్పీ సోషల్ మీడియా ఇన్చార్జిగా మరికల్ మండలం ఇబ్రహీంపట్నం గ్రామానికి చెందిన దాసరి అశోక్ కుమార్ ను నియమించడం జరిగిందని నారాయణపేట జిల్లా బీఎస్పీ పార్టీ అధ్యక్షులు, నారాయణపేట నియోజకవర్గం ఇన్చార్జి, బొద్దుగాలి శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

